ప్రకటనల కోసం
సంప్రదించండి
9848328698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
గురువారం 08. 02. 2024 | సంపుటి : 10 సంచిక : 209 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల ఛానల్
JANAMSAKSHI TV

# నేరెళ్ల బాధితులకు ఇకనైనా న్యాయం జరగాలి

## ఇసుక అక్రమ రవాణాలను ప్రశ్నించినందుకు జీవచ్ఛవాలుగా మార్చారు



నేరెళ్ల ఘటనలో పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేసి అన్యాయంగా థర్డ్‌డిగ్రీ ప్రయోగించడంతో అనారోగ్యం పాలైన బాధితుడు పెంట బానయ్య

గాయపడ్డ బాధితులంతా బహుజనులే..

అక్రమ కేసులన్నీ భేషరతుగా ఎత్తివేయాలి

ఏడున్నరేళ్లుగా బక్కజీవుల బాధలు వర్ణణాతీతం



పోలీసుల దెబ్బలకు వెన్నుపూస దెబ్బతినడంతో బాధితుడు ఆపరేషన్ చేయించుకున్నట్లు వివరిస్తున్న కుటుంబసభ్యులు

ఏడున్నరేళ్లుగా వారికి న్యాయం ఎండమావిగానే మారింది. జీవచ్ఛవంగా మారిన శరీరంపై ఇప్పటికీ గాయాలు వేధిస్తూనే ఉన్నాయి. పనిచేసేందుకు కూడా పనిరాకుండా మార్చిన మమ్మల్ని ఆదుకోండంటూ బాధితులు నేటికీ వేడుకుంటూనే ఉన్నారు. పోలీసుల దాష్టీకంతో లారీ కింద నలిగిన ఆ 'బలహీనులు'.. బతుకంతా భారంగానే నెట్టుకొస్తున్నారు. ఇసుక మాఫియా అక్రమాలను ప్రశ్నించడమే వారు చేసిన పాపమన్నట్టు.. ఒక్క ప్రాణం తప్ప మిగిల్చారు తప్ప కనీసం కుటుంబాన్ని పోషించుకోలేని దుస్థితికి తీసుకొచ్చారు. ఈ దుర్మార్గంపై ఇంకా న్యాయం పోరాటం చేస్తున్న బాధిత బహుజనులు.. రేవంత్ రెడ్డి సర్కారులోనైనా తమకో దారి దొరుకుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారు.

**రాజన్న సిరిసిల్ల/హైదరాబాద్ (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో నేరెళ్ల బాధితులకు దొరకని న్యాయంగానే మిగిలిపోయింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో నుండి సహజ సంపద అయిన ఇసుక యదేచ్ఛగా తరలిపోతున్న కాలమది. చివరకు ఇసుక లారీలు కూడా మనుషులను తొక్కేసిపోతున్న పరిస్థితి. అప్పటికే నలభై మందికిపైగా వాహనదారులు, పాదచారులను లారీలు ఢీకొట్టగా.. అందులో నలుగురు మరణించారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన నేరెళ్ల గ్రామస్తులు సామూహికంగా ఇసుక లారీలను అడ్డగించి నిప్పు పెట్టారు. లారీల కింద నలిగిపోతున్న దరిమిలా ఆవేశంలో చేసిన ఆ ఘటనే వారిని ఇప్పటికీ వేధిస్తోంది. న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిప్పుతోంది. అయితే, పనిచేస్తే గానీ రోజు గడవని ఆ బహుజనులు న్యాయం కోసం వ్యయప్రయాసలకు లోనవుతుండటం బాధిస్తోంది. 2017 జులై 2 నుంచి జులై 7 వరకు (ఈ ఐదురోజుల వ్యవధిలో) జరిగిన ఘటనలు గుర్తుచేస్తేనే వారు ఉలిక్కిపడుతున్నారు.

మిగతా 2లో..

### సావాల్నా బతుకల్నా..

పెయ్యనిండా దెబ్బలున్నాయి. పానం పురాగా కరాబ్ అయింది. 15 రోజుల కిందనే వెన్నుపూసకు ఆపరేషన్ అయింది. కాళ్లకు ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెబుతుండ్రు. చేతిలో పైసలు లేవు. ఒక్క ఆపరేషన్ అప్పులు చేసి చేపించుకున్న. రెండు ఆపరేషన్లకు పైసలు ఎక్కడి నుంచి తేవాలే. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మాకు న్యాయం చేయాలే.

– పెంట బానయ్య, నేరెళ్ల బాధితుడు

### సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చెయ్యాలె..

గత ప్రభుత్వం మా బతుకులతో ఆడుకున్నది. ఎందుకు పనికి రాకుండా చేసింది. ఇంతవరకు పోలీసు అధికారులపై చర్యలు తీసుకున్న పరిస్థితి లేదు. గతంలో కాంగ్రెస్ పార్టీ మాకు అండగా నిలబడ్డది. మమ్మల్ని హింసించిన పోలీస్ అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలే. దయనీయ స్థితిలో ఉన్నాం. మా కుటుంబాలను ఆదుకోవాలె.

– కోల హరీశ్, నేరెళ్ల బాధితుడు

### ఆనాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే కారణం

దళితులపై దాడులకు పాల్పడిన నేరెళ్ల ఘటనకు పూర్తిగా ఆనాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వమే కారణం. ప్రభుత్వ ప్రోత్బలంతోనే పోలీసు అధికారులు బాధితులను తీవ్ర చిత్రహింసలకు గురిచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆనాటి అధికారులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలి.

– మార్వాడి సుదర్శన్, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు

# నీటి వాటాలో ఆంధ్రా దోపిడీ చేస్తుంటే కేసీఆర్.. నోరెందుకు మూసుకున్నావ్..?

కేసీఆర్, జగన్ మధ్య ఒప్పందాలతో తెలంగాణకు తీరని అన్యాయం

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫైర్



**హైదరాబాద్(జనంసాక్షి):** కృష్ణానదిపై అక్రమ ప్రాజెక్టులు కట్టి.. తెలంగాణకు రావాల్సిన నీటిని ఏపీకి తరలిస్తుంటే కేసీఆర్ మౌనంగా ఉన్నారని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ మధ్య ఉన్న ఒప్పందాలతో రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడలో 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన ఆయన.. భారాసపై విమర్శలు గుప్పించారు.

# రామగుండం ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు సస్పెన్షన్

ఈఎన్‌సీ జనరల్ మురళీధర్‌రావు రాజీనామాకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

నీటిపారుదల శాఖలో భారీ ప్రక్షాళన • మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇంజినీర్లపై చర్యలు



**హైదరాబాద్(జనంసాక్షి):** నీటిపారుదల శాఖలో ప్రభుత్వం భారీ ప్రక్షాళన చేపట్టింది. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇంజినీర్లపై చర్యలు చేపట్టింది. రామగుండం ఈఎన్‌సీ వెంకటేశ్వర్లును తొలగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగా..ఈఎన్‌సీ జనరల్ మురళీధర్‌రావు రాజీనామా చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

మిగతా 10లో..

# పేలుళ్లతో దద్దరిల్లిన పాకిస్థాన్

26 మంది మృతి

ఎన్నికలకు ఒకరోజు ఘటనలు

వార్త 2లో

# 15 రోజుల్లో 15 వేల పోలీసు ఉద్యోగాల భర్తీ

## త్వరలో గ్రూప్ -1 నోటిఫికేషన్.. అదనంగా 60 ఖాళీలు

- సింగరేణిలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- సంస్థలో ఉద్యోగనిమాయక పత్రాలు అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** రానున్న 15రోజుల్లో 15 వేల పోలీసుల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేప్పారు. 60 కొత్త ఖాళీలతో గ్రూప్ -1 నోటిఫికేషన్ కూడా జారీ చేస్తామన్నారు. రాష్టంలోని 30 లక్షల నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల కోసం అన్నిరకాల ప్రయత్నాలు చేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సింగరేణి సంస్థను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. సింగరేణిలో 441 మందికి హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కారుణ్య నియామక పత్రాలను

మిగతా 2లో..




సింగరేణిలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు

# డ్రోన్ పైలట్లకు అత్యాధునిక శిక్షణ



రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో తెలంగాణ ఎంవోయూ

సీఎం రేవంత్, ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ సమక్షంలో ఒప్పందం

**హైదరాబాద్(జనంసాక్షి):** ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

మిగతా 2లో..

# విదేశాల్లో ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ :సీఎం రేవంత్‌రెడ్డి

వార్త 2లో



# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్

కాళేశ్వరం తదితర ప్రాజెక్టులపై చర్చించనున్న ప్రభుత్వం

కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై ఎదురుదాడికి బీఆర్‌ఎస్ సిద్ధం

**హైదారబాద్(జనంసాక్షి):** గురువారం నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై శాసన సభ మీటింగ్ హాల్లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

మిగతా 2లో..

# దేశాన్ని ఉత్తర,దక్షిణ దేశాలుగా చీల్చేందుకు కాంగ్రెస్ కుట్ర

- మా రాష్ట్రం..మా టాక్స్..మా వనరులు అంటే ఎలా!
- దేశంలో అస్థిరతను సృష్టించిందే కాంగ్రెస్ పార్టీ
- వారికి కనీసం 40 సీట్లైనా రావాలని కోరుకుంటున్నా
- దేశాభివృద్ధితోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం
- భారతరత్నను తమవాళ్లకే ఇచ్చుకున్న ఘనత వారిది
- గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత మాది
- రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దుయ్యబట్టారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ప్రధాని బుధవారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీపై

మిగతా 2లో..

# ఉమ్మడి పౌరస్మృతికి ఉత్తరాఖండ్ ఆమోదం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** యూనిఫాం సివిల్ కోడ్ బిల్.. ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదంబిల్లును ఆమోదించింది. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మంగళవారం సభలో బిల్ ప్రవేశపెట్టారు. వివాహం, సంబంధాలు, వారసత్వాన్ని నియంత్రించే మత పరమైన వ్యక్తిగత చట్టాలను భర్తీ చేయడమే

మిగతా 2లో..

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఢోకా లేదు

మరింత ముందుకు తీసుకుని వెళతాం • వచ్చే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు

ఆర్టీసీని బలోపేతం చేసేందుకు కృషి • 800మందికి కారుణ్య నియామకాలు

మహాలక్ష్మితో ఆక్యుపెన్సీ పెరిగింది • మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఇబ్బంది లేకుండా ముందుకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అభివృద్ధిలో హైదరాబాద్‌ను మరింత సమున్నతంగా నిలుపుతామని అన్నారు. మూసీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు ఉంటాయని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ రివ్యూ మీటింగ్ అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... జీహెచ్‌ఎంసీలో అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షా సమావేశం

మిగతా 2లో..

# ముగిసిన శివబాలకృష్ణ ఏసీబీ కస్టడీ



హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ ఆస్తులు రూ.250కోట్ల పైనే!

**హైదరాబాద్(జనంసాక్షి):** హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ ఏసీబీ కస్టడీ ముగిసింది. 8 రోజుల పాటు ఆయన్ను ప్రశ్నించిన అధికారులు కీలక వివరాలు రాబట్టినట్టు తెలుస్తోంది.రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా)లోనూ

మిగతా 10లో..



# ఓటమిపై దిగులు చెందొద్దు

మనది ఎప్పుడూ ప్రజాపక్షమే

రెండునెలలైనా హామీలు పట్టని కాంగ్రెస్

హరీశ్ రావు విమర్శలు

**హైదరాబాద్(జనంసాక్షి):** బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు జనగామ అంటే అమితమైన ప్రేమ అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి ప్రస్తావన తెస్తుంటారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామలో గులాబీజెండా ఎగురవేసిన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ కార్యకర్తలతో బుధవారం జరిగిన సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
08.02.2024



భారత్ లో నెదర్లాండ్స్ కింగ్ డమ్ రాయబారి మెరిసా గెరార్డ్స్ బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలపై ఈ సందర్భంగా మాట్లాడుకున్నారు. తెలంగాణలో వ్యవసాయ రంగం అభివృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని, అగ్రికల్చర్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు, మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో భాగస్వామ్యం అంశాలు ఈ భేటీలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు

# నేరెళ్ల బాధితులకు ఇకనైనా న్యాయం జరగాలి

### 8 మందికి నరకం..!

లారీలను దహనం చేశారనే కేసులో 8 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు ఇంకో ఐదుగురిపైనా కేసులు పెట్టారు. అరెస్ట్ చేసినవారిని దాదాపు నాలుగైదు రోజులు చిత్రహింసలు పెట్టారు. వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగం చేయడంతో క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని చూసి జైలర్ కూడా రిమాండ్‌కు నిరాకరించారు. తదనంతరం బాధితులకు ప్రత్యేక చికిత్స కోసం కోర్టు కూడా బెయిల్ మంజూరు చేసింది. మొత్తం ఈ ఘటన తీరుపై స్పందించిన పౌర సమాజం నివ్వెరబోయింది. బాధితులకు అండగా ప్రజాసంఘాలు, పౌర హక్కుల నేతలు ఆందోళనలకు దిగారు. అయితే, ఐదు రోజుల తర్వాత వారిని అరెస్ట్ చేయడంపైనా తీవ్ర అనుమానాలు వ్యక్తమయ్యాయి. పోలీసుల చేతిలో చిత్రవధలకు గురైనవారు తమ పరిస్థితిపై ఫిర్యాదు చేసినా స్వీకరించలేదంటే ఎంత వివక్ష చూపారో తెలుస్తోంది. ఏడున్నరేళ్లుగా న్యాయం కోసం ఎందరిని వేడుకున్నా ఫలితం లేకుండా పోయింది. గత సర్కారు హామీనిచ్చినా ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నట్టు మారింది. ఇప్పటికీ అనారోగ్య పరిస్థితులతో కుటుంబాన్ని పోషించలేక దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తాము చేసిన ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ కూడా చేయలేదని, పోలీసులు పెట్టిన కేసులు మాత్రం నడుస్తున్నాయని నేరెళ్ల బాధితుడు కోల హరీష్ తెలిపారు. ఇటీవల ఆరోగ్యం దెబ్బ తినడంతో వెన్నుపూసకు ఆపరేషన్ చేయాల్సి వచ్చిందని, మరో రెండు ఆపరేషన్లు చేయాల్సి ఉందని బాధితుడు పెంట బాలయ్య రోదిస్తూ తెలిపారు.

### నేరెళ్ల ఘటనపై ఆనాడు భరోసానిచ్చిన కాంగ్రెస్

2017లో జరిగిన నేరెళ్ల ఘటనపై ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆనాటి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమారితో పాటు పలువురు నాయకులు నేరెళ్ల గ్రామాన్ని సందర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేసింది. అప్పటి టీడీపీ నేత, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, నాటి పీసీసీ ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్, ఇతర కాంగ్రెస్ నేతలు నేరేళ్లకు వెళ్లి బాధితులకు, వారి కుటుంబసభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కూడా మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో నాయకులు, ప్రజాసంఘాల డిమాండ్ల మేరకు బాధితులను కొట్టిన ఎస్సై రవీందర్‌ను సస్పెండ్ చేయడం, ఎస్పీ విశ్వజిత్ కంపాటీని బదిలీ చేయడంతో సరిపెట్టారు. ఆ ఇద్దరితో పాటు ఇతర కానిస్టేబుళ్లపైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి, శిక్షపడితేనే మాకు సరైన న్యాయం జరిగినట్టవుతుందని బాధితులు కోరుతున్నారు.

## విదేశాల్లో ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్

### సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): అమెరికా సహా ఇతర దేశాల్లో నివసిస్తోన్న తెలంగాణ విద్యార్థులు, యువత కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చికాగోలో హైదరాబాద్ విద్యార్థి సయ్యద్ మజాహిర్‌పై దాడి, ఒహియోలో శ్రేయాస్‌రెడ్డి హత్య కలవర పెడుతున్నాయని సీఎం ట్వీట్ చేశారు. తమ ఆందోళనను అమెరికాకు తెలపాలని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌ను కోరారు. తెలంగాణ ప్రజలు ఈ భూమిపై ఎక్కడ ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం పేర్కొన్నారు. అమెరికా లో ఉన్నత విద్య కోసం వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి (ఎనిటతిజీని రాబిబీటవనిబి) సయ్యద్ మజాహిర్ అలీపై దాడి జరిగిన విషయం తెలిసిందే. మంగళవారం రాత్రి అతడు హోటల్ నుంచి ఇంటికెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు దాడి చేశారు. తల, ముక్కు, కళ్లపై గాయాలయ్యాయి. తనపై జరిగిన దాడిని వీడియో ద్వారా వెల్లడించాడు. తనకు సాయం చేయాలని భారత ప్రభుత్వాన్ని, అగ్రరాజ్యంలోని మన దౌత్య సిబ్బందిని అభ్యర్థించారు. దీంతో అతడి పరిస్థితిపై హైదరాబాద్‌లో ఉంటున్న కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తన భర్తకు సాయం చేయాలంటూ అలీ భార్య ఫాతిమా రిజ్వి జైశంకర్‌కు లేఖ రాశారు.

### నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

మాట్లాడుతూ.. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు త్వరితగతిన అందించాలని సూచించారు. సమావేశాల సమయంలో సంబంధిత అధికారులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మండలి షిఫ్టింగ్ త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకునేలా శాసనసభ వ్యవహారాల మంత్రి తోడ్పాటు అందించాలని గుత్తా కోరారు. భద్రత, రక్షణ వ్యవహారాల విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశాల సమయంలో ధర్నాలు, ర్యాలీల అనుమతి విషయంలో ఆచితూచి చర్యలు చేపట్టాలని సూచించారు.ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమావేశాలు నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పట్లు ఆయా విభాగాల అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని అధికారులను శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యుల ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు. డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ.. సమావేశాలు జరుగుతున్న సమయంలో మంత్రులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అసెంబ్లీ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

## ఓటమిపై దిగులు చెందొద్దు

సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనకు ఉద్యమాలు, అరెస్టులు కొత్త కాదని స్పష్టం చేశారు. చంద్రబాబు, వైఎస్ హయాంలో నిర్బంధాలను చూసిన గడ్డ ఇది అని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా.. మనది ఎప్పుడూ ప్రజాపక్షమే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేటికి 60 రోజులు పూర్తయ్యిందని హరీశ్‌రావు తెలిపారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారని తెలిపారు. రూ.4వేల పింఛన్ ఇస్తామని ఊదరగొట్టారని.. కానీ ఉన్న రెండు వేల పెన్షన్‌ను కూడా కట్ చేశారని విమర్శించారు. కేసీఆర్ పాలన ఉన్నప్పుడు ఎప్పుడైనా రైతుబంధు ఆగిందా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కాకముందే రూ.15వేలు ఇస్తామన్నారని తెలిపారు. కానీ ఉన్న రూ.10 వేలు పోయింది.. వేస్తామన్న రూ.15వేలకు కూడా దిక్కులేదని అన్నారు.నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అబద్దాలు చెబుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో భట్టిని నిలదీస్తే సమాధానం లేదని అన్నారు. గ్రామాల్లో ఎడాపెడా కరెంటు కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. రెండు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు మోసాలు చేసిందని మండిపడ్డారు. హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి ఎగవేత, దాతవేట వైఖరిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ వస్తే హామీలకు ఎగనామం పెట్టాలని చూస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. లేదంటే కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.మహాలక్ష్మి పథకం ఏమైందని హరీశ్‌రావు నిలదీశారు. మహాలక్ష్మి ఇవ్వకుండా ఆడబిడ్డలను ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందో.. లేదో.. కరెంట్ కోతలు మొదలయ్యాయి. రాష్ట్రంలో ఎడాపెడా కరెంట్ కోతలు విధిస్తూనే ఉన్నారు. దీంతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మీటింగ్‌లోనూ ఇదే సమస్య ఎదురైంది.

## డ్రోన్ పైలట్లకు అత్యాధునిక శిక్షణ

సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్.ఎన్.రెడ్డి, ఎన్.ఆర్.ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజుతో పాటు ఎన్.ఆర్.ఎస్.సీ డిప్యూటీ డైరెక్టర్ మురళీ కృష్ణతో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా డ్రోన్ పైలెటింగ్, డ్రోన్ డేటా మేనేజ్ మెంట్, డేటా అనాలసిస్ పై ట్రైనింగ్ నిర్వహిస్తారు. ఎన్.ఆర్.ఎస్సీ శాస్త్రవేత్తలకు, అకాడమీలో శిక్షణ పొందుతున్న డ్రోన్ పైలెట్లకు డేటా అనాలసిస్, డేటా ప్రాసెసింగ్, మ్యాపింగ్ పై 15 రోజుల శిక్షణ కోర్సులు నిర్వహిస్తారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిపోయిందని, పొలాల్లో ఎరువులు, పురుగు మందులను చల్లేందుకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారని, కొన్ని చోట్ల స్వయం సహాయక సంఘాలు డ్రోన్లను ఉపాధి మార్గంగా ఎంచుకున్నారని అధికారులు వివరించారు. ఉన్నత స్థాయి నుంచి తహసీల్దార్ల స్థాయి వరకు ప్రభుత్వ అధికారులకు కూడా డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు శిక్షణను ఇవ్వాలని సీఎం సూచించారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ఈ శిక్షణ కోర్సు నిర్వహిస్తోందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు సీఎంను అభినందించారు. శాటిలైట్, రిమోట్ సెన్సింగ్, అంతరిక్ష వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్.ఆర్.ఎస్సీ డ్రోన్ టెక్నాలజీని మరింత సాంకేతికంగా వినియోగించుకునేందుకు ఈ శిక్షణలో భాగస్వామ్యం పంచుకుంటుందని అన్నారు. దేశంలో 12 సార్లు బెస్ట్ ఏవియేషన్ అవార్డును అందుకున్న తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సేవలను ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ లోనే డ్రోన్ పైలెట్లకు శిక్షణనిస్తున్నామని, అక్కడున్న రద్దీ దృష్ట్యా హైదరాబాద్ పరిసరాల్లో ప్రత్యేకంగా డ్రోన్ పైలెట్ల శిక్షణకు స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమీ అధికారులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ముఖ్యమంత్రి డ్రోన్ పోర్టు ఏర్పాటుకు ఎంత స్థలం అవసరం.. ఏమేం నిర్మాణాలు చేపడుతారని ఆరా తీశారు. పైలెట్ల శిక్షణతో పాటు డ్రోన్ల తయారీ కంపెనీలు తమ ట్రయల్స్ నిర్వహించుకునేందుకు డ్రోన్ పోర్టు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. డ్రోన్ పోర్టుకు అవసరమైన 20 ఎకరాల స్థలాన్ని ఫార్మా సిటీ వైపున ఉన్న స్థలాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. ఏవియేషన్ నిబంధనల ప్రకారం అభ్యంతరం లేని జోన్లో ఈ స్థలం కేటాయించాలని సూచించారు. హైదరాబాద్ పరిసరాల్లో డ్రోన్ పోర్ట్ ఏర్పాటు చేసేందుకుయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇదిలావుంటే వరంగల్ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. పాడైన పాత రన్‌-వేలను కొత్తగా నిర్మించటంతో పాటు అక్కడి నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సూచించారు. అడ్డంకులేమైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం, భద్రాచలం పరిసర ప్రాంతంలోనూ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అక్కడున్నఅవకాశాలను పరిశీలించి ఎయిర్ పోర్టు అథారిటీతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు

## ఉమ్మడి పౌరస్మృతికి ఉత్తరాఖండ్ ఆమోదం

ఈ కోడ్ ప్రధాన ఉద్దేశం. భారతదేశంలో యూనిఫాం సివిల్ కోడ్‌పై చట్టం చేసిన మొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించింది. రాజ్యాంగానికి లోబడే బిల్లు ముసాయిదాను రూపొందించామని ధామి తెలిపారు. "స్వాతంత్య్రం తర్వాత, రాజ్యాంగ నిర్మాతలు ఆర్టికల్ 44 కింద రాష్ట్రాలు కూడా తగిన సమయంలో యు.సి.సిని ప్రవేశపెట్టవచ్చని హక్కును ఇచ్చాయి.. దీనిపై ప్రజలకు సందేహాలు ఉన్నాయి. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం మేము ముసాయిదాను రూపొందించాము," అని పుష్కర్ సింగ్ ధామి పేర్కొన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ అమలు అనేది 2022 ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో భారతీయ జనతా పార్టీ ప్రధాన వాగ్దానం. అటు ఈ చట్టాన్ని అమలు చేయడంలో తమ రాష్ట్రం రెండో స్థానంలో ఉంటుందని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ హామీ ఇచ్చారు. యూనిఫాం సివిల్ కోడ్ బిల్లు అంటే ఏమిటి? ఈ బిల్లు వివాహ వ్యవస్థలో, అటువంటి స్వభావం గల సంబంధాలలో భారీ మార్పులు చేయాలని కోరుతోంది. లివ్‌-ఇన్ రిలేషన్‌షిప్స్‌ను రిజిస్టర్ చేసుకోవడం తప్పనిసరి చేయడం ఈ చట్టంలోని ముఖ్యాంశం. బిల్లు ప్రకారం, రిలేషన్‌షిప్‌లోకి ప్రవేశించిన తేదీ నుంచి ఒక నెలలోపు లివ్‌-ఇన్ రిలేషన్‌షిప్‌లను రిజిస్టర్ చేసుకోవాలి. పెద్దలు వారి తల్లిదండ్రుల నుంచి సమ్మతిని పొందవలసి ఉంటుంది. ఈ బిల్లు బాల్య వివాహాలపై పూర్తి నిషేధం విధించడంతో పాటు విడాకుల కోసం ఏకరీతి ప్రక్రియను కూడా ప్రవేశపెట్టింది.

# పేలుళ్లతో దద్దరిల్లిన పాకిస్థాన్

**- 26 మంది మృతి - ఎన్నికలకు ఒకరోజు ఘటనలు**

**ఇస్లామాబాద్(జనంసాక్షి):** ఎన్నికలకు ఒకరోజు ముందు దాయాది దేశం పాకిస్థాన్ జంట పేలుళ్లతో దద్దరిల్లింది. బలూచిస్థాన్‌లో బుధవారం జరిగిన ఈ ఘటనల్లో 26 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఎన్నికల్లో పోటీపడుతోన్న అభ్యర్థుల కార్యాలయాల వద్ద ఈ పేలుళ్లు చోటుచేసుకున్నాయి.పిషిన్ జిల్లాలో స్వతంత్ర అభ్యర్థి కార్యాలయం బయట మొదటి పేలుడు సంభవించగా ఈ ఘటనలో 12 మంది మృతి చెందారు. తర్వాత కొద్దిసేపటికే అఫ్గానిస్థాన్ సరిహద్దులోని ఖిల్లా సైఫుల్లా పట్టణంలో జామియత్ ఉలేమా ఇస్లామ్(ఏజఎ) పార్టీ కార్యాలయం వద్ద రెండో బాంబు పేలింది. గతంలోనూ ఈ పార్టీ లక్ష్యంగా మిలిటెంట్ దాడులు జరిగాయని స్థానిక ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు. అయితే ఈ దాడులకు తామే బాధ్యులమని ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించుకోలేదు.పాకిస్థాన్‌లో గురువారం (ఫిబ్రవరి 8) సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. పలు రాష్ట్రాల అసెంబ్లీలు ఓటింగ్‌కు వెళ్లనున్నాయి. నాలుగేళ్లుగా లండన్‌లో తల దాచుకున్న పాకిస్థాన్ ముస్లింలీగ్ (ఎన్) అధ్యక్షుడు, పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ (ఔజీలిజీళి ూాష్ట్రజీతీతిట) కొన్ని నెలల క్రితం స్వదేశానికి వచ్చారు. ఇంకోవైపు, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ వరుస కేసులు, శిక్షలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రస్తుతం దాయాది దేశం ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మరోవైపు గత కొన్ని నెలలుగా పాక్ బాంబుదాడులతో వణికిపోతోంది. ఈ ఘటనల్లో భద్రతా సిబ్బంది, అమాయక పౌరులు మృతి చెందుతున్నారు. ఈ సమయంలో జరుగుతోన్న ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఇదిలాఉంటే.. పాకిస్థాన్‌లోని అతిపెద్ద ప్రావిన్స్‌గా పిలిచే బలూచిస్థాన్ పలు కొండలతో కూడిన ప్రాంతం. స్వాతంత్య్రం కోసం ఇక్కడ అనేక సంస్థలు కొన్నేళ్లుగా తిరుగుబాటు చర్యలకు పాల్పడుతున్నాయి.

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఢోకా లేదు

నిర్వహించామని తెలిపారు. జీహెచ్‌ఎంసీ అభివృద్ధిపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడికి ఎలాంటి సమస్య లేదన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేశామని చెప్పారు. జీహెచ్‌ఎంసీలో రెవెన్యూ పెంచుకోవడానికి ప్రత్యేక పాలసీతో ముందుకు వెళ్ళబోతున్నామన్నారు.అర్బన్ అభివృద్ధి కోసం కేంద్రం సహకారం తీసుకునే ఆలోచనలో తమ ప్రభుత్వం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో తమకు ఎలాంటి విబేధాలు లేవని... అభివృద్ధిలో కేంద్రాన్ని కలుపుకొని వెళ్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిపై రోజూవారీగా సమీక్షలు ఉంటాయని... సమస్యలపై రిపోర్ట్ తయారీ ఉంటుందని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో అధికారులు అలెర్ట్‌గా ఉండాలని సూచన చేశామన్నారు. అప్పులు - ఆస్తులు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం తరహాలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపు ఉంటుందన్నారు. జీహెచఎంసీ సమస్యలపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని ఆదేశించామన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లపై త్వరలోనే ప్రభుత్వం పాలసీ ప్రకటన చేస్తుందన్నారు. జీహెచ్‌ఎంసీ త్రాగునీటి అంశంలో రాజకీయ అపోహలు మాత్రమే అని... ఎలాంటి సమస్యలు లేవన్నారు. వచ్చే వేసవిలో సిటీలో త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాదన్నారు. అధికారుల సమన్వయం కోసం ప్రత్యేకంగా ఓఎస్‌డీని నియమిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.కోటికి పైగా జనాభాతో ఉన్న గ్రేటర్ హైదరాబాద్‌లో రానున్న ఎండాకాలం మంచినీటి ఎద్దడి తప్పదని పలువార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గత వానాకాలం వర్షాలు సరిగా కురవకపోవడంతో కృష్ణా, గోదావరి బేసిన్ ప్రాజెక్టులు అడుగంటుతున్నాయి. దీంతో నిజంగానే మంచినీటి కష్టాలు తప్పదేమోనని జనం ఆందోళన చెందుతున్నారు. దీనిపై హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ వివరణ ఇచ్చారు. ప్రస్తుతం కృష్ణ, గోదావరి, సింగూరు, మంజీరా ప్రాజెక్టుల నుంచి రోజూ దాదాపు 2000 మిలియన్ లీటర్ల నీరు నగరంలోకి సప్లై అవుతోంది. దీన్ని జలమండలి రిజర్వాయర్ల ద్వారా నగరవాసులకు పంపిణీ చేస్తోంది. గతేడాది సరైన వర్షపాతం నమోదుకాకపోవడం నాగార్జున సాగర్, గోదావరి బేసిన్ ప్రాజెక్టులు నిండలేదు. దీంతో ఆ ప్రాజెక్టులు డెడ్ స్టోరేజికి చేరుకుంటే గోదావరి, కృష్ణా పైప్ లైన్ల నుంచి నగరానికి వచ్చే మంచినీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ప్రచారాన్ని ఖండించారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రస్తుతం గోదావరి, కృష్ణా ప్రాజెక్టుల నీటి నిల్వలు బాగానే ఉన్నాయన్నారు. ఎండాకాలం లో కూడా నగరానికి తాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండే స్థాయిలో నీటి నిల్వలు ఉన్నాయన్నారు.జీహెచ్‌ఎంసీ పై ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంచినీటి సరఫరాతో పాటు డిమాండ్‌పై ఆయన జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి, ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎక్కడెక్కడ నుంచి నగరానికి నీరు వస్తుంది.ప్రాజెక్టుల పనులు ఎక్కడ పెండింగ్‌లో ఉన్నాయని ఆరా తీశారు. ఎట్టిపరిస్థితుల్లో నగరవాసులకు నీటి సమస్య రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఏ నీటి ప్రాజెక్టులో అయినా మొదటి ప్రాధాన్యం తాగునీటికేనని.. తమ ప్రభుత్వం నీటి కష్టాలు రాకుండా చూసుకుంటుందని భరోసా ఇచ్చారు. నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజి ఉన్నా 437 అడుగుల లోతులో నీరు ఉన్నా నగరానికి మంచినీటిని తీసుకొని వచ్చేలా సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని.. సెప్టెంబర్ నాటికి ఆ ప్రాజెక్టు నిర్మాణం పుర్తవుతుందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడి రానుందని కొంత రాజకీయ అపోహలు సృష్టిస్తున్నారని అన్నారు. ఎట్టిపరిస్థితుల్లో నగరంలో నీటి సమస్య రాదని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని నగరవాసులకు భరోసా ఇచ్చారు.

**ఆర్టీసీని బలోపేతం చేసేందుకు కృషి**

టీఎస్ ఆర్టీసీ ప్రజల సంస్థ అని, అందులో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా వివిధ రకాల ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద 800 మందికిపైగా నియామకాలు ఇవ్వడం జరుగుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కొండాపూర్ ఎనిమిదో బెటాలియన్‌లో టీఎస్ ఆర్టీసీ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం, ఆర్టీసీ ఎండీ వీ.సీ. సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇది నిరంతర ప్రక్రియ అని, అందులో భాగంగా ఈరోజు కొంతమంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్టీసీ సంస్థను తిరిగి తెలంగాణ ప్రజలకు నంబర్ 1 రవాణా సంస్థగా ఉంచే ప్రయత్నం జరుగుతోందన్నారు. గతంలో కరోనా, సమ్మె కారణంగా ఆర్టీసీకి పలు సమస్యలు ఏర్పడ్డాయని, వాటన్నిటిని అధిగమించడానికి ప్రభుత్వ సహకారం తీసుకుంటుందని మంత్రి పొన్నం అన్నారు.

# 15రోజుల్లో 15 వేల పోలీసు ఉద్యోగాల భర్తీ

అందజేసారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా 441 మందికి కారుణ్య నియామకాల పత్రాలను వారు అందజేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా, అంబేద్కర్ విగ్రహ సాక్షిగా నియామకాల పత్రాలను అందజేస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికుల పాత్రను ఎవరూ తగ్గించలేరని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు తెలంగాణ సాదనలో వైఫల్యం చెందినా కార్మికులు రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఖాయిలా పడేలా చేసిందని ఆయన అన్నారు. కేంద్రం కూడా సింగరేణి సంస్థకు అనేక అడ్డంకులు సృష్టించిందన్నారు. గత ఎన్నికల్లో సింగరేణి ప్రాంతం కాంగ్రెస్ కు అండగా నిలిచి ప్రజాప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు వేలాది ఓట్ల మెజారిటీ రావడం వెనుక సింగరేణి కార్మికుల కృషి వుందని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్ల అధికారంలో వున్న బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘానికి సింగరేణి ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని సిఎం అన్నారు. సింగరేణిలో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని ఇటివలే తాను ఆదేశించినట్లుగా ఆయన స్పష్టం చేశారు. సింగరేణి ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించే అంశంపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. కారుణ్య నియామకాల వయస్సు సడలింపు అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్, కోవా లక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి ఎండి బలరాం నాయక్, ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రటరీ జనప్రసాద్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని ఉత్తర,దక్షిణ దేశాలుగా చీల్చేందుకు కాంగ్రెస్ కుట్ర

తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ప్రసంగంపై కొందరు అభిప్రాయాలు చెప్పారు. మరికొందరు విమర్శించారు. గతంలో నా ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. వారు నా మాటలు వినేందుకు సిద్ధంగా లేరని తెలుసు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ. ఆ పార్టీవన్నీ పనికిరాని ఆలోచనలు. ఉత్తరం, దక్షిణం పేరుతో దేశాన్ని విడదీయాలని చూస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరిగే చివరి సమావేశాలు కావడంతో దేశాభివృద్ధి సహా, పొలిటికల్ అంశాలను సైతం టచ్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ తీరును తూర్పారబట్టడంతో పాటు దక్షిణాది రాష్ట్రాలపైనా మాట్లాడారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. తమకు అన్ని రాష్ట్రాలు సమానమే అని పేర్కొన్నారు. కరోనా ముందు ప్రపంచం ఓడినప్పటికీ భారత్ గెలిచిందన్నారు. ఇందులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. ఈ కారణంగానే జీ20 భేటీలను దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించామన్నారు. దేశం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రాలకు కావాల్సినన్ని నిధులు ఇస్తామని, ఫెడరలిజానికి తమ మద్దతు ఉంటుందన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇలాగే పనిచేశానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. నిధులు రావడం లేదని ఢిల్లీలో ఒక రాష్ట్రం ధర్నాకు దిగడం తనకు బాధకలిగించిందని ప్రధాని మోదీ అన్నారు. తమకు రాష్ట్రాలపై వివక్ష లేదన్నారు. దక్షిణ భారతం కావాలని ధర్నా చేస్తారా అని ప్రశ్నించారు. 'బొగ్గు తమ రాష్ట్రంలో ఉంది.. మేమే వాడుకుంటామంటే ఎలా నదులు మా రాష్ట్రంలో ఉన్నాయి మేమే వాడుకుంటామంటే కుదురుతుందా? మా రాష్ట్రం.. మా ట్యాక్స్ అంటారు.. ఇదక్కడి వితండవాదం. దేశం అంటే దేహం లాంటిది.. అన్ని ప్రాంతాలను సమానంగా చేస్తాం. రాష్ట్రాల హక్కులను అన్నిస్థాయిలో కాపాడుతాం' అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మన దేశ భూభాగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువులకు అప్పగించింది. మన సైన్యం ఆధునికీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి మాకు పాఠాలు చెబుతోందని ప్రధాని మోడీ మండిపడ్డారు. కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అలాంటి వారు మోదీ గ్యారంటీలను ప్రశ్నిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ, ఎస్టీలకు అన్ని పదవుల్లో విశేష ప్రాధాన్యం ఇచ్చాం. తొలిసారి ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతిని చేసింది ఎన్డీయే ప్రభుత్వం. కాంగ్రెస్ పాలకులు వారి కుటుంబీకులకు మాత్రమే అత్యున్నత పురస్కారాలను అందించారు. 1990లో కేంద్రంలో మా మద్దతుతో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను 'భారతరత్న'తో సత్కరించిందని మోదీ గుర్తుచేశారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ నుంచి కాంగ్రెస్‌కు ఓ సవాల్ ఎదురైందని పరోక్షంగా మమతా బెనర్జీ వ్యాఖ్యలను ప్రస్తావించారు. హస్తం పార్టీ 40 స్థానాలు కూడా సాధించలేదని అన్నారు. కనీసం మీరు 40 సీట్లయినా గెలవాలని నేను కోరుకుంటున్నా అని ప్రధాని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభలో ఇటీవల ఖర్గే చేసిన ప్రసంగాన్ని కూడా ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో మాకు 400 సీట్ల మెజార్టీ వస్తుందని ఖర్గే అంచనా వేశారు. అది మాకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. కచ్చితంగా ఆయన అంచనా నిజమవుతుంది. ఆరోజు ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆయనకు అంత స్వేచ్ఛ ఎలా లభించిందని నేను ఆశ్చర్యపోయా. బహుశా ఆ రోజు వారి స్పెషల్ కమాండర్లు ఇద్దరు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌ను ఉద్దేశిస్తూ ఆ రోజు సభకు రాలేదేమో అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ పదే పదే ఒకే ఉత్పత్తి ని ఆవిష్కరించాలని ప్రయత్నిస్తోంది. అందుకే వారి దుకాణం మూతబడుతోంది. వారు తమ యువరాజును స్టార్టప గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ, ఆయన కనీసం దేన్నీ స్టార్ట్ చేయడు అని ఎద్దేవా చేశారు. రాజ్‌పథ్‌ను కర్తవ్యపథ్‌గా ఎందుకు మీరు మార్చలేదు? వార్ మెమోరియల్ ఎందుకు ఏర్పాటు చేయలేదు? ప్రాంతీయ భాషలపై ఎందుకు దృష్టి పెట్టలేదు? అని మోదీ ప్రశ్నించారు. కులగణన అంటూ కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్‌పై మోదీ మాట్లాడుతూ, దళిత్-పిచ్చా-ఆదివాసీలకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకమేనని ఆరోపించారు. ఎలాంటి రిజర్వేషన్లను, ముఖ్యంగా ఉద్యోగాల్లో కోటాకు తాను వ్యతిరేకమని పండిట్ మోదీ మాట్లాడుతూ, దళిత్-పిచ్చా-ఆదివాసీలకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకమేనని ఆరోపించారు. ఎలాంటి రిజర్వేషన్లను, ముఖ్యంగా ఉద్యోగాల్లో కోటాకు తాను వ్యతిరేకమని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అప్పటి ముఖ్యమంత్రులకు లేఖ రాసారని, ఈ వర్గాలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇస్తే పని ప్రమాణాలు తగ్గిపోతాయని నెహ్రూ భావనగా ఉండేదన్నారు. ఒకప్పుడు వాళ్లే కాదనుకున్న ఈ డిమాండ్‌ను ఇప్పుడు వాళ్లేనెహ్రూ భావనగా ఉండేదన్నారు. ఒకప్పుడు వాళ్లే కాదనుకున్న ఈ డిమాండ్‌ను ఇప్పుడు వాళ్లే ప్రస్తావిస్తున్నారని ఎద్దేవా చేశారు. శామ్ పిట్రోడాను ప్రధాని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ మార్గదర్శకులలో ఒకరు అమెరికాలో కూర్చుంటారని, ఇటీవల ఆయన రాజ్యాంగ రూపకల్పనలో బాబాసాహెబ్ అబేంద్కర్ పాత్రను తక్కువ చేస్తూ, నెహ్రూ చాలా కీలక పాత్ర పోషించారంటూ చెప్పారని అన్నారు. కేంద్రంలో తమ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడానికి ఇంకెంతో దూరం లేదని ప్రధాని మోదీ అన్నారు. కొందరు దీనిని మోదీ 3.0 అని అంటున్నారని చెప్పారు. మోదీ 3.0లో వికసిత్ భారత్‌ను మరింత పటిష్టం చేస్తామని, రాబోయే ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు పెరుగుతాయని, అనేక మంది డాక్టర్లు వస్తారని, చికిత్స ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. యోడీ ప్రసంగిస్తున్నంతసేపు అధికార పార్టీ ఎంపిలు బల్లలు చరిచి సంతోషం వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ,
e-procurement Notice No.10/AEE/SEJSB/2023-24, Dt: 02.02.2024
భూపాలపల్లి జిల్లాలో 2 బిల్డింగ్ మరమ్మతుల పనులకు ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను www.eprocurement.gov.in నుండి తేది: 08.02.2024 సాయంత్రం 4 గం॥ల నుం డి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండరు దాఖలుకు చివరి తేది: 15.02.2024 సాయంత్రం 3.30గం॥లకు. మిగతా వివరాల లకు https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీరు (ఆర్ & బి), సర్కిల్, జేఎస్‌భూపాలపల్లి
DIPR No.2644-DP/CL/ADVT/1/2023-24

# పోషకాహార లోపాన్ని తరిమేందుకే 'సిరిపోషణ'

- పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ

**ముస్తాబాద్, ఫిబ్రవరి7 (జనంసాక్షి) :** పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సిరి పోషణ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామంలో మహారాజుల కాలనీలో 6 సంవత్సరాలలోపు విద్యార్థులు, బాలింతలు, గర్భిణులకు ఫిబ్రవరి మాసంలో వారానికి ఒకసారి రాగి లడ్డులు, రాగి జావ, మొలకెత్తిన విత్తనాలు, మల్టీ మిల్లెట్ లడ్డు పంపిణీ చేపట్టేందుకు ఉద్దేశించిన సిరి పోషణ పైలట్ ప్రాజెక్టు కార్యక్రమాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నప్పటికీ పోషకాహారం లోపంతో మహిళలు, పిల్లలు బాధపడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో 40 శాతం మహిళలు ఎనీమియాతో బాధపడుతున్నారన్నారు. 30 శాతం పిల్లలలో వయసుకు తగిన బరువు, ఎత్తు లేదన్నారు. మహిళలు తమ గురించి, తమ ఆరోగ్యం గురించి కంటే తమ కుటుంబ సభ్యుల గురించి ఎక్కువగా ఆలోచిస్తారని చెప్పారు. సిరి పోషణ పైలట్ ప్రాజెక్టు ద్వారా గర్భిణులు ,బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లలకు వారానికి ఒకసారి రాగి లడ్డులు, రాగి జావ, మొలకెత్తిన విత్తనాలు, మల్టీ మిల్లెట్ లడ్డు అందించడం ద్వారా పోషకాహార లోపం అనే నెగటివ్ ఫ్యాక్టర్ పాజిటివ్‌గా మార్చి



తద్వారా వారికి పోషకాహార లోపంతో వచ్చే వ్యాధులను దూరంగా ఉంచవచ్చునన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మిల్లెట్ ల ప్రాధాన్యత అవగాహన పై పెరుగుతుందన్నారు.జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి మాట్లాడుతూ.. పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీలు తమ సమీపంలోని అంగడి అంగన్వాడి కేంద్రాలకు తప్పనిసరిగా వెళ్లి అక్కడ అందించే సంతులిత ఆహారాన్ని తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ. పోషకారా లోపం వల్ల పిల్లల్లో ఫ్యూచర్ గ్రోత్ ఆశించిన మేర ఉండదన్నారు. ప్రభుత్వం పోషకాహారం అందజేస్తున్నప్పటికీ ఇప్పటికీ ఇంకా జిల్లాలో ఎనీమియా సమస్యలతో బాధపడుతున్న మహిళలు, అలాగే ఎదుగుదల లోపంతో బాధపడుతున్న పిల్లలు ఉన్నారన్నారు. దీనిని అధిగమించడానికి సిరిపోషణ్ అనే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు ఫిబ్రవరి మాసంలో జిల్లాలోని 587 అంగన్వాడీ కేంద్రాలలోని 41 వేల మందిగర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులకు రాగి లడ్డూలను వారానికి ఒకసారి అందజేస్తామన్నారు. అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేసి జిల్లాను పోషకాహార రహిత లోప జిల్లా గా చేస్తామన్నారు.అనురాగ్ ఉండడం.మీ అదృష్టంవిద్య,వైద్యం మెరుగుదలకు కలెక్టర్ కృషి అమోఘం కలెక్టర్ కు నా ప్రత్యేక అభినందనలు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి వాకాటి కరుణ జిల్లాలో విద్యా, వైద్య రంగాల బలోపేతానికి కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పాటు చిత్తశుద్ధితో పని చేస్తారు. చిరుధాన్యాల ప్రాధాన్యతను తెలియజేసేందుకు మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ లను ఏర్పాటు చేస్తూ గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులకు పోషకాలతో కూడిన రాగి లడ్డు లను అందజేస్తున్నారు. ఫలితంగా వారిలో పోషకాహార లోపాలతో వచ్చే ఆరోగ్య సమస్యలను దూరం చేసేందుకు కృషి చేస్తున్నారు. కలెక్టర్ గా అనురాగ్ ఉండడం.... మీ అదృష్టం. జిల్లాలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు తీసుకుంటున్న ప్రత్యేక చొరవకు కలెక్టర్ ,అదనపు కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి, అంగన్వాడి సిబ్బందికి నా ప్రత్యేక అభినందనలు అని కార్యదర్శి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం తదితరులు పాల్గొన్నారు.

## సేవల విస్తృతపరిచేందుకు 'రాణా దివస్'

- 68 వినతులు స్వీకరించి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మాహాజన్



**ముస్తాబాద్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** జిల్లాలో గ్రామా స్థాయిలో నెలకొన్న శాంతి భద్రత సమస్యలు,ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు అందిచడమే లక్ష్యంగా 'రాణా దివస్' ప్రతి నెల మొదటి మంగళవారం ఒక పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లో ఉదయం నుండి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల వద్ద నుండి 68 అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం వెనువెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు మరింత చేరువగా వెళ్ళడానికి రాణా దివస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు కమ్యూనిటీ పోగ్రామ్స్ నిర్వహిస్తూ ప్రజలతో మమేకం అవుతూ గ్రామాలలో శాంతి భద్రతను పరిరక్షణకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి వారి సమస్యలని అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించామని, తమ పరిధిలో లేని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవెళ్తామని, సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ భూములను ఆక్రమించే వారిపై క్రిమినల్ కేసులతో పాటు పిడి ఆక్ట్ నమోదు చేయాలని సూచించారు.సివిల్ సమస్యలకు సంబంధించి లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో అవగాహన కల్పిస్తామన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ సదన్ కుమార్,ఎస్.ఐ శేఖర్ రెడ్డి స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి



**ఆర్మూర్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌ను ఢిల్లీలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల కోసం మాహత్మ గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం ద్వారా నిధులు రాష్ట్రానికి సమకూరిస్తే రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కి తెలిపారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి,పాయల్ శంకర్,పాల్వాయి హరీష్ లు ఉన్నారు.

## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ



**ముస్తాబాద్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో రాణా దివాస్ కార్యక్రమంలో భాగంగా జనంసాక్షి నూతన క్యాలెండర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆవిష్కరించారు. మాట్లాడుతూ జనం సాక్షి పత్రిక నిజం నిర్భయంగా చెప్పే పత్రిక ప్రజల పక్షాన ఉండి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయే ప్రజల కోసం పనిచేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రథమ పత్రికల జాబితాలో చేరిందని ఈ పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి మధ్య జనంసాక్షి వారధిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉదయ్ రెడ్డి, సిఐ సదన్ కుమార్, ఎస్సై శేఖర్ రెడ్డి, ముస్తాబాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు మహేందర్ రావు రాజీనామా



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరు మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సల్వాజి మహేందర్ రావు బుధవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాల్క సుమన్ తన స్థాయి మరిచి విమర్శించడం, చెప్పు చూపెట్టడం బాధ కలిగించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ పార్టీలో చేరానని, తదనంతర పరిణామాలు, బీఆర్ఎస్ కార్యకర్తలను అయోమయంలో పడేశాయని ఆయన అన్నారు. 1976 నుండి కాంగ్రెస్ పార్టీలో పని చేశానని అంచలంచలుగా ఎదుగుతూ 12 సంవత్సరాలు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా కొనసాగానని వివరించారు. తన రాజకీయ జీవితంలో క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్నానని, నాయకులను, కార్యకర్తలను తయారు చేశానని, ఇలాంటి అవగాహన లేకుండా మాట్లాడే బిఆర్ఎస్ నాయకులను తాను ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలో చేరడం లేదని, కార్యకర్తల అభిష్టం మేరకు నిర్ణయం తీసుకుంటానన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి

- కామారెడ్డి కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** సంప్రదాయ చేతివృత్తులు, హస్తకళాకారులను బలోపేతం చేయడంతో పాటు ఆర్థికంగా చేయూత అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు.బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరములో పథకం అమలుకు ఏర్పాటు చేసిన జిల్లా అమలు కమిటీ మొదటి సమావేశంలో మాట్లాడుతూ పథకం పట్ల గ్రామ, పట్టణ స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. చేతి. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిలో సామర్థ్యం మెరుగుపరిచి ఉత్పాదకత నాణ్యత, ఉత్పత్తులను పెంచడం ఈ పథకం ఉద్దేశ్యమన్నారు.పథకంలో చేరడం వల్ల విశ్వకర్మ సర్టిఫికెట్, ఐ.డి. కార్డు తో పాటు నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకునేందుకు కావలసిన శిక్షణ, టూల్ కిట్స్, రుణ సదుపాయం, డిజిటల్ లావాదేవిలకు ప్రోత్సాహకం, మార్కెటింగ్ చేసుకొనుటకు ప్రభుత్వ మద్దతు లభిస్తుందని అన్నారు.కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి,చాకలి, మంగలి, ఉప్పరి, ఎరుకల, దర్జీ, చీపుర్లు,బుట్టల తయారీ, బార్బర్, చెప్పులు కుట్టేవారు, పనిముట్లు, తాళాల తయారీ, శిల్పి, స్వర్ణకారులు, ధోభీ, బొమ్మల తయారీ, చేపల వల, దండలు చేసేవారు,తాపి పని లాంటి 18 కులవృత్తులు వంశ పారంపర్యంగా కొనసాగిస్తున్న వారందరిని విశ్వకర్మలుగా పిలుస్తారని, వీరందరూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారాల ద్వారా కుల వృత్తులు చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించనుందని అన్నారు.18 సంవత్సరాలు పైబడిన కుటుంబంలో ఒకరికి మాత్రమే అర్హులని, ఎలాంటి విద్యార్హత లేకున్నా పేరు నమోదు చేసుకోవచ్చని అన్నారు. విశ్వకర్మగా పేరు నమోదు కొరకు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆన్ లైన్ లో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నెంబరుతో రిజిస్టర్ చేసుకోవాలని, అట్టి దరఖాస్తులను గ్రామ పంచాయతీ స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయి అమలు కమిటీ పంపుతుందని, ఆ కమిటీ పరిశీలించి లబ్ధిదారుల నమోదుకు ఏం.ఎస్.ఏం.ఇ మంత్రిత్వ శాఖకు పంపుతుందని, రాష్ట్ర స్థాయి కమిటీ సంతృప్తి చెందిన తరువాత రిజిస్ట్రేషన్ కు అనుమతి ఇచ్చి ప్రధాన మంత్రి విశ్వకర్మ సర్టిఫికెట్, ఐ.డి. కార్డు జారీచేస్తుందని, తదుపరి బ్యాంకుకు పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఎంపికైన వారికి రెండు రకాలుగా శిక్షణ ఇస్తామన్నారు. ఈ నెల 16 న చిన్న,మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున అవగాహన సదస్సు ఏర్పాటు చేసున్నామని, ఇందులో ప్రజాప్రతినిధులు, అధికారులు, చేతివృత్తులు,హస్త కళల వారు ఆత్యధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా కలెక్టర్ కోరారు,ఈ సమావేశంలో ఏం.ఎస్.ఏం.ఈ. సహాయ సంచాలకులు రాజేష్ కుమార్ యాదవ్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ లాలు నాయక్, రఘునందన్, మెప్మా పిడి శ్రీధర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ భార్గవ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి దయానంద్, బిసి అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డిపిఓ శ్రీనివాస్, జిల్లా పరిషద్ డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి, కార్మిక శాఖ సహాయ కమీషనర్ సురేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ మీద షాక్!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** కాంగ్రెస్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన కౌన్సిలర్లు కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు.తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీలో ఉన్న చాలా మంది నేతలు పార్టీ ఫిరాయించేందుకు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని, ఈ క్రమంలో కొందరు నేతలు నేరుగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ముహమ్మద్ అలి షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పట్ల ప్రజలు ఇతర పార్టీ నాయకులు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంతో పాటు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు వైద్య సేవలు ఉచితంగా అందిస్తుందన్నారన్నారు. త్వరలోనే గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ధరను 500 రూపాయలకే అందిస్తామన్నారు.త్వరలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు.ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తూ, రైతుబంధును ఎకరాకు పదిహేను వేల రూపాయలను అందించ బోతున్నట్టు చెప్పారు.వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు 4000 రూపాయలు పెన్షన్ అందిస్తామన్నారు. ఇలాంటి జనరంజక పథకాల ద్వారా పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందా అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ అన్వర్, మహమ్మద్ ఇషాక్ షేరు, పాత శివ కృష్ణమూర్తి, పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్, గడ్డం ఇందు ప్రియ వైస్ చైర్మన్, చాట్ల వంశీ, రవీందర్ గౌడ్, ఉర్దొండ వనిత, మామిళ్ళ రమేష్, ఆస్మా మొహమ్మద్ అంజద్, మమతా సాయిబాబా, శంకర్రావు, సుతారి రవి, తేజపు మానస ప్రసాద్, ఇల్లెందుల లత వేణు, తాటి లావణ్య ప్రసాద్, పడిగే సుగుణ పాల్గొన్నారు.

## బీసీ కులాల అభ్యున్నతికి కృషి చేస్తా

- బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి శివకుమార్




**బోధన్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** బీసీ కులాల అభ్యున్నతికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి శివకుమార్ స్పష్టం చేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లా జంగమ సమాజ్ సభ్యులు, జంగం సమాజ్ నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి శివకుమార్ ను జంగమ సమాజ్ జిల్లా అధ్యక్షులు శివకుమార్ అప్ప, సిద్దలింగ్ అప్ప, అజయ్ కుమార్ అప్ప, నర్సింగ్ అప్ప శాలువా పులమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, బీసీల జీవితకాల వాంఛ అయిన కులగణనకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలపడం సంతోషంగా ఉందన్నారు. మేమెంతో మాకంత అనే నినాదాన్ని నిజం చేయడంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గొప్పదని అన్నారు. అణగారిన వర్గాల ఆకాంక్షలు నెరవేరాలంటే జనాభా లెక్కలు తేలాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీసీ డిక్లరేషన్ అమల్లోకి రావడం వల్ల పంచాయతీలు, మున్సి పాలిటీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందన్నారు. ప్రభుత్వం సివిల్ కన్స్ట్రక్షన్, మెయింటెనెన్స్ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమన్నారు. బీసీలు అంటే వెనుకబడిన కులాలు కాదని దేశానికి రాష్ట్రానికి వెన్నుముక వర్గాలని కొనియాడారు. బిసి కులాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని అన్నారు. నిజామాబాద్ జిల్లా జంగమ సమాజ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ అప్ప, శంకర్ అప్ప, దిలీప్ అప్ప, వివేక్ అప్ప, సూర్య కాంత్ అప్ప తదితరులు పాల్గొన్నారు.

## మా భూములకు మార్కెట్‌లో ఉన్న ధర కట్టాలి

- లేదంటే భూమికి బదులు భూమిని ఇవ్వాలి
- నేషనల్ హైవే క్రింద భూములు కోల్పోతున్న రైతుల డిమాండ్




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం పుట్టపాక గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులు తమ భూములకు ప్రవేట్ మార్కెట్లో ఉన్న ధర కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్‌లో నేషనల్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే మా భూముల నుండి పోతున్న సందర్భంగా ప్రభుత్వ మార్కెట్ రేటు తక్కువగా ఉన్నందున ప్రైవేట్ మార్కెట్ రేటు ప్రకారం ఎకరానికి 30 నుండి 40 లక్షలు ఇప్పించి మమ్మల్ని ఆదుకోగలరని వారు పేర్కొన్నారు. ఇల్లు కోల్పోతున్న వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భూ సేకరణ సమావేశంలో గ్రామస్తులు భూములు ఇచ్చుటకు ఒప్పుకోకపోయినా ఒప్పుకున్నట్లు అధికారులు పేర్కొన్నారని అది అవాస్తమని వారు తెలిపారు. తమకు ప్రవేట్ మార్కెట్ రేట్ ప్రకారం ఇవ్వనిచో మేము భూములు ఇవ్వమని, నేషనల్ హైవే రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటామని అవసరమైతే ఆత్మహత్యలకు కూడా సిద్ధంగా ఉంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, పుట్టపాక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్వాసం నెగ్గలేదని రిపోర్ట్ ఎందుకు ఇవ్వలేదు?

- ఆర్డీవో, కలెక్టర్‌ను ప్రశ్నించిన బీజేపీ నాయకులు




**ఆర్మూర్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి):** ఆర్మూర్ మున్సిపాలిటీలో గత నెల 4న ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో 24 మంది కౌన్సిలర్లతో తీర్మానం నెగ్గిందని, ఎమ్మెల్యే హోదాలోనే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవి నరసింహారెడ్డి అన్నారు.అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిక 15 రోజుల ముందే 36 మంది కౌన్సిలర్లకు నోటీసులు జారీ చేశారని ఆయన అన్నారు. ఎమ్మెల్యేకు ఎలాంటి నోటీసులు అందకపోగా, తన ఓటుకు కూడా సీటు కేటాయించలేదని చెప్పారు. అవిశ్వాసానికి 24 మంది కౌన్సిలర్లు సరిపోతారని ఆర్డీవో చెప్పారని వారన్నారు.ఆర్మూర్ మున్సిపాలిటీ అవిశ్వాసం నెగ్గలేదని లిఖితపూర్వక రిపోర్టు ఎందుకు ఇవ్వలేదని ఆర్డీవో, జిల్లా కలెక్టర్ ను ప్రశ్నించారు.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులకు పని చేయడం సరి కాదని,ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అధికారులను భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు.నూతన చైర్ పర్సన్ ఎన్నుకోవాలని, ఏలాంటి రిపోర్టు లేకుండానే మున్సిపల్ పీఠంపై కూర్చున్న వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పాలెపు రాజు, పట్టణ ఉపాధ్యక్షుడు దొండి ప్రకాష్,బిజెపి ఆర్మూర్ రూరల్ ప్రధాన కార్యదర్శి రాజేందర్, సీనియర్ నాయకుడు కలిగోట గంగాధర్, పులి యుగంధర్, భాషెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ దార్శనికుడు భారతరత్న డాక్టర్ జాకీర్

*రెండువందల సంవత్సరాల వలస పరిపాలన నుంచి భారతదేశాన్ని విముక్తి పరుచుటకై స్వతంత్ర ఉద్యమంలో తమ ప్రాణాలను జీవితాలను త్యాగం చేసిన మహానుభావులు మహనీయులు ఎందరో.వీరిలో ప్రముఖులు భారతదేశ మూడవ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ దేశానికి స్వతంత్రం వచ్చాక కూడా దేశ అభివృద్ధిలో దేశ ప్రజలను ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దుటలో తన వంతు కృషిచేసిన మహనీయుడు జాకీర్ హుస్సేన్."మొత్తం భారతదేశం నా ఇల్లు ప్రజలందరూ నా కుటుంబం"అనే నినాదంతో తన పుట్టుక నుండి మరణం వరకు దేశ సేవలో దేశాభివృద్ధిలో తనదైన శైలిలో కృషి చేసినటువంటి మహానుభావుడు జాకీర్ హుస్సేన్. భారతదేశ మూడవ రాష్ట్రపతిగా 1967 నుండి 1969 వరకు పనిచేశారు. ఒక విద్యావేత్త, రాజకీయ నాయకుడు, భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా కూడా గుర్తింపు పొందారు.*



హుస్సేన్ 1897 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అంటే నాటి బ్రిటిష్ ఇండియా నేటి భారతదేశ రాష్ట్రమైన తెలంగాణలో జన్మించారు. ఇతని తండ్రి పఖున్ జాతికి చెందినవాడు. హైదరాబాదు నుండి ఉత్తరప్రదేశ్ లోని ఫరూఖాబాద్ జిల్లా ఖాయమ్ గంజ్ కు వలస వెళ్లారు. హుస్సేన్ ఉత్తరప్రదేశ్లోని ఇస్లామోయ ఉన్నత పాఠశాలలో చదువుకున్నాడు. ఉన్నత విద్య అలీఘర్ ముస్లిం యూనివర్సిటీలోని ఆంగ్లో మహమ్మద్ ఓరియంటల్ కాలేజీలో అభ్యసించాడు. ఆలీ గారు యూనివర్సిటీలో విద్యార్థి సంఘ నాయకుడుగా ప్రముఖ పాత్ర పోషించాడు ఆ తర్వాత లండన్‌లోని కింగ్స్ కాలేజ్, బెర్లిన్ విశ్వవిద్యాలయం నుండి విద్యను అభ్యసించారు. హుస్సేన్ 1920లో జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయ స్థాపనలో ముఖ్యపాత్ర పోషించారు. బ్రిటిష్ వారితో పోరాటానికి మహాత్మా గాంధీతో చేతులు కలిపి బేసిక్ విద్యపై కఠోర పరిశ్రమ చేసి భారత దేశంలో విద్యాభిన్నతికి శ్రమించారు ఆ కాలంలో హుస్సేన్ ఉత్తమ దార్శనికుడిగా భారత విద్య మార్గదర్శికుడిగా గుర్తింపు పొందారు. నాటి కాలంలో తన రాజకీయ ప్రత్యేనా మహమ్మద్ అలీ జిన్నా చేత కూడా అభినందనలు అందుకున్నారంటే జాకీర్ హుస్సేన్ గారి విద్య దేశ స్వతంత్ర పోరాటం దేశ సేవ ఎంత నిజాయితీగా నిర్వహించారు మనకు అర్థం అవుతుంది. తనకున్న సంపద మొత్తము దేశాభివృద్ధికి ధారపోసిన మహోన్నత వ్యక్తి జాకీర్ హుస్సేన్. దేశానికి స్వతంత్రం సిద్ధించిన తర్వాత 1948 నుండి 1956 వరకు అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గా కూడా పనిచేశారు. ఆలీగర్ ముస్లిం యూనివర్సిటీ విద్యాభివృద్ధిలో వైస్ ఛాన్సలర్ గా ప్రముఖ పాత్ర వహించి విద్యార్థికి కావాల్సిన అన్ని రకాలైన వసతులను కల్పించడంతోపాటు వారి విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేశారు.

తన వైస్ ఛాన్సలర్ పదవి ముగిసిన తరువాత 1956వ సంవత్సరంలో భారత దేశ పార్లమెంటు సభ్యుడుగా నామినేటెడ్ చేయబడ్డాడు. హుస్సేన్ 1957లో బీహార్ గవర్నర్‌గానియమితులయ్యారు. 1962లో భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 1967లో భారతదేశ మూడవ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. హుస్సేన్ ఒక ప్రజాస్వామ్యవాది, మత సామరస్యానికి అత్యంత ప్రాధాన్యతని ఇచ్చిన వారిలో జాకీర్ హుస్సేన్ ప్రముఖులు. హుస్సేన్ 1969 మే 3న న్యూఢిల్లీలో హఠాన్మరణం చెందారు. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయ స్థాపన విద్యారంగంలో సేవమత సామరస్యానికి కృషి 1963 లో భారత ప్రభుత్వం జాకీర్ హుస్సేన్ గారిని భారతరత్న అవార్డుతో సత్కరించింది. భారతదేశ మొట్టమొదటి ముస్లిం రాష్ట్రపతి. రాష్ట్రపతి పదవిలో ఉండగానే మరణించిన మొట్టమొదటి వ్యక్తి జాకీర్ హుస్సేన్.జాకీర్ హుస్సేన్ ఒక గొప్ప విద్యావేత్త, రాజకీయ నాయకుడు, భారతదేశ మూడవ రాష్ట్రపతి. విద్యారంగం, మత సామరస్యానికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పది. ఫిబ్రవరి 8 జాకీర్ హుస్సేన్ గారి జన్మదిన గుర్తు చేసుకుంటూ దేశానికి వారు అందించిన సేవలు మరువరానివి భారతీయులుగా మనం ఏ మతంలో పుట్టిన ఏ కులంలో పుట్టిన ఏ ప్రాంతంలో పుట్టిన దేశ సేవకై మన జీవితాన్ని ధారపోయలనే విషయం జాకీర్ హుస్సేన్ జీవితం ద్వారా మనకు అర్థమవుతుంది. దేశ అభివృద్ధిలో మనందరం సహకరించి. నేటి నాయకులు ప్రజలు. పౌరులు జాకీర్ హుస్సేన్ ఆశయ సాధనలో నడవాలని ఆశిద్దాం.



**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# డెమోక్రసీ హత్య!

*మదర్ అఫ్ డెమోక్రసీ అంటూ భారతదేశం ప్రజాస్వామ్యం గురించి విదేశాల్లో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెబుతా ఉంటారు. రాజ్యాంగం పట్ల గౌరవం ఉందని అంటారు. నిజానికి ఆచరణ వచ్చే సరికి అంతా బూటకం అయిపోతుంది. పంజాబ్ లోని చండీగడ్ మేయర్ ఎన్నిక ఇటీవల జరిగిన తీరు ను స్వయంగా సుప్రీం కోర్ట్ ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడంగా వ్యాఖ్యానించారు. మొత్తం 36 ఓట్లలో ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఓట్లు 20 ఉంటే, బీజేపీ ఓట్లు 16 ఉన్నాయి. ఓట్ల లెక్కింపులో 8 ఆమ్, కాంగ్రెస్ పార్టీ చెందిన ఓట్లను ఎన్నికల అధికారి రిజెక్ట్ చేసాడు. ఇది చాలా క్లియర్‌గా వీడియో లో కనిపించింది.*



బీజేపీ పదాధికారిగా గతంలో పని చేసిన ఎన్నికల అధికారి అనిల్ మాసి హడావిడిగా చేసిన ఈ తప్పుడు పని అనంతరం బీజేపీ వ్యక్తిని మేయర్ సీటుమీద కూర్చోబెట్టిన తీరు ను దేశం, కోర్ట్ చూసింది. ఎన్నికల అధికారి తొందర, తొందరగా జరిపిన ఈ తప్పుడు ప్రక్రియను కోర్ట్ పై విధంగా ప్రజాస్వామ్యం హత్య గా పేర్కొనడం జరిగినా పీఎం నరేంద్ర మోడీ స్పందించలేదు. కెమెరా ముందే ఓట్ల దకాయిటి ఇంత బహిరంగంగా జరుగుతుండగా, కెమెరా వెనుక ఇలాంటి ఓట్ల చోరీ, దోపిడీలు బీజేపీ ఎన్ని చేయిస్తున్నది? ఎన్ని చేస్తున్నదో? అనే ప్రశ్నలను కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ సహా ఇండియా కూటమిలోని పార్టీల నేతలు పేర్కొంటున్నారు. మదర్ అఫ్ డెమోక్రసీ లో ఇలాంటి దుస్సాహసం ఏమిటీ? అధికారం కోసం బీజేపీ ఎలాంటి పని నైనా సిగ్గు, ఎగ్గూ లేకుండా చేయడం ను ఏమనాలి? ఓట్ల చోరీ ముఖం ఎవరిది? మేయర్ ఎన్నికల్లో ఇలాంటి దుర్మార్గపు చర్యకు పూనుకున్న వారు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలువడం కోసం ఇంకా ఎన్ని దుశ్చర్యలకు పాల్పడుతారో? దేశం పట్టదు, దేశంలోని ప్రజలు పట్టరు, ప్రజాస్వామ్యం పట్ల, దేశం రాజ్యాంగం పట్ల గౌరవం అస్సలు లేదు! మాటలు కోటలు దాటుతాయి! అప్రజాస్వామ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం లను కూల్చేస్తారు. కాశ్మీర్ లాంటి రాష్ట్రంలో నైతే ఎన్నికలే లేవు! ఝార?ండ్ లో ఆదివాసీ సీఎం హేమంత్ సోరైన్ ను తప్పుడు కేసులో ఈడీ అరెస్ట్ చేస్తుంది. ఆమ్ ఆద్మీ పార్టీ కి చెందిన ఇద్దరు ఢిల్లీ మంత్రులు, ఒక ఎంపీ జైల్లో ఉన్నారు. 12 మంది ఆమ్ పార్టీ నేతలు, ప్రభుత్వం లోని అధికారుల ఇండ్ల మీద ఏజెన్సీ రైడ్ లు చేస్తుంది. ఢిల్లీ సీఎం కేజ్రీ వాల్ ను అరెస్ట్ చేసే పరిస్థితి కనిపిస్తున్నది. ఈడీ నోటీసు ల మీద నోటీసు లు ఇస్తున్నది. మొత్తంగా ఆమ్ ఆద్మీ పార్టీ ని ఖతం చేసే పని లో పడ్డారు. బీహార్ లో ఆర్జెడి వెంట పడ్డారు. మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ ను, మాజీ సీఎం లల్లూ ప్రసాద యాదవ్ ను కూడ జైల్లో పెట్టే ప్రమాదం ఉంది, అంటున్నారు. మొత్తంగా పార్లమెంట్ ఎన్నికల కు ముందే తమకు అడ్డు అని అనుకుంటున్న విపక్ష పార్టీ ల నేతల మీద ఉక్కు పాదం మోపే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది. దేశంలో సెక్యులర్ శక్తుల ను నిర్వీర్యం చేసే అన్ని వ్యూహాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారు.వేల కోట్ల స్కాంలలో ఉన్న వారిని తమ పార్టీ లో, తమ కూటమిలో చేర్చుకుని సీఎం లు, డిప్యూటీ సీఎం లు, కేంద్ర మంత్రులను చేసేస్తారు. బీజేపీ కి ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అంటే భయం, భక్తి అస్సలు లేదు! ఓట్ల కోసం, అధికారం కోసం, భారతదేశం తో, భారత ప్రజలతో అతి నీచంగా ఆట ఆడుకుంటున్నారు. ప్రజాస్వామ్యం బీజేపీ కి అవసరం లేదు, ఎన్నికల్లో గెలుపే వారికి ముఖ్యం అనేది చండి గడ్ మేయర్ ఎన్నికల లో జరిగిన ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎన్నికల అధికారి తప్పుడు విధానం చాలా స్పష్టంగా కనిపించింది. సుప్రీం కోర్ట్ ఇది ప్రజాస్వామ్యం హత్య అని, చూస్తూ ఊరుకోలేమని పేర్కొన్న దానికన్నా చెంప పెట్టు బీజేపీ కి ఏం కావాలి? అయినా మన ప్రధాన మంత్రికి చీమ కుట్టినట్టు కూడ లేదు!సుప్రీం కోర్ట్ దేశంలో ప్రజాస్వామ్యం పై చండి గడ్ మేయర్ ఎన్నిక ప్రక్రియ మీద అంత ఘాటుగా స్పందించినప్పటికి ఆయనలో స్పందన లేదు, అంటే ఆయనకు తెలిసే ఇదంతా జరిగింది, అని భావించ వచ్చా?



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# వసతిగృహ విద్యార్థుల భద్రత, ఆవేదన పట్టేదెవరికీ?

**రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో వున్న సంక్షేమ హాస్టల్ లలో విద్య ను అభ్యసిస్తూ వున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారనే కథనాలు వినవస్తున్నాయి.తాజాగా భువనగిరి యస్సీ హాస్టల్ విద్యార్థినుల అనుమానస్పద మృతి ఇంకా మిస్టరీ వీడక పోవడం అనుమానాలకు తావిస్తోంది. వారిది హత్యా? ఆత్మహత్యా? అనేది కొలిక్కి రాలేదు.హాస్టల్ నిర్వహణలో లోపాలు, ఆటో డ్రైవర్ జోక్యం తోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తుంది.ఎంతో భవిష్యత్తు వున్న ఇద్దరు అమ్మాయిలు భవ్య,వైష్ణవి లు హాస్టల్ గదిలోనే మరణించడం రాష్ట్ర వ్యాప్తంగావున్న వివిధ ప్రభుత్వ హాస్టల్ ల స్థితిగతులను బట్ట బయలు చేస్తుంది.గడిచిన యేడు కూడా జరిగిన మరణాల వల్ల విద్యార్థులు బయ కంపితులు అవుతూ వున్నారు. పౌష్టికాహార లోపం,రక్తహీనత, సమస్యలు, క్షేత్రస్థాయిలో కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఆశ్రమ పాఠశాలల పరిస్థితి ఇది.**

వాటిల్లో మొత్తం లక్షల మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే వసతి గృహాలతో విద్యార్థు లు సతమతమవుతున్నారు. ముఖ్యంగా గిరిజన ఆశ్రమ, కస్తూర్బా పాఠశాలల వసతి గృహాల పరిస్థితి మరీ అధ్వానం గా మారింది. అపరిశుభ్రమైన పరిసరాలతో సీజన్‌లో అంటు వ్యాధులు, విష జ్వరాలు చుట్టుముట్టి తరచుగా అనారోగ్య బారిన పడుతున్నా రు. ఈ యేడు కూడా కలుషిత ఆహారం తినడంతో ఎంతో మంది కస్తూర్బా పాఠశాల ల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇద్దరు విద్యార్థుల ఆరోగ్యం విషమించడంతో మరణించారు. దీనినిబట్టి చూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే తెలుస్తుంది. వసతి గృహాలకు వెళ్లాలంటేనే విద్యార్థులు భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తల్లిదండ్రులు కూడా పిల్లలను వసతిగృహాలకు పంపేందుకు వెనుకాడుతున్నారు. ఏ చిన్న జ్వరం, జలుబుతో అస్వస్థతకు గురైన ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బం ది విద్యార్థుల సంక్షేమాన్ని గాలికొదిలేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.అన్ని జిల్లాలలో వందలాది ఆశ్రమ పాఠశాలలు ఉండగా.. ఇందులో లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు స్థానికంగా ఉండక పోవడంతో కొన్నిచోట్ల విద్యార్థులే హాస్టల్‌లను నిర్వహించుకుంటూ చదువులు కొనసాగిస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల్లోనే వసతిగృహాలు కొనసాగుతున్నాయి. అలాగే సరిపడా మరుగుదొడ్లు, తాగునీటి వసతి లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపుగా అన్ని వసతి గృహాలలో పడక మంచాలు లేకపోవడంతో విద్యార్థులు నేలపైనే కునుకు తీయాల్సి వస్తుంది. పలు వసతి గృహాలకు ప్రహ రీలు, కంచె లేకపోవడంతో పంది లు, కుక్కలు పరిసరాల్లో స్వైర విహారం చేస్తూ కనిపిస్తున్నాయి.మందు గోలి కరువుఏదైనా చిన్నపాటి జ్వరం వచ్చినా.. విద్యార్థులకు మందుగోలిని ఇచ్చే నాథు డే కరువవుతున్నాడు. వసతిగృహాల వార్డెన్‌లే తెలిసీ తెలియని వైద్యాన్ని చేస్తున్నారు. వార్డెన్ ఇచ్చిందే మందు గోలిగా మారింది. సకాలంలో సరైన వైద్యం అందక పరిస్థితి విషమించడంతో విద్యార్థులు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నారు. దీంతో ఆసుపత్రికి తరలించినా పెద్దగా ప్రయోజనం కనిపించకపోవడంతో ప్రా ణాలు గాలిలో కలుస్తున్నాయి. విద్యార్థుల ఆరోగ్యం పట్ల వసతిగృహాల్లో నిండు నిర్లక్ష్యమే కనిపిస్తుంది. ఏఒక్క వసతి గృహంలో అర్హులైన వైద్య సిబ్బందిని నియమించిన దాఖలాలు కనిపించడం లేదు.



నెలనెలా వైద్య పరీక్షలు నిర్వహించకపోవడంతో ప్రాణాంతక వ్యాధుల భారిన పడి విద్యార్థులు ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. దోమకాటుతో అనారోగ్యం భారిన పడి డెంగ్యూ, అంటు వ్యాధులు చుట్టు ము దుతున్నాయి. ముఖ్యంగా బాలికల వసతి గృహాలలో చెప్పుకోలేని ఇబ్బందులతో విద్యార్థులు సతమతమవుతున్నారు. ఏదైనా ఆపదొస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆందోళనకు గురవుతున్నారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థుల ప్రాణాలు పోతున్నా.. అధికారులకు పట్టింపే లేకుండా పోయిందన్న విమర్శలు వస్తున్నాయి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా అధికారుల తీరు మారిందంటున్నారు.ఈ రెండు ఏళ్లలో పదుల సంఖ్యలో విద్యార్థులు మృతి చెందడం పట్ల అధికారుల నిర్లక్ష్యం ఉందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సకాలంలో వైద్యాన్ని అందించి ఉంటే ప్రాణాలు పోయేవి కాదని విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు వాపోతున్నారు.పెట్టిందే తినాలంటూ బెదిరింపులకు గురి చేస్తూ వసతి గృహాల్లో అధికారుల ఇష్టారాజ్యం కనిపిస్తుంది. ప్రభుత్వం నిర్ణయించి న మెనూ ప్రకారం కాకుండా పెట్టిందే తినాలంటూ విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఉడికీ ఉడకని అన్నం, పప్పునీళ్ల చారును తి నేందుకు విద్యార్థులు ఇష్టపడడం లేదు. ఒకవేళ ఆకలిని తట్టుకోలేక ఎంతో కొంత తిన్నా.. తీవ్రమైన కడుపునొప్పి, జ్వరంతో అస్వస్థతకు గురవుతున్నారు. కొంతమంది విద్యార్థుల్లో నిద్రలేమి సమస్యతో చదువులపై దృష్టి సారించడం లేదు. గోడలపై మెనూ కనిపిస్తున్నా.. అది ఎక్కడా అమలు కావడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. నాణ్యమైన భోజనాన్ని అందించక పోవడంతోనే వి ద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు. అసలే గిరిజన విద్యార్థులను రక్తహీనత సమస్య వెంటాడుతోంది. దీనికి తోడు నాణ్యమైన భోజనాన్ని అందించకపోవడంతో భయంకర వ్యాధులు చుట్టుముడుతున్నాయి. కొందరు వసతిగృహాల అధికారులు నిత్యావసర సరుకుల సరఫరా కాంట్రాక్టర్ల తో కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఒకవేల విద్యార్థులు ఇదేమిటని ప్రశ్నించే ప్రయత్నం చేస్తే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి. వసతి గృహాల్లో జరుగుతున్న అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యంపై నిరంతరంగా నిఘా సారించకపోవడంతోనే విద్యార్థులకు సరైన వసతులు అందడం లేదని తెలుస్తుంది.కొత్త ప్రభుత్వం దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారిస్తేనే పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యావకాశాలు అందే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.గత ఏడాది వరంగల్ జిల్లా వర్ధన్న పేట గిరిజన వసతి గృహం లో బల్లి పడిన ఆహారం తిని 36 మంది విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందారు..కామా రెడ్డి జిల్లా బీర్కూర్ లోని బి.సి హాస్టల్ లో అయిదవ తరగతి విద్యార్థి సాయి రాజ్ పాము కాటు తో మరణించడం అందరినీ కలచి వేసింది.సమీప అడవుల నుండి తలుపు సందు గుండా కట్ల పాము లోపలికి వచ్చి కాటు వేసిందని తెలుస్తూ ఉంది.రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని రకాల సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలను ఆయా జిల్లాల పాలనాధికారులు తనికీలు చేసి సమస్యలు పరిష్కరించాలని, ఇకనైనా కొత్త ప్రభుత్వం తక్షణమే స్పందించి వసతి గృహం లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని మనవి.భువనగిరిలో విద్యార్థినుల ఆత్మహత్య మిస్టరీనీ చేదించాలి..ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మనవి.మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన అవ సరం ప్రభుత్వం మీద ఎంతగానో ఉంది.



**కామిడి సతీష్‌రెడ్డి,**
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు
9848445134

# ఓట్లు లూటీ - ప్రజాస్వామ్యం ఖూనీ



*అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు నోట్లు, ఓట్లు, సీట్లు అనే ధోరణిలో ఎన్నికలు నిర్వహించబడుతున్న తరుణంలో నేడు ఏ ఎన్నికలు కూడా న్యాయంగా జరుగుతున్న దాఖలాలు కనిపించడం లేదు అనే విమర్శలు సర్వసాధారణంగా వెలువెత్తుతూనే ఉన్నాయి. సాధారణంగా ఎన్నికల్లో అభ్యర్థులు ఓట్ల కోసం ఓటర్లను అనేక విపరీత అంశాలతో ప్రభావితం చేస్తూ ప్రజాస్వామిక హననానికి పాల్పడుతున్నారు అనే విమర్శలు అనేకంగా వెలుగుచుస్తూనే ఉన్నాయి. ఎన్నికల అపహాస్య ప్రక్రియలో భాగంగా తాజాగా మరో కొత్త తరహాలో చండిఘడ్ మేయర్ ఎన్నికల అనంతరం ప్రిసైడింగ్ అధికారి అనిల్ మాసీ బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి కెమెరాలకు అడ్డంగా దొరికిపోవడాన్ని గమనించవచ్చు. ఎన్నికల విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఒక ప్రిసైడింగ్ అధికారి తానే స్వయంగా బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి విరుద్ధ ఫలితాలను ప్రకటిస్తే ఇక ఆ ఎన్నికల ఫలితాలు బూటకం అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.*

చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ నుంచి మనోజ్ సోంకర్, ప్రతిపక్షాల కూటమి ( ఆప్ - కాంగ్రెస్ ) అభ్యర్థిగా కుల్దీప్ సింగ్ పోటీ చేశారు. ఈ ఎన్నికలో సంఖ్యాపరంగా చూసు కుంటే ఆప్ - కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించాల్సి ఉన్ననూ అలా జరగలేదు. ఓటు వేసిన ఆప్ - కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్ల బ్యాలెట్ పత్రాలను ప్రిసైడింగ్ అధికారి అనిల్ మాసీ తారుమారు చేసి వాటిని చెల్లవని ప్రకటించి తద్వారా ప్రత్యర్థి పార్టీ ఆయన బి.జె.పి. పార్టీ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ప్రకటించడం వివాదానికి దారితీసిన విషయాన్ని స్పష్టంగా గమనించవచ్చు.

మొత్తం 36 మంది సభ్యులు గల చండీగఢ్ కార్పొరేషన్ కౌన్సిల్కి ఎన్నికలు జరుగగా చండీగఢ్ మేయర్ ఎన్నికల లెక్కింపు జరిపిన రిటర్నింగ్ ఆఫీసర్ అనిల్ మాసీ ఆప్ - కాంగ్రెస్ కూటమి 20 ఓట్లు సాధించగా వాటిలో 8 ఓట్లు అస్పష్టంగా ఉన్నాయి అని పేర్కొని దరిమిలా ఆ ఓట్లు చెల్లవు అని ప్రకటించి అప్రజాస్వామికంగా వ్యవహరించిన తీరు ఏమాత్రం సహేతుకం కాదు. తత్ఫలితంగా ఆ బలాబలాలు తారుమారు కావడం అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది అని చెప్పవచ్చు. ఆంతిమంగా అలా చెల్లిన ఓట్లలో ఆప్ అభ్యర్థికి 12, బిజెపి అభ్యర్థికి 16 ఓట్లు వచ్చాయి అని నిర్ధారించి 16 ఓట్లతో బి.జె.పి అభ్యర్థి మనోజ్ సోంకర్ గెలిచినట్లుగా రిటర్నింగ్ అధికారి అనిల్ మాసీ ప్రకటించడం వివాదానికి ఆజ్యం పోసింది అని చెప్పవచ్చు. ఓట్ల లెక్కింపు సజావుగా జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీ మద్దతు కలిగిన ఆప్ అభ్యర్థి సునాయాసంగా గెలిచి ఉండేవారు అనేది జగమెరిగిన నగ్నసత్యం. కాని ఫలితం తారుమారు కావడంతో ఈ చండీగఢ్ మేయర్ ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును సవాల్ చేస్తూ ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ ఎన్నికపై స్టే ఇవ్వాలని ముందుగా హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేయడం గమనార్హం.

చండీగఢ్ మేయర్ ఎన్నికల తీరును సవాల్ చేస్తూ ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ దాఖలు చేసిన పిటిషన్పై సి.జె.ఐ. జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పార్థీవాలా మరియు జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపి మేయర్ ఎన్నికలను నిర్వహించిన రిటర్నింగ్ అధికారి పనితీరును తప్పు పడుతూ అంతిమంగా 'ప్రజాస్వామ్యం ఖూనీ అయినది' అని ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేశారు, ఇది ప్రజాస్వామ్యాన్ని పరిహసించడం అవుతుంది, రిటర్నింగ్ అధికారి వ్యవహరించాల్సిన తీరు ఇదేనా? ఎన్నికలను నిర్వహించాల్సిన తీరు ఇలాగేనా ? అని ఆ రిటర్నింగ్ అధికారిపై సుప్రీం కోర్ట్ ధర్మాసనం తీవ్రస్థాయిలో ఘాటు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు మరియు ప్రజాస్వామికవాదులు స్వాగతించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.

బ్యాలట్ పత్రం మీద ఓటరు వేసిన గుర్తును స్వయంగా రిటర్నింగ్ అధికారి చేతితో చెరిపేసి ఫలితాన్ని తారుమారు చేసిన దృశ్యాన్ని సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం వీడియోలో చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తీకరించడాన్ని గమనించవచ్చు. ఓట్లను చెరిపేయడానికి వీలు లేని విధంగా బ్యాలట్ పేపర్ లను రూపొందించే విధంగా ఎన్నికల కమీషన్ తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన సూచిస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ సమయంలో ప్రిసైడింగ్ అధికారి వ్యవహరించిన తీరును ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. 'ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. ఇది ప్రజాస్వామ్యం హత్యే. ఆయనపై విచారణ జరపాలి' అని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు మరియు ప్రజాస్వామికవాదులు హర్షించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. 'రిటర్నింగ్ అధికారి తీరుపై న్యాయ విచారణ జరిపించాలి' అని జస్టిస్ డి.వై. చంద్రచూడ్ ఎన్నికల ప్రక్రియ వీడియోను చూసిన తర్వాత వ్యాఖ్యానించి ఆ రిటర్నింగ్ అధికారి అన్ని రకాలుగా శిక్షార్హుడని తేల్చి చెప్పడం గమనార్హం.

బ్యాలెట్ పేపర్లు, వీడియోలతో సహా ఈ ఎన్నిక సంబంధించిన అన్ని రికార్డులనూ భద్రపర్చాలని, వాటన్నింటినీ పంజాబ్ - హర్యానా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్కు అందజేయాలి అని ధర్మాసనం అదేశించడాన్ని ప్రత్యేకంగా గమనిం చవచ్చు. ఒక రకంగా చెప్పాలంటే ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనిల్ మాసీ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేశారు అని చాలా స్పష్టంగా విదితమవుతుంది. ఈ మొత్తం ఎన్నికల వ్యవహారంలో 'ప్రజాస్వామ్య హత్య' కేసులో వెనుక నుండి బలంగా పని చేసిన వారు తప్పకుండా ఉండి ఉంటారు అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. అంతిమంగా చండీగఢ్ మేయర్ ఎన్నికల వ్యవహార తీరుపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు అనునిత్యం సత్యం, న్యాయం, ధర్మం అని ప్రవచనాలు వల్లించే భారతీయ జనతా పార్టీకి చెంపపెట్టుగా పేర్కొనవచ్చు. ఏది ఏమైననూ ఎన్నికల కమీషన్ ఇలాంటి ప్రజాస్వామ్య హత్యా ఘటనలు పునరావృతం కాకుండా కఠిన మార్గదర్శకాలు అమలుపరుస్తూ సజావుగా ఎన్నికల ప్రక్రియని నిర్వహించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం తప్పకుండా ఉంది.



**జేజేసీపీ బాబూరావు**
రీసెర్చ్ స్కాలర్,
9493319690

# హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర మంత్రులు

- అభివృద్ధి అంటే ఉత్తమ్ తోటే సాధ్యం
- మంత్రి ఉత్తమ్ కి ఘన సన్మానం
- టి.పి.సి.సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా



**హుజూర్ నగర్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):**
హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రి 100 పడకల హాస్పిటల్ ను సందర్శించిన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనరసింహ, తుమ్మల నాగేశ్వర రావు లు హాస్పిటల్ ను పరిశీలన చేసి సంబంధించిన శాఖ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. హుజూర్ నగర్ 100 పడకల హాస్పిటల్ ను సందర్శించడానికి వచ్చిన రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని బొకేలతో, శాలువాలతో టి.పి.సి.సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రులకు స్వాగతం పలుకుతూ హాస్పటల్లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతో వంద పడకల హాస్పిటల్ అభివృద్ధి చేస్తానని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంత్రి ఉత్తమ్ నాయకత్వంలో హుజూర్ నగర్ లో ఉన్న రైతులకు అండగా ఉంటామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదవాళ్లకు అండగా ఎల్లప్పుడు ఉంటదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంఏ అబ్దుల్ మజీద్, సమ్మెట సుబ్బరాజు, కోల మట్టయ్య, బంటు సైదులు, జింజిరాల సైదులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సన్మానించిన వారిలో ఉన్నారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి తీర్థాల జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మంజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7(జనంసాక్షి) :**
జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో తీర్థాల జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్చి 7 నుండి 11 వరకు 5 రోజులపాటు తీర్థాల జాతర జరుగనున్నట్లు తెలిపారు. సుమారు 5 నుండి 6 లక్షల మంది భక్తులు జాతరకు రానున్నట్లు అంచనా ఉందన్నారు. గతం కంటే గొప్పగా జాతర జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుద్ధ్య పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ శివారులో పార్కింగ్ కు శుభ్రం చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరిపోను ఉన్నట్లు, అదనంగా అవసరానికి త్రాగునీరు నిల్వచేస్తామన్నారు. త్రాగునీరు క్లోరినేషన్ చేయనున్నట్లు, పరీక్షలు చేపట్టి, సురక్షిత త్రాగునీరు అందించనున్నట్లు తెలిపారు.లీకేజీలు నియం త్రించాలన్నారు. స్నానాలకు నదిలో నీటికి చెక్ డ్యామ్ నుండి పంపే ఏర్పాటు చేయా లన్నారు. జాతరకు వచ్చే రహదారుల ప్యాచ్ వర్క్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాతరకు ఆర్టీసీ నుండి 28 బస్సులు నడుపనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బస్సులు, ట్రిప్పులు పెంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవస్థానం భూమికి ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, పెద్ద పెద్ద మొక్కలు నాటాలని, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్థలం ఒక్క అంగుళం వదలకూడదని మంత్రి అన్నారు. కామంచికల్ వద్ద 125 మీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. పల్లెగూడెం, గొల్లపాడు రోడ్డు నిర్మాణానికి సర్వే చేసి, ఖర్చు ప్రతిపాదనలు సమర్పించా లన్నారు. కళ్యాణ మండపం బ్రహ్మాండంగా కట్టుకుందామని ఆయన అన్నారు. 90కెఎల్ ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నదికి కరకట్ట వదిలి, డబుల్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించా లన్నారు. ఈ సమీక్ష లో జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, రూరల్ ఎసిపి బస్వారెడ్డి, పీఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, మత్స్య శాఖ ఏడి ఆంజనేయ స్వామి, దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ గౌరీశంకర్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో కెమిస్ట్ & డ్రగ్గిస్ట్స్ యజమానులతో సమావేశం

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్గొండటౌన్, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):**
ఎటువంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా అలవాటు ఫార్మింగ్ డ్రగ్స్ విక్రయిస్తున్నందున, ఇటీవల ఒక మెడికల్ షాప్ పైన కేసు పెట్టడం జరిగిందనీ, ఎటువంటి మెడికల్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగించే టాబ్లెట్స్, ఇంజెక్షన్లు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కెమిస్ట్ %డ% డ్రగ్గిస్ట్స్ యజమానుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి మెడికల్ షాప్ యజమానులు సంబంధిత నార్కోటిక్ డ్రగ్స్ విక్రయించుటకు నియమనిబంధనల ప్రకారం లైసెన్స్ ఉండాలని లైసెన్స్ ప్రకారమే మందులు విక్రయించాలని తెలిపారు.ఎలాగైతే షెడ్యూల్ ప్రకారం సంబంధిత లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే సంబంధిత మందులు విక్రయించాలని అన్నారు. ఏవరైన డ్రగ్ లైసెన్స్ లేకుండా ఔషధాలను విక్రయించిస్తే స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. 18(సి) ప్రకారం డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940లోని సెక్షన్ 27(బి)(%ఆ%) ప్రకారం సంబం ధిత లైసెన్స్ ప్రకారం బిల్ నంబర్,డాక్టర్ పేరు, వినియోగదారుని పేరు డ్రగ్ పేరు, అన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలి లేని యడల శిక్షారులు అవుతారని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు నిబంధన ప్రకారం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోలర్ దాసు,సిఐలు రుద్వీర్కుమార్,శ్రీను,కెమిస్ట్ , డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేంకటపతి మరియు మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ కలిసిన ఎమ్మెల్యే రామారావు పటేల్

## జాతీయ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి





**భైంసా ఫిబ్రవరి 07 జనంసాక్షి:**
నిర్మల్ జిల్లా ముధోల్. నియోజకవర్గ అభివృద్ధి కొరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కారిని కలిసిన ఎమ్మెల్యే రామారావు పటేల్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కారిని ఢిల్లీలో బుధవారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్. జాతీయ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరారు. కేంద్ర మంత్రిని శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కొండమల్లేపల్లిలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి ఫిబ్రవరి 7 జనంసాక్షి :**
శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ఏ-1 ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను బుధవారం మండల కేంద్రంలోని సంత గ్రౌండ్ లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి లతో కలిసి ఘనంగా ప్రారంభించారు అనంతరం సరదాగా కాసేపు యువకులతో కలిసి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని ఏర్పరుస్తాయని క్రీడలు స్నేహపూర్వకంగా ఆడాలని క్రీడా స్ఫూర్తిలో భాగంగా గెలుపొందినా ఓటమి చెందినా కలిసుండాలని క్రీడాకాలకు సూచించారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న టీంలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎం.ఏ.సిరాజ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి ఎంపిటిసిలు లక్కిదాస్ నాయక్ జగన్ నాయక్ సుమలత భాస్కర్ ఖైసర్ ఖాన్ నీలం శ్రీనివాస్ యాదవ్ కోట్ల జగదీష్ గంధం సురేష్ మంగ్యనాయక్ కొర్ర రవినాయక్ శంకర్ నాయక్ నాగరాజ్ నాయక్ లాలు నాయక్ వర్త్య వెంకటేష్ నాయక్ కృష్ణ సురేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఐటీ శాఖామంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలను అమలు చేయండి

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌కు కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ వినతి




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 07 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం సమీక్షించిన పలు అంశాలకు సంబంధించి ప్రణాళి కలు సిద్ధం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాళిదాసు జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు స్నేహ శబరీష్ ను కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కార్యక్రమాలపై బుధవారం జగదీశ్వర్ గౌడ్ చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అర్హులైన నిరుపేదలకు అందేలా, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా ప్రతి ప్రభుత్వ అధికారి కృషి చేయాలని, అప్పుడే వారి జవాబు దారీతనం ప్రజల ముందు సాక్షాత్కరిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనను కొనసాగిస్తుందని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని నిరుపేద వర్గాలకు బాసటగా నిలవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పునరుద్ఘాటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అందేలా నియోజకవర్గం పరిధి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త నిజాయితీగా కృషి చేయాలని జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. 6 గ్యారెంటీ ల హామీ పథకాన్ని అమలు చేసే దిశగా ముందడుగు వేస్తున్న ప్రభుత్వం ఇందులో భాగంగా ఇప్పటికే పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుండడంతోపాటు త్వరలోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా 5 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, అర్హులైన నిరుపేదలందరికీ 200 యూనిట్ల వినియోగం వరకు ఉచిత విద్యుత్తు పథకాలను ప్రవేశపెట్టబోతుందన్నారు. ఇక ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీల లో భాగంగా మిగిలిన అన్ని పథకాలను వంద రోజులలోపు ప్రజలకు అందించేలా ప్రజా పాలన కొనసాగుతుందని జగదీశ్వర్ గౌడ్ ధీమాను వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద వర్గాల అభ్యున్నతికి విస్తృతమైన సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు నియోజకవర్గ స్థాయిలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని ఆయన హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..




# ఎన్నికల సర్వేలకు కేరాఫ్ "జనంసాక్షి"

- నిజాలను నిర్భయంగా రాయడంలో "జనంసాక్షి" కీలక పాత్ర
- క్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి ఫిబ్రవరి 07 (జనంసాక్షి):**
ఎన్నికల సర్వేలకు కేరాఫ్ గా నిలుస్తూ నిజాలను నిర్భయంగా రాయడంలో జనం సాక్షి పత్రిక కీలకపాత్ర పోషిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు ఎఫ్ఎసిఎస్ బ్యాంకు చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, (జనంసాక్షి) పాలకుర్తి నియోజకవర్గ రిపోర్టర్ సలేంద్ర సోమన్న లతో కలిసి జనం సాక్షి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాయడంలో ముందుంటూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జనం సాక్షి పత్రిక పనిచేస్తుందని అన్నారు, కరోనా విపత్కర పరిస్థితుల్లో పేపర్ పేజీలు పెంచి, ప్రత్యేక కథనాలు ప్రచురించిందని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా ద్వారా కృషి చేస్తూ, ఎన్నికల సర్వేలకు కేరాఫ్ గా ఉంటూ, ముందుగా తుది ఫలితాలను ప్రకటిస్తుందని గుర్తు చేశారు, జనం నాడీ పట్టడంలో జనం సాక్షి పత్రిక ముందుంటుందని కొనియాడారు, రాబోయే రోజుల్లో జనంసాక్షి దినపత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు, నాయకులు మాచర్ల ఎల్లయ్య, చిలువేరి పెంటయ్య, కడుదుల కర్ణాకర్ రెడ్డి, ఎడవెల్లి కృష్ణ, బాలు నాయక్, కటారి పాపారావు, ఎండి అబ్బా సాలి, ఎండి వహీద్, పోశాల వెంకన్న, శ్రీపాల్,గణపురం సురేష్, సురేష్ నాయక్, వెంకట్ నాయక్, దొంతమల్ల గణేష్, మామిండ్ల శోభన్ బాబు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలి

- మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్..



**తుంగతుర్తి ఫిబ్రవరి 7 (జనంసాక్షి):**
వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుంటూ గెలుపే లక్ష్యంగా గులాబీ పార్టీ శ్రేణులు పనిచేయాలని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ లు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో భువనగిరి పార్లమెంటు పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందని కార్యకర్తలు కృంగిపోవద్దని ఓటమి గెలుపునకు పునాది అని అన్నారు.రానున్న లోక్ సభ,స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు ఐక్యంగా ఉండి భారత రాష్ట్ర సమితి సత్తా ఏమిటో తెలియజేయాలని అన్నారు. అమలుకు సాధ్యం కానీ హామీలతో కల్లబొల్లి మాటలు చెప్పి,గారడి చేసి ప్రజలను మభ్యపరిచి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని అన్నారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే తమపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం అహర్నిశలు కృషిచేసిన కేసిఆర్ ను ఇష్టానురీతిగా అసభ్యంగా మాటలతో దూషణలకు దిగుతున్నారని అన్నారు.కెసిఆర్ తెలంగాణ సాధించిన వ్యక్తిగా ఓడిన గెలిచిన రాష్ట్ర సంక్షేమమే తన ఆత్మగా జీవిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగితే ప్రజల మధ్య ప్రాణం విడుస్తా తప్ప వెనుకడుగు వేసేది లేదని భీష్మించి కూర్చున్నాడని అన్నారు.జిల్లాకు చెందిన మంత్రులు సైతం అధికార దాహంతో వ్యవహరిస్తూ ఉన్నారని మండిపడ్డారు.రైతులకు రుణమాఫీ చేస్తామని,పెన్షన్లు 4000 వరకు పెంచుతామని చెప్పి ఇంతవరకు వాటిని అమలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు తాము వెంటపడి వారిని నిలదీస్తామని అన్నారు.అధికారం ఎప్పటికీ ఎవరికీ శాశ్వతం కాదని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ వారు గుర్తు చేసుకోవాలని సూచించారు. మోసాన్ని మోసంతోనే జయించాలని, సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు తీవ్ర వ్యతిరేకత భావం ఏర్పడిందని,ఇది పోరాటాల గడ్డ అని రాష్ట్రంలో ఇకనుండి వచ్చే ప్రతి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ సైనికులు పనిచేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో భువనగిరి ఖిల్లా పై గులాబీ జెండా ఎగురవేయాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో అక్కడక్కడ కొన్ని పొరపాట్లు జరిగిన వాటిని సరి చేసుకుంటూ ముందుకు పోయినప్పుడే మనం అనుకున్న స్థానాన్ని చేరవచ్చునారు.తమ పార్టీ అధికారంలోకి రాలేదని ఎవరు అధైర్య పడవద్దని తాము కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు యాదాద్రి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,రాష్ట్ర మాజీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఒంటెద్దు నరసింహారెడ్డి,రాష్ట్ర మాజీ ఆయిల్ షెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి,గుజ్జ యుగంధర్ రావు,ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్,జడ్పిటిసి దావుల వీరప్రసాద్,కందాల దామోదర్ రెడ్డి తో పాటు వివిధ మండలాల ఎంపీపీలు జడ్పిటిసిలు. పిఏసిఎస్ చైర్మన్లు. రైతు బందు సమితి కోఆర్డినేటర్లు మాజీ సర్పంచులు .ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ ఫిబ్రవరి 07 (జనంసాక్షి)**

పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మాగనూర్ మండల కేంద్రం లోని యంపిడిఒ కార్యాలయంలో 44 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లబ్దిదారులకు అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచులకు పెళ్లిళ్లు చేసుకున్న ఆ ఇంటిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెళ్లి అయిన అనంతరం ఆ ఇంటి యజమాని తల్లిదండ్రు లకు నేరుగా చెక్క రూపంలో లక్ష 1,16 రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రూపొందించిన ప్రకారం త్వరలోనే కల్యాణ లక్ష్మి కానుకగా తులం బంగారం, లక్ష రూపాయలను ఆడపడుచుల పెళ్లి పందిరిలోనే అందించే కార్యక్రమం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ పథకా లను అరులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొన్నారు.



## జామా మసీదు కార్యదర్శిని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 07 (జనం సాక్షి)**

ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న మహమూద్. అబ్జలుద్దిన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శిం చారు. ఆరోగ్య పరిస్థితి తెలుసు కొని పలు సూచనలు చేశారు. త్వరగా కోలుకోవాలని కోరారు.మాజి మంత్రి నిరంజన్ రెడ్డి వెంట పి.రమేష్ గౌడ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, నీలస్వామి, సయ్యద్ జమేల్, జోహెబ్, చిట్యాల రాము, మంద రాము, పాషా, రాజోలి నిరంజన్, రమేష్ ఉన్నారు.

## సర్వసభ్య సమావేశానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఆర్సీ ఫిబ్రవరి 7(జనంసాక్షి):**



ప్రతి శాఖ మండల స్థాయి అధికారి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా హాజరై సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం నాగర్ కర్నూల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ఆయనను సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల కోసం ప్రవేశ పెడుతూ ముందుకు సాగుతుంటే సమీక్ష సమావేశానికి హాజరు కాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అని మండిపడ్డారు. వచ్చే సమావేశానికి తప్పనిసరిగా అధికారులు అంతా హాజరు అయ్యే విధంగా ముందస్తుగానే సమాచారం ఇవ్వాలని ఎంపీడీవో కు సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిందే

# కేసీఆర్..!

- కమిషన్లకు కక్కుర్తి పడి రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ అన్యాయం చేశారు
- తెలంగాణకు రావలసిన 551 టీఎంసీల వాటా 299 టీఎంసీలకు తగ్గడానికి కారణం కెసిఅరే
- రాయలసీమ లిఫ్ట్ టెండర్లు పూర్తయ్యేదాకా అపెక్స్ భేటీకి కేసీఆర్ ఎందుకు రాలేదు
- మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కృష్ణ రివర్ మేనేజ్మెంట్‌కు ప్రాజెక్టుల అప్పగింతపై బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే (జిఎంఆర్) మాట్లాడుతూ కమీషన్లకు కక్కుర్తిపడి కేసీఆర్ నీటి వాటాల్లో రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, విద్యుత్ రంగంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన దోపిడీ ఒక్కొక్కటిగా బయటపడుతుండడంతో వారి దోపిడి లను పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డుకు ప్రాజెక్టులు ఇవ్వ దానికి తాము ఒప్పుకోలేదన్నారు. తెలంగాణకు నీటి కేటాయి ంపుల్లో మోసం చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని , కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు ఇచ్చేందుకు అంగీకరించిది కూడా బిఆర్ఎస్ పార్టీ అని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 60 ఏండ్లు కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయం కన్నా పదేండ్ల కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగిందని గణాం కాలతో సహా ఎమ్మెల్యే జిఎంఆర్ వివరించారు. కేసీఆర్ అసమర్థతతోనే కృష్ణా జలాలలో తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని, సహజ న్యాయసూత్రాలు, పరీవాహక ప్రాంతం, కరువు ప్రభావ ప్రాంతం ఇలా ఏ ప్రాతిపదిక తీసుకున్న ఉమ్మడి రాష్ట్రానికి కి కేటాయించిన 811 టీఎం సీల్లో తెలంగాణకు వాటాగా 551 టీఎంసీలు, ఏపీ కి 260 టీఎంసీల నికర జలాలు దక్కాల్సి ఉండగా , అందుకు విరు ద్ధంగా ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు ఇచ్చేలా 2015లో చేసుకున్న ఒప్పందంపై అప్పటి కేసీఆర్ ప్రభుత్వం సంతకం చేసిందన్నారు. దీంతో నీటి కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్ర ముఖ్యమంత్రి జగన్‌తో కుమ్మక్కై కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రకు తాకట్టు పెట్టా రని ఎమ్మెల్యే జిఎంఆర్ వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులు అప్పగించినట్లు టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకొని తెలంగాణ ప్రజలకు నిజాలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు, ముఖ్యమంత్రి , ఇరిగేషన్?శాఖ మంత్రిగా కేసీఆర్ 2023 -24 బడ్జెట్?ప్రతిపాదనల్లోనే కేఆర్ఎంబీ కి శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు అప్పగిస్తున్నట్లు ప్రతిపాదిస్తూ బోర్డు నిర్వహణకు, వన్‌టైం సీడ్‌మనీ కింద 200 కోట్లు కేటాయించారని ఎమ్మెల్యే జియంఆర్ ఆరోపించారు. కేఆర్ఎంబీకి నిధులు ఇస్తూ బడ్జెట్ కేటాయించిన దస్తావేజులను మీడియా ప్రతినిధులకు చూయించారు. కేసీఆర్, జగన్ ప్రగతి భవన్‌లో ఏకాంతంగా మాట్లాడుకున్న తర్వాతనే రాయలసీమ ఎత్తిపోతలకు బీజం పడి, తెలంగాణకు కృష్ణా నది నుంచి గ్రావిటీ ద్వారా వచ్చే 8 టీఎంసీలను రాయలసీమకు మళ్లించేలా ఇద్దరు కలిసి కుట్ర చేసి, తెలంగాణకు కెసిఆర్ అన్యాయం చేశారని జిఎంఆర్ తెలిపారు. 2020 జనవరిలో కేసీఆర్, జగన్ సమావేశమైతే అదే ఏడాది మే నెలలో శ్రీశైలం నుంచి రోజుకు 8 టీఎంసీలు తరలించే విధంగా రాయలసీమ ఎత్తిపోతలకు ఏపీ ప్రభుత్వం జీవో ఇచ్చిందని, కేంద్రం అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పిలిచినా ఆ ప్రాజెక్టు టెండర్ల ప్రక్రి య పూర్తయ్యే దాకా వెళ్లకుండా జగన్‌కు కేసీఆర్ సహకరి ంచారని ఆయన ఆరోపించారు. ఈ కారణంగా ఏపీ ప్రభు త్వం పనులు చేసుకుంటూ పోయిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణలో న్యాయంగా దక్కాల్సిన కృష్ణా నీటి వాటా దక్కకుండా చేసిందే కేసీఆర్ ప్రభుత్వమని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్ర కుమార్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సిజె బెన్హర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ కాంత్ రెడ్డి, అంజల్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఫాహిం తదితరులు పాల్గొన్నారు.

# చదువుకుంటేనే భవిష్యత్తు..!

- పదవ తరగతి ఫలితాలలో మహబూబ్ నగర్‌ను మొదటి స్థానంలో నిలుపాలి
- వార్త పత్రికలు చదివితే ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలుస్తోంది
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

విద్యార్థులు బాల్యం నుండే చదువుపై దృష్టి పెట్టి మంచిగా చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం హన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'విద్యా యాత్ర'లో భాగంగా ఎమ్మెల్యే ఆత్మీయ కానుక 2డి/3డి డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు, తల్లిదండ్రుల సమక్షంలో డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరి యల్స్‌ను ఆవిష్కరించి అందజేశారు. ఈ మెటీ రియల్ ఉపయోగాలు వినియోగించే విధా నాన్ని స్వయంగా ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలలు కనండి వాటి సహకారం కోసం శ్రమించండి అంటూ ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా చదు వులు చదవండని విద్యార్థులకు సూచించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, ఉన్న ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, భవిష్యత్తులో మీరు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకా ంక్షించారు. మహబూబ్ నగర్ విద్యలో, క్రీడలో మొదటి స్థానంలో నిలుపేవిధంగా విద్యార్థులు కృషి చేయాలని, అందుకు ఉపాధ్యాయులు, డిఇఓ సరియైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీ అవసరమని, అందువల్ల పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు కోసం ఒక లక్ష రూపాయలు ఫండ్ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా వార్తా పత్రికలు చదువాలని, ప్రపంచంలో ఏమి జరుగు తుందో తెలుస్తుందన్నారు. పాఠశాలల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. హన్వాడ మండల ంలోని ఎనిమిది పాఠశాలల్లో చదువుతున్న 265 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరి యల్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీని వాస్ రెడ్డిని హన్వాడ మండల పాఠశాలల తరుపున ఘనంగా సన్మానించారు. అంతకు ముందు పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా ఏర్పాటు చేసిన బోరు మోటారును డిఇఓ రవీందర్ మరియు హన్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పద్మావతి గారితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ యాదయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, హన్వాడ మండల ఎంఎ పి బాల్ రాజ్, మండల తహశీల్దార్ కిష్టానాయక్, ఎంపి డిఓ ధనుంజయ్ గౌడ్, జడ్పిటిసి విజయ నిర్మల, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు టంకర కృష్ణయ్య, యం.ఇ.ఒ రాజు నాయక్ మరియు సెక్టోరియల్ ఆఫీసర్స్ బాలు యాదవ్, శ్రీనివాసులు సల్లోన్ని పల్లి, హన్వాడ (ఉ), జెడ్పిహె చ్ఎస్ కొత్తపేట, జెడ్పిహెచ్ఎస్ టంకర చిన్న దర్పల్లి ఉన్నత పాఠశాల జిహెచ్ఎంలు, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్.



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 8(జనం సాక్షి):**

చేతివృత్తులు, కులవృత్తుల వారికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై సంబ ంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంప్రదాయ వృత్తులకు చెందిన కులవృత్తులు, కళాకారులు మరియు హస్తకళాకారులు విశ్వకర్మ, దోభీ, నాయిని బ్రాహ్మణ, కుమ్మరి, శిల్పులు, స్వర్ణకారులు, వడ్డెర, మేర, మేదరి, ఉప్పరి, మోచి, మొదలకు చేతివృత్తులవారు మరియు కళాకారులకు పరికరాల కోసం సహాకారన్ని అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలో ఈ వృత్తులపై జీవిస్తున్న వారికి పియం విశ్వకర్మ యోజన పథకం ద్వారా అర్హులైన వారికి సర్టిఫికెట్, ఐడి కార్డు తో పాటు పారిశ్రామిక పనిముట్లు( ట్రైనింగ్ టూల్ కిట్) కొనుగోలు కొరకు 15వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎమ్మెస్ యం ఈ శ్రీనివాసరావు, జి యం ఇండస్ట్రీస్ రవి కిరణ్, జెడ్పిసిఓ ఉష జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, కామన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ శివ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలంలో డీకే అరుణ పర్యటన



**కొత్తపల్లి ఫిబ్రవరి 7 జనం సాక్షి**

కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత గ్రామంలో బుధవారం రోజు జాతీయ బీజేపీ పార్టీ ఉపాధ్యక్షురాలు మరియు మాజీ మంత్రి డీకే అరుణ పర్యటించారు, అదేవిధంగా అదే గ్రామంలో ఉన్నటువంటి కొత్తపల్లి మండల్ బీజేపీ పార్టీ జనరల్ సెక్రటరీ రవి గౌడ్ వాళ్ళ నివాసనికి వెళ్లి వాళ్ళ నాన్నగారు అనారోగ్యంతో ఉండడంతో ఆయన ఆరోగ్యం విషయాలు తెలుసుకొని పరామర్శించారు, అనంతరం డీకే అరుణకి శాలువాతో సన్మాంచడం జరిగింది ,ఇందులో నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు మదన్, కొత్తపల్లి మండల్ అధ్యక్షులు సుధాకర్ రెడీ, బీజేవైఎం అధ్యక్షులు తిరుపతి రెడ్డి,జెనరల్ సెక్రటరీ శేఖర్, మండల్ సోషల్ మీడియా ఇంచార్జి కుమ్మరి వెంకటేష్, తదితర సీనియర్ నాయకులు ఉన్నారు



## ఉద్యోగులా.. అధికార పార్టీ కార్యకర్తలా?

### బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ పతాకాలపై సమీక్ష చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అసలు ఈ అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా లేక ప్రభుత్వ ఉద్యోగులా అని ప్రశ్నించారు.ప్రజా పాలన పేరుతో పార్టీ కార్యాలయాల్లో సమీక్షలు నిర్వహించడమేంటనీ అన్నారు.ఎమ్మెల్యే పర్ణికారెడ్డి రాజకీయ పార్టీ కార్యాలయంలో సమీక్షకు హాజరైన ప్రభుత్వ ఉద్యోగులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఎస్పీ డిమాండ్ చేస్తోందని అన్నారు. ఈ విధానంతో ప్రజలకు న్యాయం జరగక పోగా పార్టీ కార్యకర్తలు లబ్దిపొంది ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

## నిలువురాళ్లు విద్యామాస పత్రిక విద్యార్థులకు వరం

### విద్యాశాఖ కృషి అభినందనీయం

### ఎమ్మెల్యేలు చిట్టెం,వాకిటి



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నిలువురాళ్లు విద్యామాస పత్రిక విద్యార్థులకు వరమని పత్రికను రూపొందించిన విద్యాశాఖ ను నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అభినందించారు.బుధవారం నారాయణపేట జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు, విద్యా ప్రగతి స్ఫూర్తిదాయక కథనాల మాసపత్రిక నిలువురాళ్లు ప్రతిని ఎమ్మెల్యేలు చిట్టెం పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి లకు జిల్లా ఏఎంఓ విద్యాసాగర్, ఎస్.ఓలు నాగార్జున రెడ్డి, శ్రీనివాసులు సీఎంఓ రాజేందర్ అందజేశారు. ఈ సందర్భంగా చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ, విద్యాభివృద్ధికి తాను ఎల్లపుడు ముందుంటానని, చిన్నారులతో మాట్లాడడం ఉపధాయ్యులను ప్రోత్సహించేలా వారి ఉత్తమ పద్ధతులను జిల్లా అంతటా తెలియజేసే పత్రికను తీసుకువచ్చిన విద్యాశాఖను అభినందించారు. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. విద్యకు తన నిధులల్లో 35శాతం కేటాయిస్తానని, స్థానిక ముడుమాల్ నిలువురాళ్ళ ఖ్యాతిని అందరికి తెలియజేసేలా మౌలిక సదుపా యాలను కల్పిస్తానని, విద్యార్థు లకు,పాఠశాలభివృద్ధికి ఎల్లపుడు సహాయం అందిస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారి మన జిల్లా నుండి విద్య మాస పత్రిక వెలువడడం అభినందని యం అన్నారు. ఉపాధ్యాయులు తాము పాఠశాలలో కనబరచిన విద్యార్థుల సృజనాత్మకత,ఉత్తమ కార్యక్రమాల అంశాలను పేర్కొంటూ రూపొందుతున్న ఈ పత్రిక అభినందనీయమని, ఈ మాస పత్రికలో జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయులందరూ స్పందించి తమ రచనలను, అమూల్యమైన సూచనలను అందజేస్తూ మాసపత్రికను ప్రతినెల విజయవంతం చేయాలని కోరారు.అదే విధంగా మాసపత్రిక రచనకు కృషి చేసిన డిఆర్పి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా విద్యాశాఖ నుండి నిలువురాళ్లు పేరుతో వెలువ డుతున్న ఈ విద్యా ప్రగతి సంచిక జిల్లాలో ఉన్నటువంటి 672 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలకు దాతల సహకారంతో ఉచితంగా అందించబడుతుంది. ఈ సంచికలో పాఠశాల యొక్క అభివృద్ధి, బాల బాలికల మానసిక వికాసం కొరకు అంశాలు, పాఠశాలలో జరుగుతున్నటువంటి ముఖ్యమైన దినోత్సవాలు, సులభతరమైనటు వంటి బోధన వ్యూహాలు, ఉత్తమ ఫలితాల పాఠశాల వివరాలు, పిల్లల సృజనాత్మక అంశాలు,సూక్తులు క్విజ్ తదితర అంశాలను పొందుపరిచి ప్రతినెల ఈ మాసపత్రికను పాఠశాలలకు చేరవేస్తా మని సంపాదకులు ఏఎంఓ విద్యాసాగర్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఎంఓ రాజేంద్ర కుమార్, ఎస్ఓలు నాగార్జున రెడ్డి శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడల అధికారి శెట్టి వెంకటేష్ ,జిల్లా రిసోర్స్ పర్సన్స్ నరేందర్,రాఘవేంద్ర, శ్రీనివాస్, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి , అపర్ణలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య వారోత్సవాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

### ఎంపీడీవో కథలప్ప

### పారిశుద్ధ్య వారోత్సవాల్లో గ్రామసభ నిర్వహణ

**వీపనగండ్ల, ఫిబ్రవరి 8 ( జనం సాక్షి.)**



వీపనగండ్ల మండల పరిధిలోని మండల ప్రజా అభివృద్ధి కార్యాలయంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహించాలని ఎంపీడీవో కథలప్ప ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఈ నెల ఏడవ తారీఖు నుండ 14 వ తారీకు వరకు పరిశుభ్రత పైన వారోత్సవాల నిర్వహణ పైన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ప్రజలు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా తమ ఇంటితో పాటు ఇంటి చుట్టూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ బాధ్యతతో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని, దోమల లేకపోవడంతో ఎలాంటి అనారోగ్యం పాలు కావడానికి అవకాశం లేదని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వారోత్సవాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామ సభ నిర్వహణ తర్వాత ఎంపీడీవో కథలప్ప, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్ పశు వైద్యశాల పక్కనున్న శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాపల సాయిబాబా, వార్డ్ నెంబర్ నారాయణ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## గిరివికాసం పథకం అమలుకు

# ప్రత్యేక చర్యలు చేపట్టాలి..

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** జిల్లాలో గిరివికాసం పథకం అమలుకు ప్రత్యేకచర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో గిరి వికాసం పథకం అమలుపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో గిరి వికాసం పథకం అమలులో భాగంగా గిరిజన రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధిం చేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సాగు నీటివసతి లేని ఐదు ఎకరాలు కలిగిన గిరిజన రైతులకు ప్రభుత్వం బోరుబావులు, విద్యుత్ మోటార్లను మంజూరు చేస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో ఈ పథకం ద్వారా 85 మంది రైతులకు బోరుబావులు, విద్యుత్ మోటార్లు మం జూరు చేయడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతాల రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ మంది రైతులు లబ్ధి పొందేలా అధికారులు కృషి చేయా లని సూచించారు. కోటి 88 లక్షల నిధులు మంజూరు కాగా మొత్తం 534 ఎకరాల్లో గిరి వికాస పథకం అమలకు శ్రీకారం చుట్టామని 216 లబ్ధిదారులకు ఒక కోటి 32 లక్షల రూపాయల ఖర్చుచేసి రైతుల పోలాలకు బోర్లు వేయించడం, బార్లు తవ్వించడం చేశామని. ఇంకను మిగిలి ఉన్న 30 లక్షల నిధులతో బోర్లు ఉన్న రైతులకు విద్యుత సౌకర్యం కల్పిస్తూ గిరిజన రైతులకు ప్రయోజనం చేకూర్చడం జరుగుతున్నదని, మొక్కలు, స్టంప్‌లు, బండరాళ్లు మొదలైన వాటిని తొలగించడం ద్వారా బంజరు భూములను సాగు భూములుగా మార్చాలని అన్నారు. రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ. అర్పణ, డి ఆర్ డి ఓ పి డి సంపత్ రావు ట్రాన్స్ కో ఎస్సీ మధుసూదన్ ,గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, ఎఫ్ ఆర్ ఓ రవి కిరణ్ గ్రౌండ్ వాటర్ హైడ్రాలజిస్ట్ రవి డి ఆర్ డి ఎ టెక్నికల్ విభాగం అధికారి సురేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం

### అందుతుందని ప్రజల్లో నమ్మకం రావాలి : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మంజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కలగాలని, ఈ దిశగా మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. మంత్రి పర్యటనలో, రూ. 20 లక్షల వ్యయంతో తీర్థాల గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖాన, రూ. 20 లక్షల వ్యయంతో ఆరెకోడు తండా గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనం, రూ. 20 లక్షల వ్యయంతో గుదిమళ్ళ గ్రామ పంచాయతీలో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్థరాత్రి వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందుతుందని ప్రజల్లో నమ్మకం రావాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండాలని, కావాల్సిన వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. ప్రజలను కాపాడుకునే బాధ్యత ఉందని ఆయన అన్నారు. అభయహస్తం క్రింద 6 గ్యారంటీలు వంద రోజుల్లో ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ క్రింద వైద్య ఖర్చు రూ. 10 లక్షలకు పరిమితి పెంపు అమలు చేశామన్నారు. త్వరలో మరో 2 కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు, హామీ మేరకు మిగతా కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎన్ని అవాంతరాలు వచ్చిన, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా 6 గ్యారంటీలను లబ్ధి దారుల గుమ్మానికి పంపించే బాధ్యత చేపడతామన్నారు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, మహిళలకు రూ. 2,500 పెన్షన్, రూ. 500 లకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చామని, ఇచ్చిన తెలంగాణ ను కాపాడుకుంటామని మంత్రి అన్నారు. అనంతరం మంత్రి పెద్ద వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. పాఠశాల విద్యార్థినులు స్వాగత నృత్య గేయంతో మంత్రికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి, పాఠశాల కాంపౌండ్ ను త్వరలో నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే, పిల్లల తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. మన పిల్లలకు ఎలా చదివించాలని తపన పడతామో, అలాగే పాఠశాల విద్యార్థులను చదివించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు నియోజకవర్గం మొత్తంగా ఒకే కార్యాచరణ చేసి, సురక్షితమైన త్రాగునీరు అందించుటకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, పీఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, తహసీల్దార్ రామకృష్ణ, మండల విద్యాధికారి శ్యాంసన్, ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు గోడల మద్యే దేశ భవిష్యత్తు నిర్మాణం

### ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

**ఖానాపూర్ ఫిబ్రవరి 07 (జనంసాక్షి)** నాలుగు గోడల మద్యే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైన అంశమని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని మస్కాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆయనను పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థి దశ నుండే లక్ష్యంపై ఎక్కు పెట్టి ఇష్టపడి చదవాలన్నారు. చదువును కష్టంగా భావిస్తే భవిష్యత్తులో రాణించలేమన్న విషయాన్ని విద్యార్థిని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి భవిష్యత్తు విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. విద్యను అభ్యసించుటలో ప్రమాణాలు ఎంతో అవసరమని అలాంటి భవిష్యత్తు సూచికలతో కూడిన ప్రమాణాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించాలన్నారు. జిల్లా పరిషత్తు పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాబోవు రోజుల్లో తెలంగాణలోనే మొదటి ర్యాంకు సాధించాలన్నారు. పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని వారికి తన చేతుల మీదుగా సన్మానం చేస్తానని ఈ సందర్భంగా చెప్పారు. ప్రభుత్వం విద్యారంగంలో అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఎలాంటి లోటుపాట్లు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయ బృందానికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనకేని దయానంద్, మస్కాపూర్ మాజీ ఉపసర్పంచ్ సాగర్, సుర్జాపూర్ ఎంపీటీసీ శంకర్, ఖానాపూర్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రాజూర సత్యం, మేడంపెల్లి మాజీ సర్పంచ్ రాజు, మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మాజీ మండల కో ఆప్షన్ అబ్దుల్ మాజిద్, నాయకులు జహీర్, శీను, మస్కాపూర్ ప్రత్యేక అధికారి దీప్తి, పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 07, (జనంసాక్షి) :** అధికారులు, వివిధ శాఖల అధికారులు ఒకరికోకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేం దుకు కృషిచేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో రైతువేదిక కార్యాలయంలో అర్డిఓ రామ్మూర్తి అధ్యక్షత న పంచాయతీరాజ్,గ్రామ పంచాయతి స్పెషల్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యంఎల్ఏ కడియం శ్రీహరి మాట్లాడుతూ ఘనపూర్ మండల కేంద్రంలో సైడు కాల్వలు ఆపరిశు భ్రంగా ఉన్నాయని, ఫ్లై ఓవర్ బ్రిడ్జిక్రింద చట్ట విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలను ఆపివేయలని, నాణ్యతగల డివైడర్ లను,సెంటర్ లైటింగ్ లను ఏర్పాటు చేయాలని, వాటి ప్రతిపాదనలు తయారుచేయాల న్నారు. అంబెద్కర్ విగ్రహం నుండి శివునిపల్లికి వెళ్లే దారి పూర్తిగాదెబ్బతిన్నది దానిని మం మ్మత్తు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. అలాగేఅండర్ రైల్వేబ్రిడ్జి క్రింద సీసీరోడ్డు మరమ్మతులు కూడా చేయాలన్నారు. శివునిపల్లి ఘనపూర్ మార్కెట్లను ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. సర్వీస్ రోడ్ల పైన మెట్లు, ర్యాంపులు కడుతున్నారని, దానివల్ల వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్నా రు. సర్వీస్ రోడ్డు మీద ఉన్న ట్రాన్స్ఫార్మర్, ఇతరత్ర వాటిని మరొక ప్రదేశానికి షిఫ్టింగ్ చేయాలన్నారు. అలాగే బస్టాండ్ ప్రాంతంలో ఖాళీగా ఉన్న 2 ఎకరాల ఆర్టీసీ స్థలాన్ని ఆర్టీసీ అధికారులతో చర్చించి స్టేషన్ ఘనపూ ర్ కి మంజూరుఅయిన 100 పడకలఆసుపత్రిని నిర్మిం చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అలాగే బస్టాండ్ ఆవరణలో,శివునిపల్లి ట్రాక్ క్రింద కమ్యూనిటీ టాయిలెట్‌ల ఏర్పాటు చేయాలని. మండల స్థాయి అధికారులంతా క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్తాయి సమాచారం తో ఉండాలన్నారు, నిబద్ధత తో పని చేసే ప్రతి అధికారికి తన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోపలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్

**భైంసా ఫిబ్రవరి 07 జనంసాక్షి :** నిర్మల్ జిల్లా, బుధవారం రోజు భైంసా పట్టణంలోని ఆయన నివాసంలో ముధోల్ మండలం బోరిగాం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏర్రం అమృత మురళి,వార్డు సభ్యులు,పి. ఏ. సీ.ఎస్ డైరక్టర్ అర్గుల సాయన్న తదితరులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ నాయత్వములో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి స్వాగతం పలికి అభి నందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజ కవర్గంలో అభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిని ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం శోచనీయమని అన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే పాలకులని అధికారం ఎవరికి శాశ్వతం కాదని సరైన ప్రజా పాలన చేయని వాళ్ళని ప్రజలు పంట పొలంలో కలుపు మొక్కలు పక్కన పెట్టినట్టు నాయకులు కూడా పక్కన పెట్టే అధికారం ప్రజలకు ఉందని మరొకసారి గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో వచ్చిన గ్రామ నాయకత్వానికి స్వాగతం పలికి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని తెలియజేసి, కార్యకర్తలకు ఎల్లప్పుడూ సహా సహకారాలు ఉంటాయని తెలియజేసి, పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షిందే ఆనందరావు పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెజ్జంకి ముత్యం రెడ్డి, శంకర్ చంద్రే, ఎన్. ఎస్.యు.యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంజద్ షేక్,గోపిడి ప్రేమ్నాద్ రెడ్డి, శ్యామ్ రావు పటేల్ నాయకులు రామచంద్ర రెడ్డి, అటల్ దేవిదాస్, ఎం. పోశెట్టి,ఎస్.కే పాష,బి. గంగధార్, ముత్తన్న,భుమన్న తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రెజ్లింగ్ లో విజయకేతనం ఎగురవేయాలి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 06 (జనంసాక్షి)** భారతదేశ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకైనా రెజ్లింగ్ క్రీడలో జాతీయస్థాయిలో తెలంగాణ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేయాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోరాష్ట్రస్థాయి అండర్ -15, అండర్-20 రెజ్లింగ్ చాంపియన్ షిప్ ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు సోదర స్నేహ భావానికి చిహ్నం అన్నారు. క్రీడల్లో భాగస్వాములైన యువత అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉందన్నారు. బాల్యం నుండే తమకు ఆసక్తి ఉన్న ఏదైనా ఒక క్రీడారంగంలో చిన్నారులు శిక్షణ పొందాలన్నారు. క్రీడలతో క్రమశిక్షణ అలవర్చుకుంటూ ఉజ్వల భవిష్యత్ పొందవచ్చు అన్నారు.తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ అడ్హక్ కమిటీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గారి ఆదేశానుసారం ఈ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీడాకారులకు ఉచితంగా భోజన వసతి సౌకర్యం కల్పించడమే కాకుండా ఏ విధమైన ఎంట్రీ ఫీజు లేకుండా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ భారత త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగరవేస్తున్న క్రీడ రెజ్లింగ్ అన్నారు. గత ఏడాదికాలంగా ఇబ్బందులు ఎదుర్కొన్న రెజ్లింగ్ క్రీడాకారులకు కొత్త రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రెజ్లింగ్ క్రీడాభివృద్ధికి పూర్తిగా సహకరించనున్నట్లు చెప్పారు. తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం మాట్లాడుతూ తెలంగాణలోని 33 జిల్లాల నుండి దాదాపు 600 మంది క్రీడాకారులు ఈ ఛాంపియన్షిప్ లో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఈనెల 11 నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నుండి గ్వాలియర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలను అతిథులు లాంఛనంగా ప్రారంభించారు. అతిథులను రాష్ట్ర రెజ్లింగ్ సంఘం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో శాట్స్ పరిశీలకులు , డివైఎస్వో జి.అశోక్ కుమార్, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ వరద రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సారంగపాణి, వరంగల్ జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి బి.కైలాసం యాదవ్, వివిధ జిల్లాల రెజ్లింగ్ సంఘాల బాధ్యులు ఎస్.రాజ్ కుమార్, జైపాల్, షేక్ రియాజ్, కాశీ హుస్సేన్, బి.సాయిలు, టి.శ్రీనివాస్, రవిలు పాల్గొన్నారు.

# ది లీగ్ ఆఫ్ ది లయన్స్ నిర్వహించిన ప్రీమియా అకాడమీ

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :** ప్రముఖ ప్రీమియం విద్యాసంస్థ అయిన ప్రీమియా అకాడ మీ ఇటీవల హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మకమైన గచ్చిబౌలి స్టేడియంలో తమ వార్షిక స్పోర్ట్స్ మీట్ 2023-24 'ది లీగ్ ఆఫ్ లయన్స్'ని నిర్వహించిం ది. వారం రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం క్రీడాస్ఫూర్తి, ప్రతిభ, జట్టుకృషికి అపూర్వమైన ప్రదర్శనగా నిలవటం తో పాటుగా సంపూర్ణ విద్య పట్ల అకాడమీ యొక్క నిబద్ధతను, క్రీడలపై దాని దృష్టి ని చూపింది. విద్యా శ్రేష్ఠతతో పాటు, శారీరక దృఢత్వం, క్రీడా నైపుణ్యానికి గణనీయమైన ప్రాధా న్యతను అకాడమీ ఇస్తుంది, ఏడాది పొడవునా అనేక రకాల క్రీడా కార్యకలాపాలను నిర్వహిస్తుం ది. వీటిలో బాస్కెట్‌బాల్, ఫుట్‌సల్, క్రికెట్, బ్యాడ్మిం టన్, ఖో-ఖో, లాంగ్ జంప్, వివిధ ట్రాక్ ఈవెంట్‌లు ఉన్నాయి. విద్యార్థులకు వారి అథ్లెటిక్ ఆసక్తులు, ప్రతిభను అన్వేషించడానికి పుష్కలమైన అవకాశా లను అందిస్తుంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేష న్‌కు అనుబంధంగా ఉన్న అనుభవజ్ఞులైన ప్రొఫెష నల్ క్రికెటర్, విశ్లేషకురాలు ఎం.సునీత ఆనంద్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆనంద్ తన విలు వైన పరిజానం క్రీడా ప్రపంచంలోని అనుభవాలతో విద్యార్థులను ప్రేరేపించారు. ఆమె స్పోర్ట్స్ ఈవెంట్ లలో పాల్గొనడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తమ పిల్లల క్రీడా అభిరుచులకు మద్ద తు ఇవ్వడానికి, పెంపొందించడానికి తల్లిదండ్రుల ను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రీమియా అకాడమీ వ్యవస్థాపకురాలు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సింధూరి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నుండి అద్భుతమైన ఉత్సాహం, చురుకైన భాగస్వామ్యాన్ని చూస్తున్నందుకు మేము నిజంగా సంతోషిస్తున్నామన్నారు.




# పల్లెలు పచ్చదనం-పరిశుభ్రతతో పరిడవిల్లాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (జనంసాక్షి)** పచ్చదనంతో పల్లెలు పరిడవిల్లిన రోజే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలుగుతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం నుండి ఈ నెల 14 వరకు చేపడుతున్న స్పెషల్ శానిటైజేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార చేతబట్టి పరిసరాలను శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. దగ్గరుండి మురుగు కాలువలను శుభ్రం చేయించారు. ఈ బీసందర్భంగా మాట్లాడుతూ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి పల్లెలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. గ్రామం మాది అనే భావనతో రోడ్ల వెంట వెంట చెత్త వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, ఇరువైపులా నీడనిచ్చే, అందమైన పూల మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో అనర్థాలు సంభవిస్తాయని వాటి వాడకాన్ని పూర్తిగా నిరోధించాలని అవగాహన కలిగించారు.మనం సృజనాత్మకతకు పదను పెట్టి నిరుపయోగమైన ప్లాస్టిక్ బాటిల్స్, తదితర వాటితో ఆకర్షనీయంగా అలంకరణ వస్తువులు, తయారు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా బాలికల టాయిలెట్స్ కనబడకుండా ప్రహరి గోడ నిర్మించాలని ఉపాధ్యాయులు, గ్రామస్థులు కోరగా తక్షణ పరిష్కార నిమిత్తం గ్రీన్ షెడ్ నెట్ ఏర్పాటు చేయించగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి మురుగు కాలువలు శుభ్రం, చేసి తడి, పొడి చెత్తను వేరుగా సేకరించి రీసైక్లింగ్ చేయడం, .ప్రాథమిక అవసరాలైన త్రాగునీరు సమస్య రాకుండా పైపుల లీకేజీలను సరి చేసుకుంటూ క్రమం తప్పకుండా త్రాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని, మాసంలో మూడు సార్లు మంచినీరు వనరులను క్లోరినేషన్ చేయాలని,ఫ్లో కంట్రోల్ వాల్ ఉండేలా, మోటార్ల ద్వారా అక్రమంగా నీటిని పొందడం అరికట్టాలని అధికారులకు సూచించారు. పల్లె ప్రగతి లో భాగంగా పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, కంపోస్ట్ షెడ్డుల నిర్వహణపై కూడా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు.



ఆదాయ వరులను సమకూర్చుకునేందుకు ఫిబ్రవరి 28 లోపు ఆస్తి పన్నులు వసూలు చేసే దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తిరుమల గౌడ్, ఎంపిపి శారద, డిపిఓ శ్రీనివాస్, డివిజనల్ పంచాయతీ అధికారి సాయిబాబ, ఎంపిడిఓ చిన్నా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
08 ఫిబ్రవరి 2024

# వంద పడకల హాస్పిటల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

- డాక్టర్లు విధులకు బాధ్యతగా హాజరు అవ్వాలి
- విద్య, వైద్యం బాగుంటేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారు
- వంద పడకల హాస్పిటల్ పరిశీలన, సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంతులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర నరసింహ, తుమ్మల నాగేశ్వరరావు






**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భారీ నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వంద పడకల హాస్పటల్ పరిశీలన, సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హుజూర్ నగర్ లో 100 పడకల ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున ఆసుపత్రిని తన హయాంలోనే నిర్మించినట్లు అందరికీ గుర్తు చేశారు. సిబ్బంది మౌలిక వసతులు ఏర్పాట్లు పై పూర్తిస్థాయిలో నివేదికను అధికారుల నుండి సేకరించడం జరిగిందని వాటన్నింటిని పూర్తి చేస్తామని సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి కూడా నాణ్యమైన వైద్యాన్ని అందించడమే ధ్యేయంగా పెట్టుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి అన్ని హంగులతో అందరికీ అందుబాటులో ఉండే విధంగా డాక్టర్లు ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అన్నారు. అన్ని ప్రైమరీ సెంటర్లలో కూడా మెరుగైన వైద్యాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని కోరారు. మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ హుజూర్ నగర్ లో సిబ్బంది కొరత లేకుండా అందర్నీ రిక్రూట్మెంట్ చేయాలని కోరారు. అందుకు సంబంధించిన పూర్తి అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దృష్టి పెడుతున్నది విద్య, వైద్యం,, ఈ రెండు బాగుంటే నిరుపేదలు అందరూ కూడా సుభిక్షంగా ఉంటారన్నారు. అందుకనే ప్రతి ఒక్కరికి వైద్యం అందుబాటులో ఉండేలా డాక్టర్లు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, జిల్లా ఎస్పీ హెగ్డే, టీవివిపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, హెల్త్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టిన, డైరెక్టర్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆర్ వి కరణ్ ఐఏఎస్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎం ఈ డి సూపర్డెంట్ డాక్టర్ కరుణ్ కుమార్, కోదాడ డి.ఎస్.పి ప్రకాష్, హుజూర్ నగర్ సిఐ రామలింగారెడ్డి, వివిధ పిహెచ్సిల డాక్టర్లు, వివిధ శాఖల అధికారులు, రెవిన్యూ, ఇరిగేషన్, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** రూ. 20 లక్షల వ్యయంతో ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని బుధవారం ప్రారంభించిన రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయంలో మార్చి 7 నుండి మార్చి 11 వరకు జరగ బోవు తీర్థాల జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.ఖమ్మం జిల్లా రూరల్ మండలం వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు.

స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశా లకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నియోజకవర్గంలో ప్రతి పాఠశాలకు స్వచ్ఛమైన మంచి నీటిని అందించేందుకు ప్రణాళికను రచిస్తున్నామని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మికంగా తనిఖీ చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రూ. 20 లక్షల వ్యయంతో ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని బుధవారం ప్రారంభించిన రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



## మంత్రులకు ఘనస్వాగతం పలికిన మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లీ అర్చనరవి

**- తాసిల్దార్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ**

**హుజూర్ నగర్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఆస్పత్రి సిబ్బంది మౌలిక సదుపాయాల కల్పన, ఆసుపత్రి విస్తరణ అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు పాల్గొన్నారు. హుజూర్ నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి రాష్ట్ర మంత్రులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రులతో కలిసి ఆసుపత్రి వైద్య సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- 26 కోట్లతో 100 పడకల వైద్యశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన
- నియోజకవర్గ ప్రజల చిరకాల కళ నెరవేరింది
- కాంగ్రెస్ ప్రభుత్వం-పేదల ప్రభుత్వం
- 6 గ్యారెంటీలు తప్పక అమలు చేస్తాం..
- మంత్రులు రాజనర్సింహ,ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు..



**కోదాడ, జనంసాక్షి:** కోదాడ నియోజకవర్గం ప్రజల చిరకాల కల నెరవేరిందని, గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలు ఇకపై మెరుగైన వైద్యానికి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా మన కోదాడ పట్టణంలోనే ప్రజలకు అన్ని వసతులతో సౌకర్యమంతమైన 26 కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం జరగబోతుందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు అన్నారు.బుధవారం కోదాడ పట్టణంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన కార్యక్రమం చేశారు.అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రతిపాదనను అటకెక్కించారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 60 రోజుల్లోనే ఆస్పత్రి నిర్మాణం జరపడం అంటే మా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందని ప్రజలందరూ ఇది గమనించాలన్నారు.అదేవిధంగా కోదాడ మండలం రెడ్లకుంట్ల గ్రామంలో 5 వేల మంది ఆయకట్టు రైతులకు ఉపయోగపడేందుకు 47 కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తున్నామని,అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో కూడా చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించాలని గత మా ప్రభుత్వంలో ఉన్నటువంటి ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకానికి పునర్నిర్మాణం చేసేందుకు 5 కోట్ల 30 లక్షలు మేర నిధులు మంజూరు చేసామన్నారు.కోదాడ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా అనేక కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేస్తామని ఇంకా మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు మా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.రాజకీయంగా నన్ను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన కోదాడ ప్రాంతాన్ని ఎప్పటికీ మరువనని నా శక్తి మేర నిధులు కేటాయిస్తానని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... కోదాడ ప్రాంతంతో నాకు ఎనలేని అనుబంధం ఉందని,నాటి టిడిపి ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న సమయంలో కూడా కోదాడ ప్రాంతానికి ప్రత్యేకమైన నిధులు కేటాయించానని ఈ ప్రాంత ప్రజలు ఏనలేని ప్రేమను నాపై ఎల్లప్పుడూ చూపిస్తారని ఆయన గుర్తు చేసుకున్నారు.కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా జీవిస్తారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.అనంతరం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటినుండి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రతిరోజు ఫోన్ చేస్తూ కోదాడ,హుజూర్నగర్ ప్రాంతాల్లో మీరు పర్యటించాలని అక్కడ వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరపాలని కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైద్యాధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని నాపై తీవ్ర ఒత్తిడి తెచ్చేవారని ఆయన అన్నారు.కోదాడ ప్రాంత ప్రజల పై ఉన్న అభిమానం,వారికి నిరంతరం సేవ చేయాలని,ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలని,వైద్యం అందక ఎవరి ప్రాణం పోకూడదని అనే ఉద్దేశంతోనే ఉత్తంకుమార్ రెడ్డి నాపై ఒత్తిడి తెచ్చారని ఇక్కడే ఆయన పనితీరు కనిపిస్తుందని కొనియాడారు.ఇది దొరల,దోపిడీ ప్రభుత్వం కాదు మాది ప్రజా ప్రభుత్వమని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అతి ముఖ్యమైన ఆరోగ్యశ్రీలో 5 లక్షల రూపాయల ఉచిత వైద్యాన్ని 10 లక్షల వరకు పెంచామన్నారు.ఆరోగ్యశ్రీలో 1600 వ్యాధులకు సంబంధించి 1800 మేరకు పెంచామన్నారు.మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అనంతరం వైద్య అధికారులతో మౌలిక వసతుల కల్పనలో భాగంగా రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు,అడిషనల్ కలెక్టర్ ప్రియాంక,హెల్త్ డైరెక్టర్ కర్ణన్,జెసి వెంకట్ రెడ్డి ఆర్డీవో సూర్యనారాయణ,డీఎంహెచ్ఓ కోటాచలం,ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిష్టినా,కమిషనర్ అజయ్,మెడికల్ ఆఫీసర్స్ డిసిహెచ్ వెంకటేశ్వర్లు,డిపిఓ యాదయ్య,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ,ఎమ్మార్వోలు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,ఎంపీపీలు,జడ్పిటిసిలు కౌన్సిలర్లు మండల నాయకులు పట్టణ నాయకులు,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### అధికారులతో త్రాగునీటి సరఫరాపై సమీక్ష

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 7(జనంసాక్షి)

వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయా అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం జీళ్ళచేరువు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద జిల్లా కలెక్టర్ వి పి. గౌతమ్, మిషన్ భగీరథ ఇఎన్సి జి. కృపాకర్ రెడ్డి లతో కలిసి ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మిషన్ భగీరథ అధికారులతో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారిగా కుటుంబాలు, జనాభా, నల్లా కనెక్షన్లు, గ్రిడ్ నుండి నీటి సరఫరా, రోజువారి నీటి డిమాండ్ తదితర అంశాసలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే మూడు నెలలు చాలా కీలకమని, నీటి సరఫరాలో లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 957 గ్రామీణ ఆవాసాలకు గాను 283368 ఇండ్లకు, నల్లా కనెక్షన్లు ఉన్నట్లు, సూర్యాపేట జిల్లాలో 817 గ్రామీణ ఆవాసాలకు గాను 241129 ఇండ్లకు నల్లా కనెక్షన్లు, మహబూబాబాద్ జిల్లాలో 1350 గ్రామీణ ఆవాసాలకు గాను 179517 నల్లా కనెక్షన్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1516 గ్రామీణ ఆవాసాలకు గాను 239997 నల్లా కనెక్షన్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆయన అన్నారు. జల్ జీవన్ మిషన్ కు సంబంధించి నిధులు వస్తాయని, ఎక్కడైనా త్రాగునీటి సంబంధ పనులు ఉంటే పూర్తిచేయాలని అన్నారు. గత అనుభవాల దృష్ట్యా ఏ ఏ గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు వస్తాయో, అట్టి గ్రామాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ మూడు నెలలు నిధులు త్రాగునీటికే వినియోగించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నియోజకవర్గానికి 10 కోట్ల చొప్పున ప్రత్యేక నిధులు కేటాయించినట్లు, అట్టి నిధులతో 10 శాతం త్రాగునీటి కోసం వెచ్చించాలన్నారు. అధికారులు అందుబాటులో ఉండాలని, సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించాలనిఆయన అన్నారు. మండలానికి ఒక ఏఇ ఉండాలని, సమస్యాత్మక మండలాల్లో అవసరమైతే ఇద్దరిని నియమించాలని ఆయన తెలిపారు. జనాభా ను బట్టి, ఎంత మేర నీటి సరఫరా జరుగుతుంది, సరఫరా అయిన నీరు అన్ని ప్రాంతాలకు అందుతుందా, అందని ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాకై ఏ చర్యలు తీసుకోవాలి కార్యాచరణ చేయాలన్నారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, మిషన్ భగీరథ ఏఇ వారి వారి కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలన్నారు. మిషన్ భగీరథ నుండి నీటి సరఫరా లేని ప్రాంతాలకు స్థానిక వనరులు, బావులు, బోర్ల ద్వారా నీటి సరఫరా కు చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, మిషన్ భగీరథ సిఇలు కె. శ్రీనివాస్, జి. చెంబాస్, లలిత, ఎస్ఇ లు సదాశివకుమార్, రాములు, ఇఇ లు వాణిశ్రీ, పుష్పలత, నరేందర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, వంశీ, అరుణ్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తా..

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7 (జనంసాక్షి)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి శాయ శక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. బుధవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్ సన్నశ్రీశైలం యాదవ్ తో కలిసి విద్యుత్ దీపాలు, బీటీ రోడ్డు పనులు, అంగన్వాడి సెంటర్లో కిచెన్ షెడ్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలు కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మౌలిక వసతుల కల్పనకు తను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, సీనియర్ నాయకులు బూరుగుబావి హనుమంతరావు, కౌన్సిలర్లు పూజారి వసంత,, డప్పు కిరణ్, ఫాక్స్ డైరెక్టర్లు సిహెచ్ మధు, మల్లేష్ మహిళా నాయకురాలు సంగీతారెడ్డి, సీనియర్ నాయకులు చింతల దేవేందర్ యాదవ్, లక్ష్మణ్ గౌడ్, జెంధా కుమార్, మహేష్, యాదగిరి, రాజు, రవీందర్ రెడ్డి, శన్ను తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాడుతా..

**పిఆర్ టియు రాష్ట్ర నాయకులు రవి సింగ్**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7 ( జనంసాక్షి):** కార్మికుల ఆకుల కోసం తన నిరంతరం పోరాటం చేస్తానని బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక సంఘం నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని షాపూర్ నగర్ ఇండస్ట్రీలో ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేస్తున్న కార్మికుడ్ని అకారణంగా తొలగించడంతో అతని రావాల్సిన బకాయిలను యాజమాన్యంతో మాట్లాడి కార్మికునికి ఇప్పించారు. ఈ సందర్భంగా రవి సింగ్ మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో విధులకు హాజరు కాలేకపోయినా కార్మికుడు స్వామి నాయుడు కు రావలసిన వేతనాన్ని యాజమాన్యంతో మాట్లాడి ఇప్పించడం జరిగిందన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్ కుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నదీ జలాలపై శాస్త్రీయ పరిష్కారం అవసరం



**కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత సరికాదు..**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** నదీ జలాల సమస్యపై శాస్త్రీయ పరిష్కారం అవసరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆంధ్రా, తెలంగాణ మధ్య కృష్ణా నదీ జలాల సమస్య ద్వారా కేంద్రం లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. కృష్ణా రిజర్వాయర్ మేనేజ్మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి కృష్ణా నదిపై ప్రాజెక్టులను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని పేర్కొన్నారు. ఆర్నెల్లలో ప్రభుత్వం కూలుతుందని బీఆర్ఎస్ చేస్తున్న వ్యాఖ్యలను తమ్మినేని ఖండిరచారు. అస్వస్థత నుంచి బయటపడిన తర్వాత తొలిసారి బుధవారం ఖమ్మం వచ్చిన వీరభద్రానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవనం వద్ద ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయినా ప్రజలు విడిపోకూడదని సీపీఐ(ఎం) సిద్ధాంతం అన్నారు. కేంద్రం లిటికేషన్స్ సృష్టించి లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు కేంద్రం అనేక హామీలు ఇచ్చిందన్నారు. కానీ ఆ హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చకపోగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని తరలించే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల మధ్య తగవులు పెడుతోందని ఆరోపించారు. దేశం మొత్తానికి ఒకే ఎన్నిక ఉండాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన కేంద్రం కమిటీ ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో భాగమే తప్ప మరొకటి కాదన్నారు.

**ప్రతిపక్షాలను అణచివేసే ధోరణి**

కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేసే ధోరణి అవలంబిస్తోందన్నారు. కేరళలో కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా గురువారం జరిగే ఆందోళనకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ మద్దతు ఇచ్చిందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక , మతతత్వ, అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ ఈనెల 16వ తేదీన నిర్వహించే గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరలు, కార్మికవర్గం అసంతృప్తి, మైనార్టీలను లేకుండా చేసే ధోరణిపై బీజేపీ దృష్టి సారించిందన్నారు. రామాలయం నిర్మాణంతో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఇప్పటికీ 9 సార్లు కూటమిలు మార్చిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వైఖరీని దేశ ప్రజలు అసహించుకుంటున్నారని తెలిపారు. జాతీయంగా ఇండియా కూటమి మధ్య వైరుధ్యాలు తగ్గించి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని తిప్పికొడతామని ధీమా వ్యక్తం చేశారు.

**అహంకార ధోరణితోనే బీఆర్ఎస్ ఓటమి...**

బీఆర్ఎస్ అప్రజాస్వామిక, అహంకార ధోరణిని సీపీఐ(ఎం) నిరసించిందన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల్లో రెండిరటిని అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమ పార్టీ స్వాగతించిందన్నారు. అప్రజాస్వామిక విధానాలకు ప్రజలు ఎలా గుణపాఠం చెబుతారో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. కేసీఆర్ ఓటమి తప్ప కాంగ్రెస్ విజయం కాదన్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం కూలుతుందనే బీఆర్ఎస్ శాపనార్థాలు సరికాదని తమ్మినేని అన్నారు. ధరణి భూ సమస్యలు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తమ్మినేని కోరారు.

**పాలేరు పాతకాలువకు నీరివ్వాల్సిందే...**

పాలేరు పాతకాలువ ఆయకట్టు పరిధిలో 14,500 ఎకరాలుండగా దానిలో 7వేల ఎకరాల్లో యాసంగి వరి, చెరకు తదితర పంటలు సాగయ్యాయని వీటికి నీరు ఇచ్చేలా ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. సాగు, తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాను ఆరోగ్యం ఎంత సీరియస్ కండీషన్‌కు వెళ్లిందో అంత త్వరగా కోలుకున్నానని, ప్రస్తుతం తన ఆరోగ్యం గురించి ఎలాంటి ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు. అంతకుముందు తమ్మినేనికి సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జాతీయ నాయకులు ఎం.సాయిబాబు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బండి రమేష్, బుగ్గవీటి సరళ, వై.విక్రమ్, బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేటీఎంపై ఆర్‌బీఐ ఆంక్షలు

### జోక్యం చేసుకోలేమన్న కేంద్రం..!

**దిల్లీ జనం సాక్షి:**
పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ ఆంక్షలు విధించడంతో వాటి నుంచి బయటపడేందుకు కంపెనీ మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలోనే సంస్థ సీఈవో విజయ్ శేఖర్ శర్మ కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. మంగళవారం ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమైనట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కేవలం 10 నిమిషాల పాటు ఈ భేటీ జరిగినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఈ వ్యవహారంలో కేంద్రం జోక్యం చేసుకునేది ఏమీ లేదని ఆర్థిక మంత్రి చెప్పినట్లు సమాచారం. ఆర్‌బీఐతోనే సమస్యను పరిష్కరించుకోవాలని, వారి మార్గదర్శకాలకు




అనుగుణంగా వ్యవహరించాలని నిర్మలమ్మ సూచించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రెగ్యులేటరీ ఆంక్షలపై చర్చించేందుకు ఆర్‌బీఐ అధికారులతోనూ విజయ్ శర్మ సమావేశమైనట్లు సమాచారం.

### పేటీఎం మీద ఈడీ దర్యాప్తు జరగట్లేదు

పేటీఎంకు చెందిన పేమెంట్స్ బ్యాంక్‌కు ఇటీవల ఆర్‌బీఐ షాకిచ్చిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 29 తర్వాత ఏ కస్టమర్, ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్, వ్యాలెట్, ఫాస్టాగ్‌లలో డిపాజిట్లు, టాప్‌-అప్‌లు చేపట్టకూడదని ఆదేశించింది. సమగ్ర సిస్టమ్ ఆడిట్, బయటి ఆడిటర్ల నివేదికలను అనుసరించి ఈ చర్యలు తీసుకుంది. బ్యాంక్‌లో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తించామని ఆర్‌బీఐ పేర్కొంది. అటు.. పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్)పై తాజాగా విధించిన ఆంక్షలకు సంబంధించిన నివేదికను ఇవ్వాల్సిందిగా ఆర్‌బీఐను ఈడీ, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్‌ఐయూ)లు కోరాయి. ఈ పరిణామాలతో ఇటీవల కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. మరోవైపు, పేటీఎంపై ఆంక్షలు వెనక్కి తీసుకునే అంశాన్ని పరిశీలించాలని పలు ప్రముఖ అంకుర సంస్థల వ్యవస్థాపకులు ప్రభుత్వానికి లేఖ రాశారు.

### డెలివరీ బాయ్‌గా పనిచేసిన

# ఫిన్‌టెక్ సీఈవో..!

అత్యున్నత విద్యాసంస్థల్లో చదివితేనే సృజనాత్మకత అబ్బుతుందనేది అపోహ అని క్రెడ్ సీఈవో కునాల్‌షా నిరూపించారు. సాధారణ కాలేజీ నుంచి తత్వశాస్త్రంలో డిగ్రీ చేసిన యువకుడు ఫిన్‌టెక్ స్టార్టప్‌తో భారత్ దృష్టిని ఆకర్షించాడు. అంత తెలివైన వ్యక్తి తత్వశాస్త్రం ఎందుకు చదివాడనే ప్రశ్నకు ఇన్ఫో ఎడ్జ్ సీఈవో సంజీవ్ బిక్‌చందానీ ఎక్స్ పోస్టుతో సమాధానం లభించింది. ఇటీవల సంజీవ్ ఓ కాఫీ షాప్‌లో క్రెడ్ సీఈవో కునాల్‌షాను కలిశారు. ఈ సందర్భంగా వారి మధ్య జరిగిన సంభాషణలో ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. ఈ అంశాలను బిక్‌చందానీ ఎక్స్‌లో పోస్టు చేశారు. "దిల్లీలోని ఓ కాఫీషాప్‌లో కునాల్ షాతో కలిసి కొద్దిసేపు గడిపాను. ఐఐటీ, ఐఐఎం నుంచి వచ్చిన వారు అత్యధికంగా కనిపించే స్టార్టప్‌ల ప్రపంచంలో ఈ విల్సన్ కళాశాల తత్వశాస్త్ర విద్యార్థి నిలిచాడు. 'డిగ్రీలో ఫిలాసఫీనే ఎందుకు చదివావు.. నీ 12వ తరగతి మార్కులకు అందులోనే సీటు వచ్చిందా లేక ఆసక్తితో ఆ కోర్సులో చేరావా?' అని ప్రశ్నించాను. ఇందుకు ఆయన స్పందిస్తూ.. తన కుటుంబం నాడు దివాలా తీయడంతో డెలివరీ బాయ్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఫుల్‌టైమ్ ఉద్యోగాలు చేసినట్లు తెలిపారు. ఉదయం 8-10 గంటల మధ్యలో తరగతులు నిర్వహించే ఏకైక సబ్జెక్ట్ ఫిలాసఫీ కావడంతో.. దానిని ఎంచుకొన్నట్లు వెల్లడించారు. సెల్యూట్" అని సంజీవ్ పోస్టు చేశారు. దీనికి నెటిజన్లు స్పందిస్తూ.. ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. కునాల్‌షా




జీవితంలోని నిర్ణయాలు చాలా మందిని ఇప్పటికీ ఆశ్చర్యపరుస్తుంటాయి. క్రెడ్ సీఈవో హోదాలో ఆయన కేవలం రూ. 15 వేల వేతనం మాత్రమే తీసుకొంటున్నట్లు గతేడాది 'అస్క్ మీ ఎనీ థింగ్' కార్యక్రమంలో వెల్లడించి నెటిజన్లను ఆశ్చర్యపర్చాడు. సంస్థ లాభదాయకంగా మారే వరకు తన వేతనం ఇంతేనని పేర్కొన్నారు. ఇన్వెస్టర్ రూపంలో కునాల్ పలు స్టార్టప్‌ల్లో ఇప్పటికే పెట్టుబడులు పెట్టారు.

## ప్లాస్టిక్ నోట్లను తేవడంపై నిర్ణయం తీసుకోలేదు

### ఆర్థిక శాఖ సహాయ మంత్రి వెల్లడి

**దిల్లీ జనం సాక్షి:**
ప్లాస్టిక్ నోట్లను తీసుకొని రావాలనే విషయంపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి తెలిపారు. నోటు మన్నికను పెంచేందుకు ప్రయత్నాలు, నకిలీ నోట్ల నియంత్రణ అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు. 'ఆర్‌బీఐ 2022-23 వార్షిక నివేదిక ప్రకారం.. 2022-23లో నోట్లకు సెక్యూరిటీ ప్రింటింగ్‌పై మొత్తంగా రూ.4,682.80 కోట్ల ఖర్చు అయ్యింది. ప్లాస్టిక్ నోట్ల ముద్రణకు ఎటువంటి ఖర్చు చేయలేద'ని పేర్కొన్నారు.

## రుణాలపై వడ్డీ రేట్లు పెంచిన హెడ్‌డీఎఫ్‌సీ బ్యాంక్




ప్రైవేటు రంగానికి చెందిన దేశీయ అతిపెద్ద బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ రుణాలపై వడ్డీ రేట్లను సవరించింది. బెంచ్‌మార్క్‌గా వ్యవహరించే మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్స్‌ను 10 బేసిస్ పాయింట్ల మేర సవరించింది. పెరిగిన వడ్డీ రేట్లు ఫిబ్రవరి 8 నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంక్ తెలిపింది. దీంతో ఈ రేట్లతో అనుసంధానం అయిన రుణాలు ప్రియం కానున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎంసీఎల్ఆర్ రేట్లు 8.90 శాతం నుంచి 9.35 శాతం మధ్య ఉన్నాయి. ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ 10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో ఈ రేటు 8.80 శాతం నుంచి 8.90 శాతానికి పెరిగింది. ఒక నెల ఎంసీఎల్ఆర్ 8.85 శాతం నుంచి 8.95 శాతానికి, మూడు నెలల ఎంసీఎల్ఆర్ 9 శాతం నుంచి 9.10 శాతానికి, ఆరు నెలల ఎంసీఎల్ఆర్‌ను 9.30 శాతానికి బ్యాంక్ సవరించింది. వినియోగదారు రుణాలకు (హోమ్‌లోన్, ఆటో) అనుసంధానం అయ్యే ఏడాది ఎంసీఎల్ఆర్‌ను 9.25 శాతం నుంచి 9.30 శాతానికి హెచ్‌డీఎఫ్‌సీ సవరించింది. మూడేళ్ల ఎంసీఎల్ఆర్‌ను 9.35 శాతం వద్ద స్థిరంగా ఉంచింది. ఎంసీఎల్ఆర్ అనేది రుణానికి వసూలు చేయాల్సిన కనీస వడ్డీ రేటు. బ్యాంకులు ఎప్పటికప్పుడు ఈ రేట్లను ప్రకటించాల్సి ఉంటుంది. అంతకంటే తక్కువ రేటును బ్యాంకులు వసూలు చేయకూడదు. ఆర్‌బీఐ రెపో రేట్లకు అనుగుణంగా ఎంసీఎల్ఆర్ మారుతూ ఉంటుంది. ఇక హెచ్‌డీఎఫ్‌సీ బేస్ రేటు 9.25 శాతంగా ఉంది. 2023 సెప్టెంబర్ 25 నుంచి ఇది అమల్లో ఉంది. మరోవైపు ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం ఫిబ్రవరి 6న ప్రారంభమైంది.

# లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు..



**ముంబయి జనం సాక్షి:**
దేశీయ స్టాక్ మార్కెట్లలో లాభాల పరుగు కొనసాగుతోంది. అంతర్జాతీయంగా వస్తున్న సానుకూల సంకేతాలకు తోడు, దేశీయంగా దిగ్గజ షేర్లు రాణించడం వీటికి కలిసొచ్చింది. దీంతో బుధవారం నాటి ట్రేడింగ్‌ను మార్కెట్లు ఉత్సాహంగా మొదలుపెట్టాయి. ఆరంభంలో నిఫ్టీ 22వేల మార్క్ పైన కదలాడింది. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 154.47 పాయింట్లు లాభపడి 72,340.56 వద్ద, నిఫ్టీ 53.75 పాయింట్ల లాభంతో 21,983.15 వద్ద కొనసాగుతున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 2 పైసలు పెరిగి 83.03 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ, కోల్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్లు రాణిస్తుండగా.. భారత్ పెట్రోలియం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, విప్రో షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. అమెరికా మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాలతో ముగిశాయి. డోజోన్స్ 0.4శాతం, ఎస్ అండ్ పీ సూచీ 0.2శాతం, నాస్‌డాక్ 0.1శాతం మేర లాభపడ్డాయి. అటు జపాన్ మినహా ఆసియా-పసిఫిక్ సూచీలు నేడు రాణిస్తున్నాయి. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ 0.61శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 0.4శాతం, దక్షిణ కొరియా కోస్పి 1.4శాతం మేర లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి. జపాన్ నిక్కీ మాత్రం 0.11శాతం మేర కుంగింది.

# ఈడీ ఫిర్యాదు.. కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు

**దిల్లీ జనం సాక్షి:**
మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు దిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నోటీసులకు సీఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో ఈడీ ఫిర్యాదు చేసింది. దీనిపై జరిపిన న్యాయస్థానం సీఎంకు సమన్లు ఇచ్చింది. ఫిబ్రవరి 17న ఆయన వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు, కేజ్రీవాల్‌కు దిల్లీ కోర్టు సమన్లు ఇవ్వడంపై ఆప్ స్పందించింది. న్యాయస్థానం జారీ చేసిన



ఆర్డర్‌ను అధ్యయనం చేస్తున్నామని.. అందుకు తగినవిధంగా చర్యలు తీసుకుంటామని ఆప్ నేత జాస్మిన్ షా తెలిపారు. ఈ కేసులో ఈడీ ఇప్పటికే ఐదుసార్లు కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తొలుత నవంబరు 2న, ఆ తర్వాత డిసెంబరు 21, జనవరి 3, జనవరి 18న, ఫిబ్రవరి 2న తమ ఎదుట విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. కానీ, వివిధ కారణాలు చూపి ఆయన వాటిని తిరస్కరించారు. ఇవి చట్ట విరుద్ధమని, రాజకీయ కుట్రలో భాగంగానే తనను విచారణకు పిలుస్తున్నారని కేంద్రాన్ని దుయ్యబట్టారు. కాగా, మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే సీబీఐ.. కేజ్రీవాల్‌ను విచారించింది. గతేడాది ఏప్రిల్‌లో ఆయనను 9 గంటల పాటు ప్రశ్నించారు. ఇప్పుడు ఈడీ నమోదు చేసిన కేసులోనూ ఆయనకు సమన్లు అందాయి. ఇక, ఇదే కేసులో దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ అరెస్టయి జైల్లో ఉన్నారు.

# జాతీయం అంతర్జాతీయం



## ఫుడ్ పాయిజన్.. రెండు వేల మందికి అస్వస్థత

**ముంబయి జనం సాక్షి:**
కలుషిత ఆహారం తీసుకోవడంతో దాదాపు రెండు వేల మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన మహారాష్ట్రలో బుధవారం చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే.. నాందేడ్ జిల్లాలోని ఓ గ్రామంలో మతపరమైన కార్యక్రమం జరిగింది. ఇందులో వేలాదిమంది పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన భోజనం తిన్న కొందరు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో నీరసించారు. తొలుత 150 మందిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత వందల మంది ఫుడ్ పాయిజన్‌తో ఆస్పత్రిలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాకుండా 870 మంది ఇదే సమస్యతో బాధపడుతునట్లు తెలుస్తోంది. దీంతో రోగుల కోసం అదనంగా పడకలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ప్రస్తుతం ఆస్పత్రిలో చేరిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. ఎక్కువ మందిలో ఈ లక్షణాలు కనిపించడంతో రోగుల నుంచి నమూనాలు సేకరించారు. ప్రభావిత గ్రామాల్లో సర్వే కోసం ఐదు వైద్య బృందాలను నియమించారు. వీటితో పాటు రెస్పాన్స్ టీమ్‌ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

## ఈడీ అధికారులు సోదాలే చేయలేదు




దిల్లీ మంత్రి అతిశీ

**దిల్లీ జనం సాక్షి:**
ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులపై దిల్లీ మంత్రి అతిశీ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. మంగళవారం సీఎం అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్‌కు చెందిన పలు ప్రాంగణాల్లో ఈడీ అధికారులు ఎలాంటి సోదాలు చేయలేదని బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గదుల్లో డాక్యుమెంట్‌ల కోసం వెతకలేదని, లివింగ్ రూమ్‌లో కూర్చుని వెళ్లిపోయారన్నారు. కేసు వివరాలను వెల్లడించలేదని, రిపోర్ట్‌లో మాత్రం రెండు జీమెయిల్ ఖాతాల నుంచి వివరాలు డౌన్‌లోడ్ చేయడంతోపాటు, ఆయన కుటుంబానికి చెందిన మూడు ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు రిపోర్ట్‌లో పేర్కొన్నారని తెలిపారు. భాజపా సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కేజ్రీవాల్‌పై కక్ష పూరితంగా దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. దిల్లీ జలమండలికి సంబంధించి టెండర్ల ప్రక్రియలో చోటు చేసుకున్న అక్రమాలకు సంబంధించి సోదాలు జరిపినట్లు ఈడీ వెల్లడించింది. మద్యం కుంభకోణం కేసు దర్యాప్తు సమయంలో నిందితుల నుంచి సేకరించిన ఆడియో రికార్డులను ఈడీ తొలగించిందని మంగళవారం అతిశీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఎవరిని కాపాడటానికి ఈడీ ఈ పని చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. అయితే, ఈ ఆరోపణలను ఈడీ తిప్పికొట్టింది. మంత్రిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపింది. మరోవైపు ఇదే కేసుకు సంబంధించి కేజ్రీవాల్‌కు జారీ చేసిన సమన్లపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ.. ఈడీ దిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు తీర్పు వెలువరించనుంది. ఇప్పటి వరకు దర్యాప్తు సంస్థ ఐదుసార్లు సమన్లు ఇవ్వగా.. ఆయన ఒక్కసారి కూడా విచారణకు వెళ్లలేదు. అరెస్టు చేసే ఉద్దేశంతోనే ఈడీ పదేపదే నోటీసులు ఇస్తోందని ఆప్ ఆరోపించింది.



# కర్ణాటకలో హైడ్రామా..

### సీఎం ఆఫీస్‌కు తాళం వేసేందుకు భాజపా యత్నం..!

**బెంగళూరు జనం సాక్షి:**
కర్ణాటకలో రాజకీయ హైడ్రామా కొనసాగుతోంది. పన్నుల పంపిణీ, కరవు పరిహారం, సహాయ నిధులు ఇవ్వకుండా కేంద్రం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందంటూ ఆరోపిస్తోన్న కాంగ్రెస్.. బుధవారం దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నేతృత్వంలో నిరసన తెలుపుతోంది. ఈ ఆందోళనలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, రాష్ట్రానికి చెందిన ఎంపీలు పాల్గొన్నారు. 'మా నిరసనను కేంద్రం వింటుందని ఆశిస్తున్నాం. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటమే మా ఉద్దేశం' అని సిద్ధూ వెల్లడించారు. మరోవైపు దీనికి కౌంటర్‌గా దిల్లీతోపాటు కర్ణాటకలో భాజపా నిరసన చేపట్టింది. కేంద్రం ఇస్తోన్న నిధులను కాంగ్రెస్ దుర్వినియోగం చేస్తోందని, అవినీతికి పాల్పడుతోందంటూ సిద్ధరామయ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కరవు రైతులకు పరిహారం ఇవ్వడంలో, పాడి రైతులకు ప్రోత్సాహకాలు అందించడంలో విఫలమైందని విమర్శించారు. ఈ క్రమంలో కొందరు భాజపా కార్యకర్తలు దూకుడుగా వ్యవహరించారు. సీఎం కార్యాలయానికి తాళం వేసేందుకు యత్నించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వారిని అదుపు చేసేందుకు పోలీసులు జలఫిరంగులు ప్రయోగించారు. విధాన సౌధ బయట కమలం పార్టీ నేతలు, పోలీసుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈక్రమంలో పలువురు ఆందోళనకారుల్ని కస్టడీలోకి తీసుకున్నారు. తన ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు హస్తం పార్టీ ఒక రాజకీయ డ్రామాకు తెరతీసిందని భాజపా ఎంపీ బీవై రాఘవేంద్ర దుయ్యబట్టారు.

## అమెరికాలో మరో భారత సంతతి విద్యార్థి మృతి..

### ఈ ఏడాదిలో ఐదో ఘటన

అగ్రరాజ్యం అమెరికాలో చదువుకుంటున్న భారతీయ, భారత సంతతి విద్యార్థులు (వరుసగా ప్రాణాలు కోల్పోతుండటం కలకలం రేపుతోంది. తాజాగా మరో ఘటన చోటుచేసుకుంది. ఇండియానా రాష్ట్రంలోని పర్డ్యూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చదువుతున్న సమీర్ కామత్ అనుమానాస్పద రీతిలో మృతిచెందాడు. సోమవారం సాయంత్రం స్థానిక నేచర్ రిజర్వ్ వద్ద అతడు విగతజీవిగా కన్పించినట్లు అధికారులు వెల్లడించారు.



## కాంగ్రెస్‌లోకి బిజెపి కౌన్సిలర్

**వేములవాడ(జనంసాక్షి):**వేములవాడ మున్సిపల్ పరిది లోని 15వ వార్డు బిజెపి కౌన్సిలర్ కవిత- సుమంత్ రెడ్డి బుధవారం వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆయన ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, సంగస్వామి, చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పల్కం రాజు, సోయినేని కరుణాకర్, నగేష్ ,దానే కొము రయ్య, వంగల శ్రీనివాస్,రాజు,బోందిల మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఉచిత పశువైద్య శిబిరం



కామారెడ్డి (జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర పశు గణ అభివృద్ధి సంస్థ వారి ఆర్థిక సహకారంతో జిల్లా పశు గణాభివృద్ధి సంఘం నిజామాబాద్, పశుసంవర్ధక శాఖ కామారెడ్డి. విజయ డైరీ పాలకేంద్రం వారి ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు ఉచిత గర్భకోశ వ్యాధి ఉచిత శిబిరం ఉచితంగా మందులు రైతు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సింహరావు మాట్లాడారు జిల్లా పశుగణ అభివృద్ధి సంఘం విజయ డైరీ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో సారంపల్లి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వ హించడం జరిగిందని, అవకాశాన్ని గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . అనంతరం సారంపల్లి విజయ డైరీ పాలకేంద్రం అధ్యక్షులు ఆకుల రవికుమార్, మాజీ సర్పంచ్ మామిండ్ల నాగయ్య, ఉత్తమ రైతు నాగరాజు, రైతు మారుతి మాట్లాడారు విజయ డైరీ పాల కేంద్రానికి పాలు పోయడం ద్వారా మేమెంతో లబ్ధి పొందుతున్నామని . అంతకుముందు ప్రైవేట్ పాల కేంద్రానికి పాలు పొయ్యడం ద్వారా చాలా నష్టపోవడం జరిగిందని తెలిపారు. మా గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించినందుకు జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సింహరావుకు మిగతా డాక్టర్స్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. గోపాలమిత్ర సూపర్వైజర్ కృష్ణ, బాలు, బాబా గౌడ్, శ్రీనివాస్, విజయ డైరీ పాలకేంద్రం సెక్రెటరీ గోపాల్, లింగయ్య. నర్సింలు రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు గెలుస్తాం

- ప్రభుత్వానికి చిత్తశుద్ధితో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలి
- యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లోనే కొత్త రేషన్ కార్డులు అందించాలి
- 'గావ్ ఛలో అభియాన్‌లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



**హుజూరాబాద్(జనంసాక్షి) :**ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ ని చిత్తశుద్ధితో అమలు చే యాలని, గత పదేళ్ళుగా ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన వారం రోజు ల్లోనే అందించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్య ద ర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నా రు. హుజూరాబాద్ మండలం లోని రంగాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి 'గావ్ ఛలో అభియా న్' కార్యక్ర మంలో ఎంపీ బండి సంజయ్ పాల్గొన్నారు. రాత్రి గ్రామంలోనే బస చేశారు. బుధ వారం ఉదయం గ్రామంలో పర్య టిస్తూ కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసిన అభివృద్ధి పను లను పరి శీలించారు. అడుగడు గునా గ్రామస్తులతో ముచ్చటిస్తూ ఎదు ర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజలను చైతన్యం చేయడమే గావ్ ఛలో అభియాన్ లక్ష్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప థకాలతో పాటు గ్రామానికి మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధుల వివరాలను ప్రజల ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. గత 10 ఏళ్లుగా ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, కొత్త రేషన్ కార్డుల కోసం 10 లక్షల కుటుంబాలకు పైగా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లోనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ను అందించాలని, పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ఈ నెలలోనే ఎప్పుడైనా విడుదలయ్యే అవకాశం ఉందని, ఈ లో పే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. షెడ్యూల్ వచ్చేదాకా జాప్యం చేసి తప్పించుకొని ప్రజలను మోసం చేస్తే ఊరుకోమన్నారు. ఎకరానికి రూ.15 వేల రైతు బంధు ఇస్తానన్న హామీని అమలు చేయాలి. మహిళలకు రూ.2500లు, రూ.4 వేల పెన్షన్, ఇండ్ల స్థలంతో పాటు రూ.5 లక్షల సాయం, రూ. 2 లక్షల రుణ మాఫీ హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఉద్యోగ నోటిఫికేషనన్ను విడుదల చేయాలని, ఉద్యోగులకు సమస్యగా మారిన 317 జీవోను సవరించాలన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడానికి ప్రణాళిక ఏమిటో ప్రజల ముందుకు తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేసిందన్నారు. అసెంబ్లీ వేదికగా ఆరోపణలు, ప్రత్యారోపణలు చేస్తే ప్రజలకు ఏం లాభం...? ప్రజల సమస్యల సంగతి ఎవరు తేల్చాలి, ఇచ్చిన హామీలను అమలు చేసే దెవరు...? కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరి కొకరు తిట్టుకోవాలని, కొట్టుకోవాలని అనుకుంటే మేమే పరేడ్ గ్రౌండ్ వేదికగా ఏర్పాటు చేస్తామని, ఎవరేందో అక్కడో తేల్చుకోవాలి తప్పా అసెంబ్లీని మాత్రం తిట్టుకోవడానికి ఉపయోగించొద్దని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకరికొకరు తిట్టుకుంటూ వ్యూహాత్మకంగా ప్రజల దృష్టిని మళ్లించడమే ధ్యేయంగా పెట్టుకున్నాయని, ఈ రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. విమర్శలు మానుకొని హామీల అమలుపై దృష్టి మళ్లించాలని కోరారు. గత ప్రభుత్వ తప్పిదాలు బయటకు రాకుండా ప్రజల దృష్టిని మళ్లించాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలు రెండు పార్టీల డైవర్ట్ పొలిటిక్స్ ను గమనించాలని, జాగ్రుతం కావాలని కోరారు. కొందరు నేతలు హద్దు మీరి అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని ఇది ఏమాత్రం తగదన్నారు. ముఖ్యమంత్రి పదవికి గౌరవం ఇవ్వాల్సిన అవసరం మనందరిపైనా ఉందని, సీఎం పదవిని చెప్పుతో కొడతానని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సరికాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అహంకారపూరిత వైఖరికి ఇలాంటి మాటలే నిదర్శనమన్నారు. వినోద్ కుమార్ ఎంపీగా ఉన్నప్పుడు ఎన్నడైనా ప్రజలను కలిశారా..? పైసలు సంపాదించుకోవడం, కేసీఆర్ కుటుంబానికి దోచి పెట్టడం తప్ప సాధించిందేమిటో చెప్పాలన్నారు. కరీంనగర్ - వరంగల్ హైవే నిధులు ఎవరు తెచ్చారో, సిద్దిపేట ఎల్కతుర్తి హైవే నిధులెవరు తెచ్చారో ప్రజలకు తెలుసన్నారు. స్మార్ట్ సిటీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తే ఎందుకు నోరు విప్పలేదో చెప్పాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు మాడ గౌతమ్ రెడ్డి, గంగిశెట్టి రాజు, బింగి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ధ్రువపత్రాలతో భూకబ్జాకు పాల్పడిన తీగలగుట్టపల్లి మాజీ ఎంపీటీసీ,మరో వ్యక్తి అరెస్టు

పోలీసుల అదుపులో

కొమ్ము భూమయ్య , గుంజ లక్ష్మణ్‌లు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 07 (జనం సాక్షి) :నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి, అక్రమంగా భూక బ్జాకి పాల్పడిన మాజీ ఎం.పి.టి.సి. కొమ్ము భూమ య్య , మరో వ్యక్తి గుంజ లక్ష్మణ్ లు ఈనెల 1వ తేదీ గురువారం అరెస్ట్ కాబడి కోర్టులో హాజ రు పరచగా, మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా ప్రస్తుతము కరీంనగర్ జైలులో వున్నారు. ఇదిలా ఉండగా ఈ కేసులో తదుపరి విచారణ కోసమై కరీంనగర్ రూరల్ పోలీసులు నింది తులి



ద్దరిని జైలు నుండి బుధవారం నాడు ఉదయం 10 గంటల నుండి గురువారం ఉదయం 10 గంటల వరకు 24 గంటల పోలీస్ కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. విచారణలో భాగంగా దీటి మధు ఇంటిస్థలం ఆక్రమణకు పాల్పడినందుకు నమోదుకాబడిన కేసులో మరింత విలువైన సమాచారం సేకరించేందుకు ఇద్దరు నిందితులైన కొమ్ము భూమయ్య , గుంజ లక్ష్మణ్ ల, తీగలగుట్టపల్లిలోని ఇరువురి ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో కేసుకు సంబందించిన విలువైన ఇతర డాక్యుమెంట్ లు, ఇతర ఆధారాలు సేకరించారని సమాచారం.



## క్రీడలు మానసిక ఉత్సహాన్ని పెంపాదిస్తాయి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్‌బ్యూరో(జనంసాక్షి):**క్రీడలు మనిషిలో మానసికొల్లాసం తోపాటు శారీరక శక్తిని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధ వారం డా.బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన వసతి గృహముల విద్యార్థినీ, విద్యార్థుల క్రీడల పోటీలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడలు మనిషిలో మానసిక ఉత్సహాన్ని, శారీరక శక్తిని పెంపొందిస్తాయని, టీం స్పిరిట్ తో సాగే క్రీడలతో నిత్యజీవితం లో ఎదురయ్యే ఓడిదుడుగులను తేలికగా అధిగమించగలుగుతామని, క్రీడలు ఆడేవారితో పాటు ప్రేక్షకులుగా పాల్గోన్న వారిలో కూడా తెలియని ఉత్సహాన్ని రేకెత్తిస్తాయని అన్నారు. ప్రతిఒక్కరు ఏదోఒక ఆటల్లో కచ్చితంగా పాల్గోనాలని అమే తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, క్రీడల కోసం ప్రస్తుతం ఎన్నో అద్భుతమైన అవకాశాలు కల్పించబడ్డాయని, క్రీడల్లా పాల్గొనే వారు గెలుపు, ఓటములను ఒకే విధంగా స్వీకరించగలగలరని పిలుపునిచ్చారు. చివరగా కలెక్టర్, ఎసిఎల్బిలు క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్ , డిడి సోషల్ వెల్ఫేర్ నతానియోల్, జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి రాజవీరు , ఎస్సి కార్పోరేషన్ అధికారి నాగార్జున, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన ఆకారపు భాస్కర్ రెడ్డి

కెసిఆర్ ఒంటెద్దు పోకడలతో, బిఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చకనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడి



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):**బిఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేక ఐదు సంవత్సరా లుగా స్తబ్దతగా ఉన్న సీనియర్ నాయకులు ఆకార భాస్కర్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. తన అనుచరులతో కలిసి ఎల్ఎండి కాలనీలోని శాసనస భ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ కార్యాలయం నుండి భారీ సంఖ్యలో వాహనాల్లో హైదరాబాదులోని గాంధీభవన్ కు బయ లుదేరి వెళ్లారు. ఏఐసీసీ సెక్రెటరీ , ఇంచార్జ్ రోహిత్ చౌదరి, రవాణా, బీసీ సంక్షే మ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ, శాసనమండలి సభ్యులు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లు, ఆకారపు భాస్కర్ రెడ్డి తో పాటు ఖదీర్ శాఖాన్ ,రాచకట్ల దినకర్,ఉప్పరి రవి, భాస్కర్ నాయక్, వెన్నం శ్రీనివాస్ ,కటకం కృష్ణ, ఎంఎ కరీం, ఆసిఫ్ ఖాన్ , దేవేందర్ రెడ్డి, మల్లయ్య, కోటోజి శ్రీనివాస్, సలీం, ఎండి అల్తాఫ్, గౌస్, షేక్ అహమద్ భాష, ఎండి సలీం, షేక్ అహ్మద్, షేక్ రఫీ, ఎంఏ ఖరీఫ్ , ఎండి అబ్దుల్ రజాక్ ,లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు సుమారు వందమంది తరలి వెళ్ళినారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... అనివార్య కారణాల వలన భాస్కర్ రెడ్డి పార్టీ విడిచి వెళ్లడం జరిగిందని, తన తప్పును తెలుసుకొని మళ్లీ సొంత గూటికి చేరుకోవడం సంతోష దాయకమని అన్నారు.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వీడి బిఆరెస్ పార్టీలో చేరి తప్పు చేశానని, బిఆర్ఎస్ పార్టీలో సీనియర్లకు సరైన గుర్తింపు లేదని, తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మేనేని రోహిత్ రావు, మూల వెంకట రవీందర్ రెడ్డి, ఎండి తాజ్, సిరాజు హుస్సేన్, సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ గౌడ్, లింగంపల్లి బాబు, ఎస్సార్ శేఖర్ పాల్గొన్నారు.

## వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలి:ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని అతిథి గృహంలో లో మున్సిపల్ కమిషనర్ తో మరియు ఆర్ డబ్ల్యూ ఎస్ మిషన్ భగీరద ఇ ఇ తో పెద్దపల్లి పట్టణ పరిధిలో తాగునీటి పై బుధవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి రానున్న వేసవి కాలన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్యలు రాకుండా తాగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో మరియు మిషన్ భగీరద ఇ ఇ తో ప్రభుత్వ అధికారులు,కౌన్సిలర్స్,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.







# అంబరాన్నంటిన స్వస్తి విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :

స్థానిక కరీంనగర్ లోని అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్ర మము స్వస్తి అనే పేరుతో నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రా రంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.సుమారు పదకొండు సంవత్సరాలుగా పారమిత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు నైతిక విలువలను, స్వీయ క్రమశిక్షణ , నియంత్రణ ఏర్పరుచుకున్నారని అన్నారు. విద్యార్థులు వారి పాఠశాల విద్య ను పారమిత విద్యాసంస్థలో అభ్య సించి ఉన్నత విద్యాభ్యాస నిమిత్తము పాఠశాలను వదిలి వెళ్తున్నందుకు వారి జ్ఞాపకాల మధురానుభ వాలను నెమరు వేసుకుంటూ ఒకింత బాధ పడ్డా రు, అత్యుత్తమ ప్రతిభ గల ఉపాధ్యాయ బృందం బోధనతో విషయ పరిజ్ఞానం, నైతిక విలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటూ జీవి తంలో మరో అడుగు ముందుకు వేసి, రాబోయే బోర్డు పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసం స్థకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. వీడ్కోలు కార్యక్రమము ఆద్యం తము ఆనందభరితంగా ఉల్లాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా 9 వ తరగతి విద్యార్థులచే ఉత్సా హన్ని గొలిపే పలు రకాల పాటలపై చేసిన నృత్య ప్రదర్శన లు పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూ గిం చాయి. జానపద, రాక్, శాస్త్రీయ నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక శోభ చేకూర్చాయని ఈ కార్యక్రమములో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, వినోద్ రావు, రష్మిత, రాకేష్, అనూకర్ రావు, వి.యు.యం. ప్రసాద్, ప్రిన్సిపల్ ఏం. శ్రీకర్, కోఆర్డినేటర్లు ఆర్.నాగరాజు, ప్రోగ్రాం ఇంఛార్జి జి.నాగరాజు, సాజిద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత హెల్మెట్స్ పంపిణీ చేసిన ఆర్ ఎఫ్ సీ ఎల్..

గోదావరిఖని, ఫిబ్రవరి 7, (జనంసాక్షి):

ఆర్ ఎఫ్ సీ ఎల్ కంపెనీ వారు రోడ్డు భద్రత మాసో త్సవాల సందర్భంగా హెల్మెట్లు లేకుండా బైక్స్ నడుపు తున్న వాహనదారులకు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవి మరియు ఎస్సై ఉదయ్ కిరణ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రవి వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ రోజులలో దాదాపుగా ప్రతి కుటుంబానికి ఒక ద్విచక్రవాహనం ఉన్నదని, ద్విచక్ర వాహనాల ప్రాముఖ్యత పెరిగి, రోజువారీ కార్యకలాపాల కోసం ద్విచక్ర వాహనాలను విరి విగా ఉపయోగిస్తున్నారు. కానీ హెల్మెట్ ధరిం చకపో వడం,ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వలన ప్రమాదాలు జరిగిన సందర్భాలలో మరణిస్తున్నారు అని తెలిపారు.చాలా ప్రమాదాలలో హెల్మెట్ ధరించకపోవడం వలన తలకు తీవ్ర గాయలయి చనిపోయారన్నారు. హెల్మెట్ ధరించినట్లయితే చిన్న చిన్న గాయాలతో బయటపడేవారు అన్నారు.కావున ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి మీ విలువైన ప్రాణాలు కాపాడు కోవాలని సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యత తెలిసే విదంగా ప్రచారం చేస్తూ ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసిన ఆర్ ఎఫ్ సీ ఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఉదయ్ కిరణ్, ఆర్ ఎఫ్ సీ ఎల్ సేఫ్టీ డిపార్ట్మెంట్ ప్రదీప్, ట్రాఫిక్ సిబ్బంది, ఆర్ ఎఫ్ సీ ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన శివబాలకృష్ణ ఏసీబీ కస్టడీ..

పనిచేసిన కాలంలో స్థిరాస్తి సంస్థలకు మంజూరు చేసిన అనుమతుల వ్యవ హారంపై ఏసీబీ ప్రధానంగా దృష్టి సారించినట్టు సమాచారం.ఆయనకు ప్రధానంగా ముగ్గురు బినామీలు ఉన్నట్టు విచారణలో తేలింది. 214 ఎకరాల భూమి, ఏడు ఇళ్లు, ఒక విల్లా ఉన్నట్టు గుర్తించారు. ఇప్పటి వరకు దర్యాప్తులో తేలిన ఆస్తుల విలువ రూ.250 కోట్లు పైనే ఉంటుందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. శివబాలకృష్ణ కుటుంబసభ్యుల పేర్లపైన 29 ప్లాట్లు ఉన్నట్టు తేలింది. ఆయన సోదరుడు శివనవీన్‌ను కూడా కస్టడీకి తీసుకుని విచారిస్తామని అనిశా అధికారులు తెలిపారు. విచారణ ముగియడంతో కోర్టులో హాజరుపరిచి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోసారి కస్టడీ కోరాలని ఏసీబీ భావిస్తోంది.

## చెక్ డ్యాములు పునర్ నిర్మించాలి

చొప్పదండి ఎమ్మెల్యేకు మోతే గ్రామస్థుల వినతి

**రామడుగు(జనంసాక్షి):** చెక్ డ్యాములు దెబ్బతిన్న చెక్ డ్యాంలను పునర్నిర్మిం చాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు మోతే గ్రామస్థులు విన్నవించారు. గత ప్రభుత్వంలో మోతే గ్రామంలో వాగుపై అవసరం లేకున్నా కాంట్రాక్టుల కమిషన్ల కోసం ,రెండు చెక్ డ్యాములు నిర్మించారు. అధికారుల నిర్లక్ష్యం, నాసిరకం పనుల వల్ల సాధారణ వరదకే అవి కొట్టుకుపోయామని , సుమారు 20 మంది రైతులు 20 ఎకరాల పట్టా భూమి నష్టపోయారని ప్రస్తుతం దాని విలువ రూ.10 కోట్ల పైగానే ఉంటుంది. ఎన్నోసార్లు ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్కు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేసిన స్పందన లేదు. ప్రస్తుతం ప్రభుత్వం మారినందున తమ గోడు విని చెక్ డ్యాములను పునర్నిర్మించి తమ భూములను యధావిధిగా మట్టి నింపి ఇచ్చే విధంగా కాంట్రాక్టర్ ను అధికారులను ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యేను గ్రామ రైతులు కోరారు. భూమి కోల్పోయిన వారంతా పేద రైతులని వారు ఆవేదన చెందారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే దీనిపై చర్యలు చేపడతామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు ఊకంటి విజేందర్ రెడ్డి,మధు , శేఖర్ , మహేష్, భువన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. చొప్పదండి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి గారు మరియు దేశరాజు పల్లి మాజీ సర్పంచ్ కోల రమేష్ ఉన్నారం ఎంపీటీసీ హరీష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన మేడిపల్లి సత్యంను సన్మానం చేశారు.



## పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించాలి



మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంకటి లింగమూర్తి

**పెద్దపల్లి(జనంసాక్షి):** పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి హా జరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ని కలిసి పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపీ టికెట్ కేటాయిం చాలని వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంకటి లింగమూర్తి.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ లో కీల కంగా పనిచేస్తున్నాను పత్రికలలో బిఆర్ఎస్ పార్టీ పైనప్రతిపక్షాలు ఎలాంటి ఆరోపణ లుచేసిన ప్రెస్ మీట్ పెట్టి ఖండించిన మొదటి వ్యక్తిని నేను కెసిఆర్ కె టీఆర్ దిష్టిబొమ్మలను ఇతర పార్టీల వాళ్లు దహణం చేస్తే మరుసటి రోజే ఆ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మొదటి వ్యక్తిని నేను పెద్దపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా కమిటీ సభ్యునిగా నాలుగు సంవత్సరాలు పనిచేసి ఎస్సీ, ఎస్టీలకు నేను ఎంతో సేవ చేశాను అన్నారు.

## అంగన్వాడి సెంటర్ ఆయాకు ఉత్తమ ఆయా పురస్కారం



**జమ్మికుంట(జనంసాక్షి):**జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలోని 20వ వార్డు(కొత్తపల్లి) లోని అం గన్ వాడి సెంటర్ ఆయా పసునూటి అనసూర్య ఉత్తమ ఆయాగా ఎంపికైన సందర్భం గా కరీంనగర్ జిల్లా కలెక్టర్, సి డి పి ఓ .పి.డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. అనంతరం ఆయాను శాలువతో సన్మానించి మిఠాయిలు పంచి పెట్టారు .ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుమతి, సూపర్ వైజర్ శిరీష,గర్భిణీలు, పిల్లలు, బాలింతలు , తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెసు లోకి మరో కొంతమంది కౌన్సిలర్ల చేరికకు రంగం సిద్ధం

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):

వేములవాడ మున్సిపల్ పరిధిలో ఈనెల 12వ తేదీన వైస్ చైర్మన్ ఎన్నిక ఉన్న సందర్భంగా వైస్ చైర్మన్ పదవి పోటు పడుతున్న బింగి మహేష్ మారం కుమార్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇప్పటికే బిఆర్ఎస్ కౌన్సిలర్ మారం కుమార్ కొంతమంది కౌన్సిలర్లతో క్యాంపుకు తరలివెల్లగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ బింగి మహేష్ క్యాం పుకు వెళ్లకుండా కౌన్సిలర్లతో మంతనాలు జరుపుతు న్నాడు. ఇద్దరి మధ్య తీవ్ర పోటీ ఉండడంతో ఎవరు వైస్ చైర్మన్ ఎన్నికవుతారో వేచి చూడాల్సిందే. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో నలుగురు కౌన్సిలర్ ఉండగా మరో కౌన్సిలర్ కవిత సుమంత్ రెడ్డి బుధవారము ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. త్వరలో మరి కొంతమంది కౌన్సిలర్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా మున్సిపల్ కమిషనర్ వైస్ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందా.. బిఆర్ఎస్ పార్టీకి దక్కుతున్న వేచి చూడాల్సిందే.

## రామగుండం ఈఎన్‌సీ

# వెంకటేశ్వర్లు సస్పెన్షన్

ఆదేశించారు. మరికొందరు ఇంజినీర్లపైనా చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించింది. మేడిగడ్డ ఆనకట్ట కుంగిన నేపథ్యంలో విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందింది. గురువారం నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో నీటిపారుదల శాఖకు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఆ శాఖలో చాలా ఏళ్లుగా కీలక బాధ్యతలు నిర్వహిస్తోన్న ఇంజినీర్లపై వేటు వేసింది.పదవీ విరమణ చేసిన తర్వాత కూడా సర్వీసులో కొనసాగుతోన్న ఈఎన్‌సీ మురళీధర్‌రావును రాజీనామా చేయాలని మంత్రి ఆదేశించారు. రామగుండం ఈఎన్‌సీగా ఉండి.. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలు, పంప్‌హౌస్‌లకు సంబంధించిన పనులను పర్యవేక్షిస్తున్న వెంకటేశ్వర్లును తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

ఆట

# బుమ్.. బుమ్.. బుమ్రా

**ఐసీసీ ర్యాంకుల్లో అగ్రస్థానం.. జస్ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత.. ఆకాశానికెత్తిన ఇంగ్లాండ్ మీడియా**



ఇంగ్లాండ్‌తో జరిగిన రెండు టెస్టుల్లో అదరగొట్టిన భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా మరో అరుదైన ఘనతను సాధించాడు. ఐసీసీ టెస్టు ర్యాంకుల్లో అగ్రస్థానానికి చేరుకున్నాడు.వైజాగ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఏకంగా తొమ్మిది వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో మూడు స్థానాలకు ఎగబాకిన బుమ్రా నంబర్ వన్ ర్యాంక్‌కు చేరాడు. టెస్టు ర్యాంకుల్లో ఓ భారత పేసర్ అగ్రస్థానంలో నిలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. బుమ్రా 881 పాయింట్లు సాధించగా.. కగిసో రబాడ (851) రెండో స్థానంలో నిలిచాడు. ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న అశ్విన్ (841) రెండు ర్యాంకులు కిందికి దిగజారాడు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో ఒక మ్యాచ్ మాత్రమే ఆడిన రవీంద్ర జడేజా (746) రెండు స్థానాలు దిగజారి 9వ స్థానానికి పరిమితమయ్యాడు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (828), జోష్ హేజిల్ వుడ్ (818) నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు.బ్యాటింగ్ విభాగంలో న్యూజిలాండ్ స్టార్ కేన్ విలియమ్సన్ (864) అగ్రస్థానంలో ఉన్నాడు. భారత్ నుంచి విరాట్ కోహ్లీ (760) మాత్రమే టాప్-10లో నిలిచాడు. విరాట్ 7వ స్థానంలో కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో తొలి రెండు స్థానాలు భారత ఆటగాళ్లవే. రవీంద్ర జడేజా (416), రవిచంద్రన్ అశ్విన్ (326) ముందు వరుసలో ఉన్నారు. అక్షర్ పటేల్ (286) ఐదో స్థానంలోకి దూసుకొచ్చాడు.

**భారత్ సృష్టించిన గొప్ప బౌలర్.. బుమ్రాపై ఇంగ్లాండ్ మీడియా ప్రశంసలు**

విశాఖ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఇంగ్లాండ్‌పై టీమ్ ఇండియాఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.బజ్‌బాల్ ఆటతో ప్రత్యర్థి కంగారు పెట్టినా.. ఆ జట్టును మన బౌలర్లు కట్టడి చేసిన తీరు అద్భుతం. ముఖ్యంగా స్టార్ పేసర్ బుమ్రా మొత్తం 9 వికెట్లు తీసి.. విజయంలో కీలక పాత్ర పోషించాడు. సిరీస్‌ను 1-1తో సమం చేయడంలో ముఖ్య భూమిక పోషించిన అతడిపై ప్రశంసలు వెల్లువెత్తున్నాయి. అతడి ప్రతిభను ఇంగ్లాండ్ మీడియా మెచ్చుకుంది.బుమ్రా బంతులకు తమ వద్ద సమాధానమే లేనట్లుగా.. ఇంగ్లాండ్ బ్యాటర్లు వెనుదిరిగారు. ముఖ్యంగా కెప్టెన్ బెన్‌స్టోక్స్ అతడి బంతిని ఎదుర్కోలేక.. ఔటైన అనంతరం బ్యాట్ కిందపడేసిన విషయం అందరికీ గుర్తుంటుంది. మ్యాచ్ అనంతరం స్టోక్స్ కూడా బుమ్రాను అద్భుతమైన బౌలర్‌గా పేర్కొన్నాడు. టీ20 క్రికెట్ నుంచి అతడు ఎదిగిన తీరుపై ఇంగ్లాండ్ మీడియా ప్రశంసలు కురిపించింది. "టీ20 క్రికెట్ ప్రపంచంలోనే అత్యుత్తమ టెస్టు బౌలర్‌గా బుమ్రాను సృష్టించింది. మలింగా నుంచి బుమ్రా ఎంతో నేర్చుకున్నాడు. టెస్టు క్రికెట్‌లో గొప్ప ప్రభావాన్ని చూపించడానికి అతడి వైట్ బాల్ నైపుణ్యాలను ఉపయోగిస్తున్నాడు"- ది టెలిగ్రాఫ్ "బుమ్రా బౌలింగ్‌తో నెక్స్ట్ టైమ్ తెల్లవారుజామున 4 గంటలకే అలారం మోగుతుంది"-బీబీసీ "అతడు ఆటలో దిగ్గజం. భారత్ సృష్టించిన గొప్ప సీమర్. సీమ్ బౌలింగ్ గొప్ప కళ. భారత పిచ్‌లపై మ్యాజిక్ చేయడం ఇంకా కష్టం" -ఇండిపెండెంట్ యూకే."బుమ్రా ప్రపంచస్థాయి బౌలర్. రివర్స్ స్వింగ్‌తో అతడు సాధించిన వికెట్లు అద్భుతం"-ది డెయిలీ మెయిల్

## 0.45 సెకన్లలోనే క్యాచ్..

**అలాంటివి మరెన్నో పట్టేస్తా: రోహిత్**

ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో ఒక క్యాచ్, ఒక రనౌట్ టీమ్‌ఇండియాను విజయం వైపు నడిపించాయి. కేవలం 0.45 సెకన్లలోనే దూసుకొచ్చిన బంతిని భారత కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతంగా ఒడిసిపట్టాడు.అది ఓలీ పోప్ వికెట్. తొలి టెస్టులో భారత్ ఓటమికి కారణమైన 196 పరుగుల ఇన్నింగ్స్‌ను ఆడిన బ్యాటర్. ఇక రెండోది.. పర్యటక జట్టు సారథి బెన్ స్టోక్స్‌ను శ్రేయస్ అయ్యర్ డైరెక్ట్ హిట్‌తో రనౌట్ చేశాడు. తాజాగా రోహిత్ తాను పట్టిన క్యాచ్ గురించి స్పందించిన వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది. అశ్విన్ బౌలింగ్‌లో పోప్ ఇచ్చిన క్యాచ్‌ను రోహిత్ పట్టాడు."స్లిప్‌లో ఉండే ఫీల్డర్లు నిశ్చలంగా ఉండాలి. ఆ సమయంలో త్వరగా ప్రతిస్పందించాల్సిన అవసరం ఉంటుంది. ఎల్లవేళలా సిద్ధంగా ఉంటూ క్యాచ్ కోసం వేచి చూడాలి. ఓలీ పోప్ క్యాచ్‌ను పట్టడం ఆనందంగా ఉంది. ఇది చాలా కీలకమైన వికెట్. అద్భుత ఫామ్‌లో ఉన్న అతడిని త్వరగా పెవిలియన్‌కు చేర్చగలిగాం. ఈ క్యాచ్ మాత్రమే కాదు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో సిరీస్‌లోని మిగతా మ్యాచుల్లోనూ ఇలాంటివెన్ని వచ్చినా పడతా. కొన్నిసార్లు బంతి చాలా వేగంగా వచ్చేస్తుంది. సత్వరం స్పందించకపోతే బంతి మన శరీరాన్ని గాయపరుస్తుంది. అందుకే, మన చేతులు సరైన సమయానికి సరైన ప్రదేశంలో ఉండాలి" అని రోహిత్ వ్యాఖ్యానించాడు.ఇంగ్లాండ్‌తో మిగతా మూడు టెస్టులకు భారత జట్టును ప్రకటించేందుకు మేనేజ్‌మెంట్ కసరత్తు చేస్తోంది. విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ వస్తే ఎవరిని? పక్కన పెడతారనేది ఆసక్తికరంగా మారింది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకి విశ్రాంతినిస్తారని తెలుస్తోంది. బుమ్రాకి రెస్ట్ ఇస్తే అతడి స్థానంలో సిరాజ్ లేదా షమీ వస్తారు. పేస్ బౌలింగ్ భారాన్నిమోయాల్సిఉంటుంది. రెండు టెస్టుల్లోనూ విఫలమైన శ్రేయస్ అయ్యర్‌ను పక్కన పెట్టినట్లు వార్తలు వస్తున్నాయి.



## వారు రంజీల్లో ఆడాల్సిందే..

ఈ యువ బ్యాటర్ వేగంగా నేర్చుకొనే ప్లేయర్: సన్నీ రెండో టెస్టులో ఇంగ్లాండ్‌ను చిత్తు చేయడంలో బౌలింగ్ పరంగా బుమ్రా కీలక పాత్ర పోషిస్తే.. బ్యాటింగ్‌లో యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ అదరగొట్టేశారు.మరీ ముఖ్యంగా యశస్వి (209) డబుల్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఈ యువ బ్యాటర్‌పై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇతర బ్యాటర్లు తమ వికెట్లను ఇంగ్లాండ్ బౌలర్లకు బహుమతిగా ఇస్తే.. యశస్వి ఒక్కడే వారిపై ఆధిపత్యం ప్రదర్శించాడని కొనియాడాడు."తొలి టెస్టులో చేజారిన సెంచరీని రెండో టెస్టులో మూడంకెల స్కోరుగా మలిచాడు. కెరీర్‌లో తొలి ద్విశతకం పూర్తి చేసుకున్నాడు. యశస్విని చూస్తుంటే చాలా వేగంగా నేర్చుకొనే ఆటగాడిగా అనిపిస్తున్నాడు. టీమ్‌ఇండియాకు ఇలాంటి భారీ ఇన్నింగ్స్‌లు అవసరం. ఎవరో ఒకరు భారీగా పరుగులు చేస్తేనే మ్యాచ్‌పై పట్టు సాధించేందుకు అవకాశం దక్కుతుంది. తొలి టెస్టులో మాదిరిగా రెండో మ్యాచ్‌లోనూ చాలా మంది భారత ఆటగాళ్లు తమ వికెట్లను ఇంగ్లాండ్ బౌలర్లకు అప్పనంగా సమర్పించారు. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచినప్పటికీ.. కొందరి ఫామ్ ఆందోళనకరంగానే ఉంది. మిగతా టెస్టుల్లోనూ ఇదే విధమైన ఆటతీరును ప్రదర్శిస్తే మొదటికే మోసం వస్తుంది. ఇంగ్లాండ్‌పై ఒత్తిడిని కొనసాగిస్తేనే సిరీస్ మనదవుతుంది" అని సునీల్ గావస్కర్ వ్యాఖ్యానించాడు."ఫామ్ కోల్పోయిన ప్రతి ఒక్కరూ రంజీల్లో ఆడి పరుగులు సాధించాలి. అప్పుడే వారికి నమ్మకం వస్తుంది. భారీ టెస్టు సిరీస్‌లో వరుసగా విఫలం కావడం తీవ్ర నిరుత్సాహానికి గురి చేస్తోంది. ఇప్పటికే రంజీ ట్రోఫీ జరుగుతోంది. విఫలమవుతున్న వారికి ఇది అద్భుత అవకాశం. టెస్టు సిరీసుల్లో రాణించాలంటే ముందు రంజీల్లో కొన్ని మ్యాచ్‌లు ఆడాలి" అన్నారు

## మా విజయానికి కారణమదే.. మేం అనుకున్నదే చేసి చూపించాం

**భారత కెప్టెన్ సహరన్**

ఐదోసారి అండర్ 19 వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడంపై భారత కెప్టెన్ ఉదయ్ సహరన్ ఆనందం వ్యక్తం చేశాడు.స్వల్ప వ్యవధిలో కీలకమైన నాలుగు వికెట్లను కోల్పోయిన టీమ్‌ఇండియాను సచిన్ దాస్‌తో కలిసి సహరన్ గెలిపించాడు. అతడికే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరగనుంది."నా ఆటతీరుపై నాకు నమ్మకముంది. బ్యాటింగ్ కోసం మైదానంలోకి అడుగు పెట్టినప్పుడు చివరి వరకూ క్రీజ్‌లో ఉండాలని ముందే నిర్ణయించుకున్నా. ఒక మంచి భాగస్వామ్యం పడితే చాలు విజయం సాధించడం పెద్ద కష్టం కాదని విశ్వసించా. ఎలాంటి రిస్క్ తీసుకోకుండా.. మ్యాచ్‌ను చివరి వరకూ తీసుకెళ్లాలని మనసులోనే అనుకుంటూ ఉన్నా. నేను కేవలం ఆరు ఫోర్లను మాత్రమే కొట్టా. అందులో నాకెలాంటి బాధ లేదు. ఇలా ఆడటం మా నాన్న నుంచి నేర్చుకున్నా. ఆయన కూడా క్రికెటర్ కావాలనుకున్నారు. అవసరమైతే చివర్లో భారీ షాట్లు కొట్టాలని భావించా. నేను క్రీజ్‌లో ఉండటమే చాలా ముఖ్యమని తెలుసు.నేను బ్యాటింగ్‌కు వచ్చే సమయానికి బంతి ఎక్కువగా బౌన్స్ అవుతోంది. పేసర్లకు అనుకూలంగా ఉంది. అందుకే, తొలుత స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోయా. బంతి పాతబడిన కొద్దీ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారింది. అప్పటికీ బంతి బౌన్స్ అవుతున్నా.. మేం క్రీజ్‌లో కుదురుకోవడంతో పెద్ద కష్టం అనిపించలేదు. సచిన్ దాస్‌తో కూడా ఒకటే చెప్పా. చివరి వరకూ క్రీజ్‌లో ఉండేందుకు ప్రయత్నించు. నేనూ ఉంటా. నువ్వూ ఉండు. అప్పుడు మ్యాచ్ గెలవడం తేలికవుతుందని చెబుతా. అలా జరగకపోతే పరుగులు రాబట్టడం చాలా కష్టమవుతుంది. బౌండరీ లైన్ ఆవల మా కోచింగ్ సిబ్బంది మమ్మల్ని ప్రోత్సహించారు. నా కెప్టెన్సీలో సెమీస్‌లో విజయం సాధించి ఫైనల్‌కు చేరుకోవడం బాగుంది. అక్కడా నాణ్యమైన ఆటతీరుతో ఛాంపియన్‌గా నిలుస్తామని భావిస్తున్నా. తుది పోరుకు ముందు ఈ సెమీస్ మ్యాచ్ మాకు మంచి ప్రాక్టీస్ అయినట్లే" అని సహరన్ వెల్లడించాడు.టార్గెట్ 245 పరుగులు.. అప్పటికే 32 పరుగులకే నాలుగు వికెట్లు పడ్డాయి. మంచి ఫామ్‌లో ప్రత్యర్థి దక్షిణాఫ్రికా బౌలర్లు. ఇలాంటి సమయంలో ఇన్నింగ్స్‌ను కెప్టెన్ ఉదయ్ సహరన్‌తో కలిసి సచిన్ దాస్ ఐదో వికెట్‌కు ఏకంగా 171 పరుగులు జోడించాడు. సెంచరీకి చేరువగా వచ్చిన సచిన్ (96: 95 బంతుల్లో 11 ఫోర్లు, ఒక సిక్స్) నాలుగు పరుగుల దూరంలో పెవిలియన్‌కు చేరాడు. అయినా, ఒత్తిడిలోనూ నిలకడగా ఆడిన ఉదయ్ సహరన్ (81: 124 బంతుల్లో 6 ఫోర్లు) జట్టు విజయానికి మరో నాలుగు పరుగులు అవసరమైన సమయంలో రనౌటయ్యాడు. చివరికి భారత్ 8 వికెట్ల నష్టానికి 48.5 ఓవర్లలో 248 పరుగులు చేసి విజయం సాధించింది.






## పెళ్లి వేడుకకు సీఎం రేవంత్‌ను ఆహ్వానించిన దిల్‌రాజ్

తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు తన కుటుంబంతో ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. దిల్ రాజు, అతని సోదరుడు శిరీష్, కుమార్తె, అల్లుడు, దిల్ రాజు సోదరుని కుమారుడు ఆశిష్ ఈరోజు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో వున్నారు. అయితే ఇదేదో దిల్ రాజు పరిశ్రమ తరపున వెళ్లి కలిసింది కాదు, అతను వ్యక్తిగతంగా తన ఇంట్లో పెళ్లి వేడుకలకు ఆహ్వానించడానికి కలిశారు.దిల్ రాజు సోదరుని కుమారుడు ఆశిష్ వివాహం త్వరలో జరగబోతోంది, అందుకే ఇటు పరిశ్రమలోని, అటు రాజకీయ, వ్యాపార రంగంలో వున్నవారిని దిల్ రాజు కుటుంబంతో సహా వెళ్లి వ్యక్తిగతంగా అందరికీ శుభలేఖలు ఇచ్చి పెళ్ళికి ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు ముఖ్యమంత్రిని కలిసి ఆశిష్ వివాహానికి ఆహ్వానించారని తెలిసింది. కొన్ని రోజుల క్రితం తెలంగాణా మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ని కూడా కలిసి శుభలేఖ అందచేశారు. అంతకు ముందు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ని కూడా కలిసి అహ్వాన పత్రిక అందచేశారు. ఇక పరిశ్రమలో ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్, నాగార్జున, వెంకటేష్ ఇలా అందరినీ వ్యక్తిగతంగా వెళ్లి కలిసి పెళ్ళికి పిలిచారు.

## సిద్దు జొన్నలగడ్డ బొమ్మరిల్లు భాస్కర్ కాంబినేషన్

**జాక్ టైటిల్‌ను ఖరారు చేస్తూ ప్రకటన**

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ హీరోగా, స్క్రీన్ రైటర్‌గా, కో ఎడిటంగా, క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఎలు విభాగాల్లో తన సత్తాను చాటుకుంటూ.. తన మల్టీటాలెంట్‌ను ప్రదర్శిస్తున్నారు. డీజే టిల్లు సినిమాతో తిరుగులేని బ్లాక్ బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఎంతో సెలెక్టివ్‌గా సినిమా కథలను ఎంచుకుంటున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన 'టిల్లు స్క్వేర్' సినిమాతో పాటు బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న.. ఈ చిత్రానికి టైటిల్ ఖరారు చేస్తూ.. తాజాగా మేకర్స్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'జాక్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లుగా తెలుపుతూ.. సిద్దు జొన్నలగడ్డ పుట్టినరోజు స్పెషల్‌గా టైటిల్ లుక్ పోస్టర్‌తో పాటు.. మేకర్స్ విడుదల చేసిన మోషన్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. 'కొంచెం క్రాక్' అనేది ట్యాగ్‌లైన్.



## ఈగిల్ మేకింగ్ వీడియో అదుర్స్

హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించేందుకు రెడీగా ఉంటాడు టాలీవుడ్ మాస్ హీరో మాస్ మాహరాజా. ఎప్పటికప్పుడు సరికొత్త కంటెంట్.. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఎంట్టంల్గ÷న్ కూడా చేస్తుంటారు. ఇక గతేడాది వరుసగా హిట్స్ అందుకున్న రవితేజా.. తాజాగా ఈగిల్ సినిమాతో మన ముందుకు వస్తున్నారు. డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈమూవీ నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ మూవీపై మరింత హైప్ పెంచేశాయి. ఫిబ్రవరి 9న ఈ మూవీ అడియన్స్ ముందుకు రానున్న క్రమంలో.. ఈగిల్ మూవీ నుంచి మేకింగ్ వీడియో రిలీజ్ అయింది. ఆ వీడియో ఇప్పుడు అంతటా హాట్ టాపిక్ అవుతోంది. ఈగిల్ నుంచి రీసెంట్గా రిలీజ్ అయిన మేకింగ్ వీడియో.. సినిమా పై విపరీతంగా అంచనాలను పెంచేదిగా ఉంది. ఇంకా చెప్పాలంటే.. టీజర్, ట్రైలర్ ను మించిపోయి మరింత క్యూరియాసిటిని కలిగిస్తోంది. బ్యాగ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ అదిరిపోయాయి. దీంతో ఈ వీడియో ప్రస్తుతం యూట్యూబ్ లో ట్రెండ్ అవుతోంది.

జనంసాక్షి సినిమా

## ఓ స్టార్ ప్రొడ్యూసర్ మోసం చేశాడు

**లబోదిబోమన్న హీరోయిన్ మాల్వీ మల్హోత్రా**



సినిమా ఇండస్ట్రీలో రాణించడం అంతా సులభం కాదు.. చాలా మంది ఎన్నో కష్టాలు ఎదుర్కొని సినిమాల్లో రాణిస్తూ ఉంటారు. కొంతమంది సినిమాలోకి రావడానికి ఇబ్బంది పడితే మరికొంతమంది సినిమాల్లోకి వచ్చిన తర్వాత కొన్ని తమ చుట్టూ జరుగుతున్న సంఘటనలు ఇబ్బంది పడుతుంటారు. తాజాగా తాను కూడా.. ఓ స్టార్ ప్రొడ్యూసర్ కారణంగా ఇబ్బంది పడ్డానని.. ఇంకో మాటలో చెప్పాలంటే మోసపోయానని అంటోంది హీరోయిన్ మాల్వీ మల్హోత్రా.. మాల్వీ మల్హోత్రా! బుల్లితెర నుంచి సినిమాల్లోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ తనకొచ్చిన సినిమాలు చేసుకుంటూ పోతోంది. యంగ్ హీరో రాజ్ తరుణ్ సరసన తిరగబడరా సామీ తెలుగు మూవీలోనూ నటిస్తోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాల్లోనే ఓ బాలీవుడ్‌లో తనకు ఎదురైన ఓ చేదు సంఘటన గురించి చెప్పి..లబోదిబో మంది.

## రాజమౌళిపై జేమ్స్ కామెరూన్ ప్రశంసలు

దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రంపై ఇంకా ప్రశంసల వర్షం కురుస్తూనే ఉంది. మరీ ముఖ్యంగా ఆస్కార్ అవార్డ్ వేదికపై పలువురు హాలీవుడ్ దిగ్గజాలు ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. వారిలో దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ ఆర్ఆర్ఆర్ సినిమాను చూసి ఆశ్చర్యపోయినట్లుగా చెప్పుకొచ్చారు. అంతేకాదు, రాజమౌళిని షేక్స్పియర్‌తో పోల్చారు. రాజమౌళి కూడా జేమ్స్ కామెరూన్‌ని కలవడంపై స్పందించారు. 'కలో.. నిజమో అని ఇప్పటికీ నమ్మలేక పోతున్నా.. నేను డైరెక్ట్ చేసిన సినిమాను అంతటి దిగ్గజ దర్శకుడు విశ్లేషించడాన్ని ఎప్పటికీ మర్చిపోలేను' అని రాజమౌళి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇప్పుడు మరోసారి రాజమౌళిపై జేమ్స్ కామెరూన్ ప్రశంసలు కురిపించడంతో.. ఆర్ఆర్ఆర్ ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. ఆ వివరాలలోకి వెళితే.. తాజాగా 51వ వార్షిక శాటర్న్ అవార్డుల వేడుకను అమెరికాలో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ వేడుకలో జేమ్స్ కామెరూన్.. రాజమౌళి ప్రస్తావన తెచ్చారు. 'ఆర్ఆర్ఆర్'తో ఇండియన్ దర్శకుడు రాజమౌళి అద్భుతం చేశారు. ఆయనని కలవడం ఎప్పటికీ మరిచిపోలేను. ప్రపంచవేదికపై ఇండియన్ సినిమాను చూడడం హ్యాపీగా అనిపించిందని.. జేమ్స్ కామెరూన్ చెబుతున్న వీడియో ఒకటి సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన భారతీయులందరూ.. మరోసారి రాజమౌళికి థ్యాంక్స్ చెబుతున్నారు. తెలుగు సినిమా స్థాయిని ప్రపంచ పటంపై నిలపడమే కాకుండా.. హాలీవుడ్‌కు చెందిన దిగ్గజ దర్శకులను సైతం మెప్పించిన జక్కన్న అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ కామెంట్స్‌తో రాజమౌళి పేరు మరోసారి టాప్‌లో ట్రెండ్ అవుతోంది.




## అంబాజీపేట మ్యారేజ్ బాండ్ విజయం

**సక్సెస్ హీరోగా సుహాస్**

గత వారం విడుదలైన 'అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్' సినిమా మంచి టాక్ ని సొంతం చేసుకోవడమే కాకుండా, బాక్స్ ఆఫీస్ దగ్గర కూడా వసూళ్లు బాగానే రాబట్టింది. దర్శకుడు దుష్యంత్ ఈ సినిమా కథ ఒక యదార్థ సంఘటన ఆధారంగా రాసుకున్నది. ఇందులో నటించిన శరణ్య ప్రభాకర్, సుహాస్ లకు మంచి పేరు తీసుకురావటమే కాకుండా, సుహాస్ కి కథానాయకుడిగా ఈ సినిమా వరసగా మూడో విజయాన్ని అందించింది. సుహాస్ ఇంతకు ముందు 'కలర్ ఫోటో' అనే సినిమాలో కథానాయకుడిగా నటించగా ఆ సినిమా ఓటిటి లో విడుదలైంది. అయితే ఆ సినిమా జాతీయ అవార్డు గెలుచుకుంది. ఆ తరువాత 'రైటర్ పద్మభూషణ్' లో కథానాయకుడిగా చేసిన సుహాస్ కి ఆ సినిమా అటు మంచి పేరుతో పాటు, డబ్బులు కూడా తెచ్చింది. అది రెండో విజయం. ఇప్పుడు మూడో సినిమా 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' చేసాడు, ఇది ఇప్పటికే బ్రేక్ ఈవెన్ అయింది, మంచి విజయం సాధించింది.సుహాస్ కథానాయకుడిగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటున్నాడు, ఎదో పాటలు, లేదా వాణిజ్యపరమైన విలువలు ఉండాలి అన్నట్టుగా కాకుండా, సినిమాకి కథ ముఖ్యం, అందుకని తన ప్రతిభ చూపించుకోవడానికే వుండే విధంగా కథలని ఎంచుకుంటున్నాడు. ఇప్పుడు విజయవంతమైన ఈ మూడు సినిమాలు కూడా ఒకదానితో ఒకటి పోలిక లేకుండా ఉండేవే. సుహాస్ చేతిలో ఇంకా అరడజను చిత్రాలు వున్నాయి, కొత్తవాళ్లు కథలు చెప్తున్నారు, వింటున్నాడు కూడా. చిన్న నిర్మాతలకి, కొత్త దర్శకులకి సుహాస్ వున్నాడు అన్న భరోసా కల్పిస్తున్నాడు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
08 ఫిబ్రవరి 2024

# గెలలపై మచ్చలు.. తగ్గిన కల్లు ఉత్పత్తి

- తాటి,ఈత చెట్ల కు వాతావరణ బీమా పథకం వర్తింపజేయాలి
- గీత కార్మికుల సంక్షేమం కోసం ఐదు వందల కోట్లు కేటాయించాలి
- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్



**ములుగు ప్రతినిధి,ఫిబ్రవరి07(జనం సాక్షి):** ప్రకృతి వైపరీత్యాలతో గత ఐదు నెలలు గా అక్టోబర్,నవంబర్,డిసెంబర్,జనవరి, పిబ్రవరి తాటి చెట్ల గెలలు మచ్చలు తేలి కల్లు ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయి గీత కార్మికులు పూర్తిగా నష్టపోతు పూట గడువని స్థితిలో అల్లాడుతున్నారని ప్రభుత్వం తక్షణమే తాటి ఈత చెట్లకు. పంటల బీమా లాగ వాతావరణబీమా పథకం అమలు చేయాలనీ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్బంగా రవిగౌడ్ మాట్లాడు తూ ఈనెల 8నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో కల్లు గీత కార్మికుల సమస్య ల పై చర్చించి గీత కార్మికుల సంక్షేమం కోసం ఐఐదు వందల కోట్లు బర్జెట్ లొ కేటాయించాలని రవి గౌడ్ ప్రభుత్వాన్ని కొరారు.ఏజెన్సీ లొ అనాదిగా గీత వృత్తి చేస్తున్నా గీత కార్మికుల సోసైటీ లను తక్షణమే పునరుద్దరణ చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఎలాంటి షరతులు లేకుండా వృత్తి పింఛన్ ఇవ్వాలని అన్నారు.టాడి కార్పొరేషన్ నుండి ఇస్తున్నా నిధులను పెంచాలని అన్నారు.వృత్తి పరంగా మృతి చెందిన గీత కార్మికుల కు ఇచ్చే ఎక్స్ గ్రేషియాకు సంబందించిన జీవో తక్షణమే విడుదల చేయాలని అన్నారు.ప్రమాదాలు జరుగకుండా సెప్టి మోకులు అందించాలని అన్నా రు.తాటి చెట్ల పై నుండి పడిన గీత కార్మికుల కు ప్రవేట్ హాస్పిటల్ లొ ఉచితంగా వైద్యం అందేలా చూడాలని అన్నారు.కల్లు గీత కార్మికుల సమస్య లు పరిష్కారం చేయకపోతే పోరాటాలు తప్పవని రవిగౌడ్ అన్నారు.గీత కార్మికుల సమస్య ల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని రవిగౌడ్ గీత కార్మికుల కు పిలుపు నిచ్చారు.

# విద్యార్థినుల మృతిపై సమగ్ర విచారణ జరపాలి

- దోషులను శిక్షించాలి : చైతన్య మహిళా సంఘం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** భువనగిరి ఎస్సీ హాస్టల్ విద్యార్థులైన భవ్య ,వైష్ణవిల మృతిపై సమగ్ర విచారణ జరపాలని చైతన్య మహిళా సంఘం కన్వీనర్, కో-కన్వీనర్లు బి.జ్యోతి, శ్రీదేవి, రాధ డిమాండ్ చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో విద్యార్థినుల మృతిపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసును సమగ్ర విచారణ జరిపి దీనికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్‌గా హాస్టల్‌కు వచ్చే ఆటో డ్రైవర్‌పై పలు అనుమానాలున్నాయని, ఆటో డ్రైవర్ తరుచుగా వార్డెన్‌తోపాటు హాస్టల్ సిబ్బందిని షాపింగ్‌కు తీసుకెళ్లేవాడని, విద్యార్థినులతో తరుచూ గొడవపడేవాని, ఈ విషయంపై ఉన్నతాధికారులకు విద్యార్థినులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వారు వెల్లడించారు. ఆటోడ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించాలని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వ హాస్ట ల్లో పిల్లలు కనిపించకపోయినా, వారు మృతి చెందిన హాస్టల్ వార్డెన్ బాధ్యత వహించాల్సి వస్తుందని, వెంటనే హాస్టల్ వార్డెన్ ను తొలగించి , విచారణ అధికారిని నియమించడం వల్ల చాలా వాస్తవాలు బయటపడతాయని సూచించారు. వార్డెన్ ను సస్పెండ్ చేయకుండా విచారణ అధికారి ని నియమించడం వల్ల ప్రయోజనం ఉండదని సూచించారు. భువనగిరిలో హాస్టల్ విద్యార్థులు భవ్య, వైష్ణవి ఆత్మహత్యలపై దర్యాప్తు చేసి నిందితులను శిక్షించాలని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆందోళన చేసిన 20 మంది వివిధ పార్టీల నాయకుల పై కేసు నమోదు చేయడం విచారకరమని, బాధిత కుటుంబాలతో పాటు వివిధ పార్టీల నాయకులు రాస్తారోకో చేయగా అరగంట పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిందని, ఇది తెలుసుకున్న ఎస్ఐ మాధవ్ గౌడ్ అక్కడికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి రాస్తారోకోను విరమింపజేసి ,తిరిగి వీరిపై కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నో హామీలతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ వారు, విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని సోషల్ మీడియాలో ప్రచారాలు చేయడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. వివిధ పార్టీల నాయకుల సహాయంతోనే కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కింది అన్న విషయాన్ని ముఖ్యమంత్రి మరవకూడదని, ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు సమస్య పట్ల ఆందోళన చేయడం వారి హక్కు.. పిల్లలు పోగొట్టుకున్న తల్లిదండ్రులు తమ కడుపు కాలి ఆందోళన చేయకుండా ఎలా ఉంటారు? వీరి ఆందోళనకు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలపడం నేరం ఎలా అవుతుంది? అని ప్రశ్నించారు. పదో తరగతి చదువుతున్న భవ్య , వైష్ణవి మృతిపై వెంటనే విచారణ చేపట్టి, కారకులు అయినవారి పై చర్య తీసుకుంటేనే, హాస్టల్‌ను ఖాళీ చేసిన విద్యార్థులందరూ వచ్చే అవకాశముందని, నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వివిధ పార్టీల నాయకులపై పెట్టిన కేసులు తొలించాలని డిమాండ్ చేశారు.

కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌లో

# స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు చర్యలు

- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, అధికారులతో సమీక్ష..



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (జనం సాక్షి):** కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు చర్యలు తీసుకొవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి కలెక్టర్ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో సంబంధిత కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పనలో స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలలో ప్రాధాన్యత కల్పింస్తి5 వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహమూర్తి, పరిశ్రమల మౌలిక సదుపాయాల జోనల్ మేనేజర్ సంతోష్, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మాధవి, జిల్లా కార్మిక సంక్షేమ అధికారి రమేష్ బాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సుభాష్ గణేష్ ఈకోటెక్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కార్మల్ హైస్కూల్ డైమండ్ జూబ్లీ







**(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి) :** మందమర్రి పట్టణంలో మంగళవారం రాత్రి కార్మల్ హైస్కూల్ డైమండ్ జూబ్లీ అత్యంత వైభవంగా జరిగింది. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు,మంచిర్యాల జిల్లా పరిషద్ ఛైర్ పర్సన్ నల్లాల భాగ్య లక్ష్మి, ఆదిలాబాద్ క్యాతలిక్ దయాసిస్ బిషప్ ఫాదర్ ప్రిన్స్, మాజీ స్కూల్ ప్రిన్సిపల్స్ మదర్ డోమినిక్, ఫాదర్ థామస్ నిలియని, మాజీ బిషప్ ఫాదర్ కున్నథ్, ప్రస్తుత కార్మల్ అకాడమీ డైరెక్టర్, ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ తదితరులు పాల్గొన్నారు. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పాఠశాల అభ్యున్నతి కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఫాదర్ రెక్స్ పాఠశాల రిపోర్ట్ సమర్పించారు.ఆన్లైన్ విద్య ను గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వెలుగు కార్యక్రమం ను ముందుకు తీసుకుని వెళుతున్నాము అన్నారు.బిషప్ ప్రిన్స్ మాట్లాడుతూ తమ సంస్థ కులమతాలకు అతీతంగా, ఒక సెక్యూలర్ భావాలతో 63 ఏండ్లుగా సంస్థను నడుపుతున్నామని పేర్కొన్నారు.మాజీ విప్ నల్లాల ఓదెలు మాట్లాడుతూ పాఠశాల లో తాను చదువుకున్న రోజులను గుర్తు చేశారు. సీనియర్ జర్నలిస్టు, పాఠశాల పూర్వ విద్యార్థి మునీర్ మాట్లాడుతూ పాఠశాల లో చదువు, సంస్కారం రెండు నేర్పుతారు, అన్నారు. మానవత్వం ఉట్టి పడే ఫాథర్స్, సిస్టర్స్, టీచర్స్ పాఠశాలలో ఉన్నారన్నారు.వేలాది మంది విద్యార్థులు, పూర్వవిద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్న ఈ కార్యక్రమం లో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.అతిదులను, ఫాథర్స్, సిస్టర్స్ ను ఘనంగా సత్కరించారు.




# ఎన్నికల సర్వేలకు కేరాఫ్ 'జనంసాక్షి'

- నిజాలను నిర్బయంగా రాయడంలో ఆ పత్రికది కీలక పాత్ర
- క్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :** ఎన్నికల సర్వేలకు కేరాఫ్ గా నిలుస్తూ నిజాలను నిర్భయంగా రాయడంలో జనం సాక్షి పత్రిక కీలకపాత్ర పోషిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు ఎఫ్ఎసిఎస్ బ్యాంకు చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, (జనంసాక్షి) పాలకుర్తి నియోజకవర్గ రిపోర్టర్ సలేంద్ర సోమన్న లతో కలిసి జనం సాక్షి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాయడంలో ముందుంటూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జనం సాక్షి పత్రిక పనిచేస్తుందని అన్నారు, కరోనా విపత్కర పరిస్థితుల్లో పేపర్ పేజీలు పెంచి, ప్రత్యేక కథనాలు ప్రచురించిందని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా ద్వారా కృషి చేస్తూ, ఎన్నికల సర్వేలకు కేరాఫ్ గా ఉంటూ, ముందుగా తుది ఫలితాలను ప్రకటిస్తుందని గుర్తు చేశారు, జనం నాడీ పట్టడంలో జనం సాక్షి పత్రిక ముందుంటుందని కొనియాడారు, రాబోయే రోజుల్లో జనంసాక్షి దినపత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు, నాయకులు మాచర్ల ఎల్లయ్య, చిలువేరి పెంటయ్య, కడుదుల కర్ణాకర్ రెడ్డి, ఎడవెల్లి కృష్ణ, బాలు నాయక్, కటారి పాపారావు, ఎండి అబ్బా సాలి, ఎండి వహీద్, పోశాల వెంకన్న, శ్రీ పాల్,గణపురం సురేష్, సురేష్ నాయక్, వెంకట్ నాయక్, దొంతమల్ల గణేష్, మామిండ్ల శోభన్ బాబు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా రెవెన్యూ అధికారులు

# బాధ్యతను గుర్తెరిగి పని చేయాలి

- 'జనం కోసం' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో, శేరిలింగంపల్లి మండల రెవెన్యూ కార్యాలయం పరిధిలో రెవెన్యూ అధికారులు ఎప్పుడూ వివాదాస్పదంగానే వ్యవహరించారని... వీళ్ళ మీద లెక్కపెట్టే సందర్భాలు తప్ప గత కొన్ని ఏళ్లుగా వందల ఎకరాల విలువైన భూమి అన్యాక్రాంతం అయిపోవడంలో రెవెన్యూ అధికారులకు పరోక్ష పాత్ర అని 'జనం కోసం' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ ఆర్టీవో, శేర్లింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్, జోనల్ కమిషనర్లకు ఆయన గంగారం పెద్ద చెరువు పరిరక్షణను కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగారం పెద్ద చెరువుపై శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపించే శిఖం భూమి, చెరువులోని అంతర్గత భూమి అన్నివైపుల నుండి ఆక్రమణకు గురవుతూ చూస్తుండగానే అన్యాక్రాంతం అయిపోతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు భూ ఆక్రమణ దారుల కబ్జాల నుండి ప్రభుత్వ భూమిని కాపాడలేకపోతున్నాయని, హెచ్చరిక నోటీసుల విషయంలో అధికారుల మౌనంపై ఉన్నతాధికారుల దర్యాప్తును నిజాయితీగా కొనసాగించి చెరువు రక్షణకై కఠిన చర్యలు తీసుకోవాలని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరు మీద చుక్క నీరు లేకుండా చేసి 8 ఏండ్లు దాటిపోయింది. ఓవైపు అభివృద్ధి పనుల తాత్సారంతో చుక్కనీరు లేకపోగా పెద్ద పెద్ద సంస్థల నిర్మాణాలు చెరువును ఆక్రమిస్తూ వాటి డ్రైనేజీని సైతం చెరువులోకి వదలుతూ 'లేక్ బ్రీజ్' ల పేరుతో కోట్లలో వ్యాపారాలు చేసుకుంటున్నాయని కసిరెడ్డి దుయ్యబట్టారు. గురుతర బాధ్యతతో వ్యవహరించాల్సిన జీహెచ్ఎంసీ అధికారులు కళ్లు మూసుకొని, వారికి అందాల్సిన మూటలు అందగానే ఏకంగా చెరువుల్లోనే ఇష్టారీతిన అనుమతులు ఇచ్చి భూముల పరిరక్షణ రెవెన్యూ శాఖ అధికారులకు సంబంధించిందని అబద్దాలను ముందు పెట్టి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఇటు జిహెచ్ఎంసి అధికారులు, అటు రెవెన్యూ విభాగం అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి చెరువులో నిర్మాణాలు జరుగుతుంటే చూస్తూ మిన్నకుండి పోయారు. జీహెచ్ఎంసీ సర్కిల్ 21 పరిధి శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం అధికారుల వైఫల్యాన్ని నిరూపించడానికి 'జనం కోసం' సిద్ధంగా ఉందని, ఉన్నతస్థాయి అధికారి ద్వారా దర్యాప్తు జరిపిస్తే వాస్తవాలను నీకు తేలుస్తానని జనం కోసం సంస్థ అధ్యక్షులు బాహాటంగా వివరించారు. గంగారం పెద్ద చెరువుకు సంబంధించిన పూర్తి సాక్షాదారాలను, ఫోటోలతో కూడిన రుజువులను అధికారులకు అందజేయడం జరిగిందని, ఇక వారి చిత్తశుద్ధికే తాము వదిలేసామని ఆయన పునరుద్ఘాటించారు. వివాదాస్పద స్థలంలో రెండుసార్లు కూల్చివేతలు జరిగినప్పటికీ... తిరిగి గుడిసె వేసి చెరువులోనే హెచ్చరిక బోర్డు పెట్టడం విచిత్రం. చెరువు కబ్జాను వెంటనే తొలగించి, గంగారం పెద్ద చెరువును పునరుద్ధరించాలని 'జనం కోసం' డిమాండ్ చేస్తున్నదని కసిరెడ్డి స్పష్టం చేశారు.

దాడికి గురైన సిబ్బందికి

# సజ్జనార్ పరామర్శ

- దాడులకు పాల్పడితే తీవ్రమైన కఠిన చర్యలుంటాయని హెచ్చరిక



**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** దుండగుల చేతిలో దాడికి గురైన తమ సిబ్బందిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు పరామర్శించారు. హైదరాబాద్ తార్నాకలోని టీఎస్ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని బుధవారం ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ కండక్టర్, డ్రైవర్ కు టీఎస్ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని సజ్జనర్ వారికి భరోసా కల్పించారు. దాడిలో గాయాలైన కండక్టర్ రమేష్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఫరూక్ నగర్ డిపోనకు చెందిన 8ఏ రూట్ బస్సులో విధులు నిర్వర్తిస్తోన్న డ్రైవర్, కండక్టర్ పై ఇద్దరు దుండగులు విచక్షణరహితంగా దాడి చేశారు. తమ తప్పు లేకున్నా బస్సును రోడ్డుపై ఆపి క్రికెట్ బ్యాట్ తో వారిని తీవ్రంగా కొట్టారు. ఈ ఘటనలో కండక్టర్ రమేష్, డ్రైవర్ షేక్ అబ్దుల్ కి గాయాలయ్యాయి. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఈ నెల 4న జరిగిందీ సంఘటన. ఈ ప్రమాదంలో తమ సిబ్బంది ఎలాంటి తప్పులేదని, ఉద్దేశపూర్వకంగా సిబ్బందిపై దుండగులు దాడికి పాల్పడ్డారని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగానే.. హైదరాబాద్ కమిషనరేట్ దోమల్ గూడ పోలీసులు వెంటనే స్పందించారని చెప్పారు. కేసు నమోదు చేసి.. నిందితులు మహ్మద్ మజీద్, మహ్మద్ ఖాసీంలను సోమవారం అరెస్ట్ చేశారని వివరించారు. ప్రజల మధ్య విధులు నిర్వర్తించే టీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దౌర్జన్యం చేస్తే తీవ్రమైన కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. నిబద్దత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తోన్న సిబ్బందిపై క్రికెట్ బ్యాట్ తో దాడి చేయడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ సహకారంతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తామని, హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తామన్నారు. తమ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే, మనోవేదనకు గురిచేసే ఇలాంటి దాడులను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఏమాత్రం సహించబోదని, నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, ఈడీలు కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, తార్నాక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఆస్పత్రి ఓఎస్డీ సైది రెడ్డి, తదితరులు ఉన్నారు.




# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్

**వరంగల్ ఈస్ట్ ఫిబ్రవరి 07 (జనం సాక్షి) :** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ ఏసీపీ అన్నారు.బుధవారం మట్టేవాడ పోలీస స్టేషన్ పరిధిలోని లాల్ బహదూర్ కళాశాలలో నిర్వహించిన " సైబర్ జాగ్రోక్త దివాస్" కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, సైబర్ చట్టాలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా ఈ. ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.సైబర్ క్రైమ్, ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్కు - ఈమెయిల్ కు వచ్చే మెసేజ్ ల పట్ల,ఏదయినా సోషల్ మీడియాకు సమాచారానికైనా స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు.మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డ్ ల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి స్పందించవద్దన్నారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను స్వైపింగ్ చేసే సమయంలో పిన్ నెంబర్ను ఎవరికి తెలపకూడదని స్వయంగా వారే నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాట్టేవాడ ఇన్స్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎల్. బి కాలేజీ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105